Replanning of the
Islamic Mission in Modren Times (Telugu)

# సందేశ కార్యం

## పున:ప్రణాళిక

## ఆధునిక యుగంలో




మూలం
మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం
మహమ్మద్ బిన్‌ఖాసిం

**First Published 2022**

This book is an Telugu translation of **Re planning at the Islamic mission in Modern times** (Telugu) by
Mohammad Bin Kasim.
Cell : 99669 96829

This book is copyright free and royalty free. It can be translated, reprinted, stored or used on any digital platform without prior permission from the author or the publisher, It can be used for commercial or non-profit purposes. However, kindly do inform us about your publication and send us a sample copy of the printed material or link of the digital work.

e-mail: info@goodwordbooks.com

**Centre for Peace and Spirituality Internationl**
1, Nizamuddin West Market, New Delhi-110013
e-mail: info@cpsglobal.org
www.cpsglobal.org

**Goodword Books**
A-21, Sector 4, Noida-201301
Delhi NCR, India
e-mail: info@goodwordbooks.com
www.goodwordbooks.com

**Center for Peace and Spirituality USA**
2665 Byberry Road, Bensalem, PA 19020
e-mail: kkaleemuddin@gmail.com

Printed in India

**WAQF LILLAH**

This Book Sponserd by MR. HABEEB UDDIN OMERI

Kohir, Medak, T.S Contact: +91 78937 71339

**Sawab-E-Jareiya For His Parents**

*May Allah accept his good deeds and reward him with goodness.*

# సందేశ కార్యం

## పునః ప్రణాళిక

## ఆధునిక యుగంలో

అనువాదం


**మహమ్మద్ బిన్‌ఖాసిం**

Mohammad Bin Kasim Sk

Cell : 99669 96829

e-mail: quasimdada@gmail.com



CPS International
centre for peace & spirituality

Goodword

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | ఎమర్జెన్సీ ఆఫ్ ఇస్లాం (ఇస్లాం కు తక్షణ ఆవశ్యకత) | 7 |
| 2. | ప్రణాళిక, పునః ప్రణాళిక (ప్లానింగ్ రీ ప్లానింగ్) | 10 |
| 3. | ఖురాన్ మార్గదర్శకత్వం | 13 |
| 4. | ఆది మానవుని ఉపమానం | 16 |
| 5. | ఎడారి థెరపీ (సిద్ధాంతం) | 18 |
| 6. | మదీనా వలస | 21 |
| 7. | హుదైబియా ప్రణాళిక | 24 |
| 8. | ఆవశ్యకత, అనావశ్యకతల మధ్య తారతమ్యం చూపడం. | 27 |
| 9. | ఆచరణాత్మక వనరులు | 30 |
| 10. | మంగోలుల వృత్తాంతం, దాడులు | 33 |
| 11. | బాబ్రీ మసీదు గుణపాఠం | 36 |
| 12. | దావా (సందేశ కార్యం) రీ ప్లానింగ్ (పునః ప్రణాళిక). | 39 |
| 13. | వివేకం ఆవశ్యకత | 41 |
| 14. | ఆధునిక యుగం | 43 |
| 15. | క్రూసేడుల ఉపమానం | 45 |
| 16. | వేటికన్ ఉపమానం | 49 |
| 17. | స్పెయిన్ ఉపమానం | 51 |
| 18. | వలస వాదం | 54 |
| 19. | బ్రిటీషు ఉపమానం | 57 |
| 20. | జర్మనీ ఉపమానం | 59 |
| 21. | జపాన్ ఉపమానం | 61 |
| 22. | ఖాల్సా ఉద్యమం అనుభవం | 65 |
| 23. | అసత్య పోలికలు | 68 |
| 24. | ముగింపు | 70 |

# ముందుమాట

దైవం వైపుకు పిలవడం లేదా సందేశ కార్యం అనేది ఇస్లాం బోధించే బృహత్తర కార్యం. ఈ సందేశం రెండు దశలుగా సాగింది. మొదటి దశ: ఇస్లాం ఆవిష్కరణ మొదలుకొని సైన్సు ఆవిర్భావం జరిగిన వరకూ, రెండో దశ:సైన్సు ఆవిర్భావం జరిగిన నాటి నుండి 21వ శతాబ్దం వరకూ కొనసాగుతూ వచ్చింది. ఆధునిక సైన్సుకు ప్రాధాన్యత ఇస్తూ చూస్తే ఈ యుగంలో దావా (సందేశకార్యం) అద్భుతాలు, మహిమలను వాదనలుగా చేసుకోవడంపై ఆధారపడి ఉంది. దీనినే ఖురాన్ బయ్యినాత్ (57:25) అని నిర్వచిస్తుంది. రెండో దశలో సందేశ కార్యం శాస్త్రీయ ఆధారాలను ప్రాతిపదికగా వాదనాంశంగా సాగింది. ఈ శాస్త్రీయ ఆధారాలను ఖురాన్ లో సృష్టిలోని తార్కాణాలు, మానవ పుట్టుక లోని సూచనలుగా తెలియ పరుస్తుంది. (41:53). ఖురాన్ ఇలా ప్రకటిస్తోంది. “మేము వారికి ఈ సృష్టిలోనూ స్వయంగా వారిలోనూ మేము చెప్పే విషయం సత్యమని వారికి స్పష్టం అయ్యేవరకూ మా సూచనలను చూపిస్తూ వుంటాం. అన్నింటికీ మీ ప్రభువే సాక్ష్యంగా ఉండటం చాలదా? (41:13).

ఆధునిక సైన్సును సృష్టిలో దాగి ఉన్న రహస్య వాస్తవాల ఆవిష్కరణకు మరో పేరు అని చెప్పవచ్చు. ఈ రహస్య వాదనలు ప్రకృతిలో నిక్షిప్తం చేయబడ్డాయి. సమయం వచ్చినప్పుడు వాటిని కనుగొనడం జరుగుతుంది. దావా (సందేశ కార్యం) కొరకు వాటిని వాదన అంశాలుగా ఉపయోగించడం జరుగుతుంది. ఇప్పుడిక ఆ తుది సమయం రానే వచ్చింది. పై వాదనలను దావా కార్యం కొరకు వినియోగించాలి, శాస్త్ర సాంకేతిక వాదనలను ప్రాతిపదిక చేసుకొని ఈ బృహత్తర కార్యాన్ని నిర్వర్తించాలి. దీనినే హదీసులో షహాదతే ఆజం “గొప్ప సాక్ష్యం” (సహీమ్ ముస్లిం), (హదీసు సంఖ్య 2938) అని చెప్పబడింది.

ప్రస్తుత కాలంలో ఈ దావా (సందేశ కార్యం) శాస్త్రీయ వాదనలు ప్రాతిపదికగా ఇప్పటికే ఆరంభం అయింది. ఆధునిక సైన్సు నిజానికి ఇస్లాం వేదాంతసారమని చెప్పవచ్చు. ఇది మనకు ఒక డేటాను అందిస్తోంది. ఆ డేటాను ఆధారంగా చేసుకొని ఇస్లామీయ బోధనలను మనం ఈ కాలపు అంగీకృత ప్రమాణాలకు అనుగుణంగా అందించాలి. ఈ ఆధునిక సైన్సు (శాస్త్ర సాంకేతిక) యుగం ఖురాన్‌లో చెప్పబడిన ఒక భవిష్యవాణికి సాకార రూపం అని చెప్పవచ్చు. (41:53).

ప్రకృతి చట్టాలు ఇప్పుడిక శాస్త్రీయ అధ్యయనం ద్వారా కనుగొనబడాలి. తద్వారా ఇస్లామీయ వాస్తవాలను అత్యుత్తమ హేతుబద్ధ ప్రమాణాల వెలుగులో నిరూపించబడాలి. నేను ఇస్లాం వేదాంతాన్ని స్వీకార యోగ్యమైన వాదనలు పునాదిగా నిరూపించుకోవడానికి ఎన్నో పుస్తకాలు రచించాను. అయితే నేను ఒక విషయం చెప్పగలను. ఆధునిక యుగం ఇస్లాం ఆవిర్భావానికి అనుగుణకాలం. అయితే ముస్లిం ఉమ్మత్ (అనుచర సమాజం)కు తక్షణ ఆవశ్యకత ఏమిటంటే, ముస్లింలు వారిలోని నకారాత్మక దృక్పథాన్ని (దీనిని ఖురానులో (74:5) అపరిశుభ్రత 'రుజుమ్' అని నిర్వచిస్తుంది.) పెకిలించాలి. ఇస్లాం ద్వితీయ ఆవిర్భావానికి అందుబాటులో ఉన్న ఆధునిక అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ముస్లింలు ఈ ఆధునిక యుగాన్ని ఇస్లాం కు ప్రోత్సాహదాయకమైనదని గుర్తించాలి. ఆధునిక కాలంలో ఇస్లాం మిషన్ ను సరికొత్తగా ఆవిష్కరించడానికి దావా (సందేశ కార్యానికి రీ ప్లానింగ్, పునః ప్రణాళిక రచించాలి.

వహీదుద్దీన్ ఖాన్

మార్చి 20,2021
న్యూ ఢిల్లీ.

# ఎమర్జెన్సీ ఆఫ్ ఇస్లాం (ఇస్లాం కు తక్షణ ఆవశ్యకత)

ఈ ఆధునిక యుగం ఇస్లాం కు అనువైన యుగం. పాశ్చాత్యులచే రూపు దిద్దుకున్న యుగంగా ఈ యుగాన్ని అభివర్ణించినా యావత్తు మానవాళి చేసిన సామూహిక కృషి ఫలితంగా ఈ నవ యుగం ఉనికిలోకి వచ్చింది అనేది చరిత్ర తెలిపే సత్యం. అయితే నవ యుగానికి నాంది పలకడంలో
పాశ్చాత్య సమాజాలు పోషించిన పాత్ర ఇతర జాతుల వారితో పోల్చితే ఎక్కువ అని చెప్పవచ్చు. నవ యుగానికి రూప కల్పన చేయడంలో ఇతర జాతుల వారు భాగస్వామి పాత్ర పోషిస్తే పాశ్చాత్య జాతుల వారు ఒక పరాకాష్ట స్థాయి
పాత్ర ధారిగా ఉన్నారని అభివర్ణించవచ్చు.

ఈ ఆధునిక నాగరికతను ఈ నవ యుగానికి గల ఉత్కృష్ట కోణం గా నిర్వచించవచ్చు. ఈ ఆధునిక నాగరికత(modern civilization) సనాతన సాంప్రదాయ యుగాన్ని సమూలంగా మార్చివేసింది. ఈ ప్రస్తుత యుగం అన్ని కోణాల్లోనూ ఒక సరికొత్త యుగమని చెప్పవచ్చు.

దైవ ప్రవక్త (స) ఏ యుగం గురించి అయితే తన భవిష్య వాణి లో చెప్పారో ఆ యుగమే ఇప్పుడు నడుస్తున్న యుగం. ఈ అంశానికి సంబంధించి ప్రవక్త(స) సూక్తి ఒకటి అనేక హదీసు గ్రంథాలలో ఉంది. ఓ ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు."ఇస్లాం అనుయాయులు కాని వారి ద్వారా అల్లాహ్ ఇస్లాం కు బలం చేకూరుస్తాడు." తబ్రానీ, హదీసు సంఖ్య:14640. అసలు విషయం ఏమిటంటే గతంలో ఇస్లామీయ ఉద్యమం సాంప్రదాయ పద్ధతిలో నడిచేది. అయితే సృష్టి కర్త ప్రకృతిలో తన అమోఘమైన తార్కాణాలు దాచిపెట్టి ఉంచాడు. ఈ తార్కాణాలు పరిశీలించి వాటికి గ్రంథ రూపం ఇచ్చి ఆధునికీకరణ చేయాలని సృష్టి కర్త అభిలాష. దీని ఉద్దేశ్యం ఇస్లాం సత్యత ను రుజువు చేయడానికి సశాస్త్రీయం (scientific frame-work) సాధించాలి,తద్వారా ప్రామాణికంగా పెద్ద ఎత్తున దైవ ధర్మ పరిజ్ఞానం వెలుగు చూడాలని. ఆధునిక నాగరికత(modern civilization) కి తర్వాత 21 వ శతాబ్దంలో ఆ అవకాశం ఒక సంఘటనగా నిజమై ముందుకు వచ్చింది. ఈ సంఘటన జరిగి తీరుతుందని ఖురాన్ లో భవిష్య వాణి ఇవ్వబడింది." మేము త్వరలోనే వారికి మా సూచనలను వారి చుట్టూ ఉన్న ప్రపంచంలోనూ చూపిస్తాము,వారిలోనూ

చూపిస్తాము.చివరకు ఈ ఖురాన్ నిస్సందేహంగా సత్యమైనది వారికి విశదమైపోతుంది." 41:53. ప్రకృతి లోని రహస్యాలను ఛేదించిన తర్వాత పైనవన్నీ ఇప్పుడు సత్యాలై వెలుగు చూస్తున్నాయి.

ఈ యుగం ఇస్లాం వెల్లివిరిసే యుగం.ఇది గెలీలియో గెలీలీ (1564-1642) పరిశోధనలతో మొదలై ఇప్పటి స్టీఫెన్ హాకింగ్ (1942-2018)ప్రయోగ పరిశోధనల వరకూ వెరసి రమారమి తన పరాకాష్ట స్థాయి కి చేరింది.ఈ కాలంలో చేయబడ్డ పరిశోధనలను చేతబట్టి దైవ ధర్మాన్ని పరిపూర్ణ విపులీకరణ స్థాయి కి చేర్చే సమయం ఆసన్నం అయింది.ఆధునిక సమాచార సాంకేతిక వనరులను వినియోగిస్తూ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్య వాణి ని నిజం చేస్తూ సృష్టి కర్త సందేశాన్ని భువిపై ఉన్న మూల మూలకూ గడప గడప కూ చెరవేయాలి.(ముస్నద్ అహ్మద్, హాదీసు సంఖ్య:23814)

ప్రతి యుగంలో ప్రవక్త ల ద్వారా ఇస్లాం ప్రచారం,ప్రసారం జరిగేది.దీనికి ఏ యుగమూ మినహాయింపు కాదు.అయితే ఇస్లాం వెల్లడి లేదా ప్రకటనా స్థాయిని ఖురాన్ లో సత్య ధర్మ విస్పష్టీకరణ"' మేము త్వరలోనే వారికి మా సూచనలను వారి చుట్టూ ఉన్న ప్రపంచంలోనూ చూపిస్తాము,వారిలోనూ చూపిస్తాము.చివరకు ఈ ఖురాన్ నిస్సందేహంగా సత్యమైనది వారికి విసదమైపోతుంది."41:53. గా చెబుతోంది. హదీసులో ఇస్లాం వెల్లడి యొక్క ఈ సంఘటనను మహెూన్నత సాక్ష్యంగా అభివర్ణించడం జరిగింది. సహీహ్ ముస్లిం, హదీసు సంఖ్య: 2938). ఇస్లాం కు సంబంధించి ఈ అత్యున్నత ప్రకటన ప్రసారం చేయడానికి ఆ కాలంలో అత్యున్నత అవకాశాలు అవసరం ఉండింది.ఒక వైపు దేవుణ్ణి గుర్తించడానికి సూచనలు కావాలి.మరో వైపు దైవ ధర్మ సందేశం తాలూకు ఉన్నత అవకాశాలు కల్పించడం జరగాలి.ఇవి రెండూ అధునాతన వైజ్ఞానిక యుగంలో తన పరిపూర్ణ వికాస స్థాయికి చేరి వెలుగులోకి వచ్చాయి, అందుబాటులో ఉన్నాయి.అయితే ఈ అవకాశాలను అందిపుచ్చుకుని ,వాటిని గుర్తెరిగి ,వాటిని వినియోగిస్తూ హదీసు లో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కీర్తించిన మహోన్నత సాక్ష్యాన్ని, ఇస్లామీయ ప్రకటనలో పరాకాష్ట స్థాయి నిజం చేసి చూపించాలి.

పై లక్ష్యాన్ని చేరాలంటే కావలసిన వనరులన్నీ అందుబాటులోకి వచ్చాయి.అయితే ముస్లిం సమాజం నకారాత్మక ఆలోచనా విధానం నుండి బయటకు వచ్చి కార్య రంగంలో దూసుకుపోవడమే ఆలస్యం. ఖురాన్ లో ఈ రకమైన ఆలోచనా విధానాన్ని' అర్ రుజ్ '

(మాలిన్యం,నకారాత్మక ఆలోచన) గా చెప్పబడింది.( అల్ ముదస్సిర్).ఆధునిక అవకాశాలను అంది పుచ్చుకొని వాటిని ద్వితీయ ఇస్లాం ఆవిష్కరణకు వినియోగించడం, నకారాత్మక ఆలోచనా ధోరణి (negative thinking)కి స్వస్తి చెప్పి ఉన్నత స్థాయి సానుకూల దృక్పథం (positive thinking) కల్గిన వారికే మాత్రమే సాధ్యపడుతుంది.ఈ కార్యం సంపూర్ణ మైన సానుకూలత నిండిన పని.ఈ బృహత్తర కార్యక్రమం పరిపూర్ణ స్థాయికి చెందిన సానుకూల దృక్పథం కల్గిన వారు మాత్రమే నిర్వర్తించ గలరు. వీరే ఆధునిక యుగాన్ని నవీన ఇస్లామీయ యుగంగా తలపోస్తూ తమ కార్యాచరణలో పునః ప్రణాళికను అభ్యసిస్తూ ఆలోచనకు ఆచరణా రూపం ఇవ్వాలి.

## ప్రణాళిక/పునః ప్రణాళిక (planning and Re planning)

ప్రణాళికా (planning) బద్ధంగా కార్యాచరణలో ముందుకు పోవడమే ప్రణాళికా రచన అని చెప్పవచ్చు. పరిశ్రమకు సంస్థ (ఆర్గనైజేషన్) ను జోడిస్తే అదే ప్రణాళికా రచన అవుతుంది. విజయానికి కృషి (హార్డ్ వర్క్)పరిశ్రమ అతి ప్రధానం అనేది ఒకప్పటి భావన. ఈ కాలపు సాంకేతిక ప్రగతి కృషి కి మరో కోణాన్ని జత చేసింది,అదే సంస్థ (ఆర్గనైజేషన్)ఈ సరికొత్త భావన దృష్ట్యా ప్రణాళికా రచన అంటే సంస్థాగత రీతిలో నిర్మాణాత్మక పద్ధతిలో ఏదైనా కార్య నిర్వహణకు కృషి సల్పడం అని నిర్వచించవచ్చు.

పునః ప్రణాళిక (Re planning) అంటే వాస్తవానికి planning plus యొక్క మరో పేరే. పునః ప్రణాళిక రచన అంటే అర్థం గత ప్రణాళికలో పొందిన అనుభవాలను చేర్చడం, మనం తెలుసుకున్న కొంగ్రొత్త విషయాల వెలుగులో ఆమూలాగ్రం మనం నిర్వర్తించాల్సిన పనికి ఒక ముఖ చిత్రం గీయడం. ఈ విధానం ద్వారా మనకు ఒనగూడే ప్రయోజనం ఏమంటే తొలుత రచించిన ప్రణాళిక లో ఏ లక్ష్యాలు సాధించడం సాధ్యపడలేదో వాటిని ఉత్తమోత్తమ పద్ధతిలో నిర్మాణాత్మకంగా ఆమూలాగ్రం ప్రాప్తం చేసుకునే కృషి చేయగలవారవుతాం.

పునః ప్రణాళిక లేదా ప్రణాళికా మార్పు అనేది ప్రతీ వ్యవహారంలో అన్వయించదగింది (అప్లికేబుల్). అదే విధంగా ఇస్లామీయ ఆశయ సాధన (ఇస్లామిక్ యాక్టివిజం) లో కూడా ఈ విధానం ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. దీనికి చరిత్రలోని ఒక సంఘటన ను గొప్ప ఉపమానంగా చెప్పవచ్చు.

హారూన్ రషీద్ అబ్బాసీ రాజ్యమునకు చెందిన ఖలీఫా లలో (నాయకుడు)ఐదవ వారు. ఓ రోజు ఆయన బాగ్దాద్ నగరం లో తన మహల్ పైన పట్టపు రాణి జుబైదా తో కలిసి కూర్చొని ఉండగా ఒక మేఘపు తునక కదులుతూ దర్శనమిచ్చింది.

ఆ మేఘ మాలికను చూసి హరూన్ రషీద్ ఇలా అనసాగాడు. వహియుల్ ఖలం, ముస్తఫా సాదిక్ రాఫై 2వ సంపుటం, పుట 22. అర్థం:"ఓ మేఘమా!నీకు నచ్చిన చోటుకు వెళ్లి వర్షించు. నువ్వు ఎక్కడ వర్షించినా చివరకు నీ ద్వారా వచ్చే పంటపన్ను నన్ను చేరుకుంటుంది. హారూన్ రషీద్ పలికిన ఈ మాట ప్రాచీన కాలంలో ఒక అర్థవంతమైన మాట అవ్వవచ్చు. కానీ ప్రస్తుత కాలంలో ఈ మాటకు అర్థమే లేదు. ఈ విషయానికి సంబంధించి ప్రస్తుత కాలంలో అనేక కొంగ్రొత్త విషయాలు ఉనికిలోకి వచ్చాయి. ఉదాహరణకు ప్రాచీన కాలంలో భూ ఆధారిత (land based agriculture)

వ్యవసాయ కాలం. ఈనాటి కాలం సాంకేతిక ఆధారిత( టెక్నాలజీ బేసిడ్ ఇండస్ట్రీస్) వాణిజ్య కాలం. ప్రాచీన కాలంలో రాజకీయం వ్యక్తిగత అధికారం పై ఆధారపడి ఉండేది. ఇప్పుడది ప్రజాస్వామ్య వ్యవస్థ ఆధారిత రాజకీయం అయిపోయింది. ఆ కాలంలో పరిమితమైన అధికార పరిధిలో నుంచే పంట పన్ను తీసుకునే సౌకర్యం ఉండేది. ఇప్పుడు పూర్తి స్వేచ్ఛాయుత కాలం సాగుతోంది. ఈనాడు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ప్రపంచం మొత్తంలో ఎక్కడ నుండైనా టాక్స్) రాయల్టీ తీసుకునే వెసులు బాటు అందుబాటులోకి వచ్చింది.

పై వ్యత్యాసాన్ని దృష్టిలో ఉంచుకుని చూస్తే ఏదేని ఆశయ సాధనకు ప్రణాళికను అంతర్జాతీయ స్థాయిలో రూపొందించడం సాధ్య పడుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ఎటువంటి రాజకీయ అధికారం లేకుండానే. ఈ రకపు భావన ఉద్యమ (mission) భావనలో మౌలిక మార్పుకు శ్రీకారం చుట్టింది. మీరు గనక అంతర్జాతీయ స్థాయిలో ఏదేని మహా ఉద్యమాన్ని (global mission) నడప దలిస్తే మీకు కావాల్సింది ఒకటే ఒకటి అదే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై ఆధారిత శాంతి కాముక సంస్థ (మోడరన్ టెక్నాలజీ బేస్డ్ పీస్ ఫుల్ మేనేజ్ మెంట్.) ఒక ఉపమానం చెప్పాలంటే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అప్పటి ఇరాన్ దేశ చక్రవర్తి హెర్క్యులస్ పేరిట ఒక సందేశ లేఖను పంపారు. ఈ లేఖను హెర్క్యులస్ వద్దకు అబ్దుల్లా బిన్ హుజాఫా అనే సహచరుడు తీసుకొని వెళ్లారు. ఆ లేఖలో ఇలా రాయబడి ఉంది. "అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను. దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఇరాన్ చక్రవర్తి హెరుక్యులస్ కు వ్రాయు లేఖ. దేవుని ఋజు మార్గాన్ని అనుసరించే ప్రతి ఒక్కరి పై దేవుని శాంతి కురువు గాక. అల్లాహ్, మరియు ఆయన ప్రవక్త ను విశ్వసించి అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవం లేదని సాక్ష్యం ఇచ్చే , ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) నిస్సందేహంగా ఆయన దాసుడు మరియు ఆయన సందేశ హరుడు అని నువ్వు పలకాలని ఆ దైవాన్ని ప్రార్థిస్తూ మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను. నిస్సందేహంగా నేను ప్రజల వైపు పంపబడ్డ ఒక దైవ సందేశ హరుడిని. జీవించి ఉన్న ప్రతి ఒక్కరినీ హెచ్చరించడానికి ,సత్య తిరస్కారులకు సత్యాన్ని సత్యమని వెలుగెత్తి చాటడానికి పంపబడ్డాను. మీరు ఈ విషయాన్ని అంగీకరించ దలిస్తే అంగీకరించండి. ఒక వేళ మీరు ఈ సత్యాన్ని తిరస్కరిస్తే మీ పాలితుల దుష్ఫలితం మీ పైనే పడుతుంది. (ఇబ్నే కసీర్: 4/306).

చరిత్ర ద్వారా తెలిసే విషయం ఏమిటంటే ఆ కాలం నాటి ఇరాన్ దేశ చక్రవర్తికి ఈ లేఖను అందివ్వగానే ఆయన కోపంతో ఊగిపోయాడు. ఆ లేఖను చింపివేసాడు. ఈ సంఘటన సనాతన కాలం నాటి బహు ప్రాచుర్యం పొందిన సంస్కృతి కారణంగా తటస్థించింది. ఈ రోజుల్లో ఒకవేళ ఏదేని ఉద్యమ సంస్థ కు చెందిన అధినేత ఈ రకమైన లేఖను ఎవరో ఒక పాలకునికి పంపిస్తే ఖచ్చితంగా ఆ పాలకుడు లేఖ తనకు అందినట్లు ఒక ధృవీకరణ పత్రం (ఎక్నాలిజ్మెంట్) పంపిస్తాడు. అంతే కాదు సదరు లేఖను అతని కార్యాలయంలో భద్రపరచడం జరుగుతుంది.

అందువల్ల పరిస్థితుల ఈ స్వరూపం మన నుండి కోరేది ఏమిటంటే ప్రస్తుత కాలంలో ఇస్లామీయ ఉద్యమానికి సరికొత్త ప్రణాళికా రచన జరగాలి. అధునాతన వనరుల వెలుగులో దాని ప్రణాళికను రూపొందించాలి. ఇప్పుడిక ఏ ఉద్యమ రధసారధి ఫిర్యాదు చేయాల్సిన మరియు ప్రొటెస్ట్ చేయాల్సిన ఆవశ్యకత లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో మనిషి కాలంలో వచ్చిన మార్పులను ఆకళింపు చేసుకోవాలి. కొంగ్రొత్త మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇస్లామీయ ఉద్యమానికి శాంతియుత మైన. నవ్య ప్రణాళిక రచన జరగాలి. ఇటువంటి పరివర్తిత కార్యాచరణకే మనం పునః ప్రణాళిక (Re planning) రచన అని పేరు పెట్టాం.

# ఖురాన్ ఇచ్చే మార్గదర్శకత్వం

ఖురాన్ లోని ఒక సూక్తిలో మానవ చరిత్ర తాలూకు ఒక నియమాన్ని తెల్పడం జరిగింది, ఆ వాక్య అనువాదం ఈ విధంగా ఉంది.

భూమి పై గానీ లేదా స్వయంగా మీ ఆత్మల పై గానీ అవతరించే ఏ ఆపద అయినా సరే దానిని మేము ఉనికిలోకి  తీసుకొని వచ్చే ముందు ఒక గ్రంథంలో వ్రాసి పెట్టకుండా ఉండలేదు.అలా చేయడం అల్లాహ్ కు చాలా సులభం.మీకు ఎటువంటి నష్టం జరిగినా దానికి మీరు బాధ పడకుండా ఉండాలని,అల్లాహ్ మీకు ఏదైనా ప్రసాదిస్తూ ఉంటే దానికి మీరు మురిసిపోకుండా ఉండాలని.

పై వాక్యం భావం ఏమిటంటే ఈ ప్రపంచంలో తటస్థించే చారిత్రక మార్పులు ప్రాకృతిక చట్టాల మూలంగా జరుగుతాయి.ఒకరి శత్రుత్వం మూలంగానో,మరేవరిదో పన్నాగం వలనో ఇది సంభవించదు.అందుచేత ఏదేని ఒక జాతి పై ఆపద విరుచుకొని పడితే కోల్పోయిన విషయం గురించి చింతిస్తూ కూర్చోవడం ఆ ఆపదకు మన నుండి వచ్చే ప్రతిస్పందన కాకూడదు. మన  సరైన ప్రతిస్పందన ఏమవ్వాలంటే జరగిపోయిన సంఘటనలను ప్రకృతి మూస (నేచురల్ ప్రామన)లో పోయాలి. దీని వలన ఒనగూడే ప్రయోజనం ఏమంటే,మనిషిలో సవ్య మైన ఆలోచనా వైఖరి జనిస్తుంది.అతడు ఘటన తాలూకు వాస్తవాన్ని ఉన్నది ఉన్నట్లు తెలుసుకోగల్గుతాడు. తద్వారా అతడు తన వ్యవహారాన్ని పునః ప్రణాళికా రచన దిశగా నడపగల యోగ్యుడు అవుతాడు.కోల్పోయిన దానిని సరికొత్త పంథాలో ఆసాంతం సొంతం చేసుకోవచ్చు.

దైవ ప్రవక్త (స)విషయంలో కూడా ఇదే జరిగింది. ఊహద్ సంగ్రామంలో ఆయన(స)సహచరులు ఓటమి చవిచూడవలసి వచ్చింది. ఈ అపజయాన్ని చూసి ఆయన(స) సహచరులు దుఃఖ సాగరంలో మునిగి పోలేదు. ఓటమికి గల కారణాల గురించి అన్ని కోణాల్లో ఆలోచించడం మొదలు పెట్టారు.ఇలా ఆలోచించడం ద్వారా వారికి యుద్ధ మైదానాన్ని విడిచి పెట్టాలని తలంపు కల్గింది. ఏది ఏమైనా విరోధ వర్గానికి తమకు మధ్యలో శాంతియుతమైన వాతావరణం స్థాపించ గల్గేలా ప్రయత్నించాలి. ఆ పై శాంతి యుత నియమాల ప్రాతిపదికగా తమ కార్యాచరణను పునః రచించుకోవాలి. హుదైబియా ఒప్పంద సంఘటనను తీసుకుంటే హిజ్రీ ఆరవ శకంలో ఇది చోటు చేసుకుంది. ఈ సంఘటనను కూడా పైన తెల్పిన పునః ప్రణాళిక రచన వ్యవహారంగా నే పరిగణించవచ్చు. ఈ రకమైన వ్యూహం ఫలించింది. ఆ తర్వాత అతి కొద్ది వ్యవధిలోనే

ముస్లిములకు మరిన్ని యుద్ధాల అగత్యం లేకుండా ఆధిపత్యం దక్కింది. ఇటువంటి పరిస్థితే మరలా ముస్లింలకు ఎదురైంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు ద్వితీయ విరోధి కి విరోధముగా ఒడిపోయారనే మీమాంసలో ఉన్నారు. ఈ రోజుల్లో చోటు చేసుకునే మానవ బాంబు వంటి దుర్ఘటనలు ఈ రకమైన నిరాశపూరిత భావన (ఫ్రస్టేషన్ )వలన ఉత్పన్న మయ్యే ఫలితం అని చెప్పవచ్చు.

21 వ శతాబ్దపు ముస్లింలకు '' హుదైబియా అవకాశం'' కు కొత్తనీరు జత చేసి చరిత్రను పునరావృతం చేయగల సువర్ణావకాశం వచ్చింది. తమ పేరిట ఉన్న విజయ పరంపరను (ఖురాన్ 48:1) కొనసాగించ గలదు. మరో మారు తమ ఖాతాలో గెలుపును లిఖించగలదు. అయితే ఈ ద్వితీయ స్పష్టమైన గెలుపు (ఫతహే ముబీన్ 48:1) సాధ్యమే కానీ రాజకీయ కోణంలో కాదు, రాజకీయేతర పార్శ్వంలో నమోదు అవుతుంది.

ఈ రోజుల్లో. హుదైబియా ఒప్పందం నాటి పరిస్థితులు కోకొల్లలుగా, నాటికి మించిన స్థాయిలో అందుబాటులో ఉన్నాయి. ప్రాచీన కాలంలో పది సంవత్సరాల పాటు కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా ఏ అవకాశాలు పరిమిత మోతాదులో లభ్యమయ్యేవో అవి ఇప్పుడు విశ్వజనీన చర్చనీయాంశంగా (universal norms) మారిపోయాయి.

ఇప్పుడు ఆ అవకాశాలు స్వయానా అంతర్జాతీయ పరిస్థితుల ద్వారా ఉత్పన్న మైపోయాయి. హుదైబియా ఒప్పందం నాటి ఏదైనా నిర్ణీత గడువు కల్గిన ఒప్పందం చేసుకోవలసిన అగత్యం నేడు లేదు. ఇప్పుడిక ప్రాచీన కాలంలో సంవత్సరాల పాటు ఒక ఒప్పందం ద్వారా పరిమిత స్థాయిలో కలిగే ప్రయోజనాలు నేడు నిరవధికంగా, విస్తారంగా ఆచరణాత్మకంగా ప్రాప్తం అయ్యాయి.

అసలు హుదైబియా ఒప్పందం సారాంశం ఏమిటంటే, ఈ ఒప్పందం ప్రకారం ముస్లిములకు స్వతంత్రంగా, స్వేచ్ఛగా తమ శాంతియుత సందేశ ఉద్యమాన్ని కొనసాగించే అవకాశం లభిస్తుంది. ఈ రోజుల్లో ఐక్య రాజ్య సమితి (UNO) లో అన్ని దేశాల భాగస్వామ్య ఒప్పందం ప్రకారం అన్ని రకాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పొందే హక్కు ఉంది. అయితే ముస్లిములు చేయాల్సిన పని తీవ్రవాదాన్ని విడిచిపెట్టి, శాంతియుత మైన పద్ధతులను అనుసరించాలి. తమ కార్యాచరణను ఒక ప్రణాళికను తయారు చేసుకోవాలి.

ఈ రోజుల్లో ఏ దేశానికి తమ రాజకీయ అధికారాన్ని నిలబెట్టుకోవలసిన అగత్యం లేదు. ఆ రోజుల్లో రాజకీయ అధికారం ద్వారా ఏ పని అయితే జరిగేదో ఆ

కార్యాన్ని ఇప్పటి కాలంలో సంస్థ (organizations and institutes) ద్వారా నిర్వర్తించడం సుసాధ్యం అయిపోయింది. తొట్ట తొలి రోజుల్లో ఏ కార్య నిర్వహణకు అయితే సైనిక పటాలం అవసరం అయ్యేదో ఇప్పుడు అదే కార్యాన్ని సమాచార వ్యవస్థ (కమ్యునికేషన్ మరియు సెమినార్స్), సంభాషణ వ్యవస్థ ద్వారా. నిర్వర్తించే వెసులుబాటు కల్గింది. ఆది కాలంలో ఏ కార్య సిద్ధి కైతే చక్రవర్తి పీఠాన్ని లాక్కోవలసి వచ్చేదో ఇప్పుడు అదే పనికి కొన్ని విశ్వ జనీన నియమాల (universal norms) అనుసరణ ద్వారా శాంతియుత పద్ధతుల ద్వారా నిర్వహించే వీలు కలిగింది. ప్రాచీన కాలంలో దేనికోసమైతే తమ రాజకీయ పరపతి (పొలిటికల్ ఏరియా) పెంచుకోవడం అవసరం ఆయ్యేదో ఇప్పుడు దానిని ఒక కంప్యూటరీకరణ కలిగిన కార్యాలయంలో కూర్చొని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నిర్వహించడం సులభ సాధ్యం అయింది.

# ఆది మానవుని ఉపమానం

సృష్టి కర్త ఆదం (అ) ని పుట్టించి ఆయనను, ఆయన (అ) సతీమణి హవ్వా(అ)ను స్వర్గంలో నివసింపజేసాడు. కానీ ఆదం (అ) సృష్టికర్త తో చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించడం జరిగింది. నిషేధించిన తర్వాత కూడా ఆదం(అ) నిషేధిత చెట్టు (forbidden tree)' (షజరే మమ్నుఆ) ఫలాన్ని తిన్నాడు. పర్యవసానంగా అతనిని, అతని సతీమణినీ ఇద్దరినీ స్వర్గం నుండి నిష్క్రమింప వలసి వచ్చింది. ఆ తర్వాత ఇద్దరిలోనూ పశ్చాత్తాప భావన కలిగింది. వారిరువురూ సృష్టికర్త తో క్షమాపణ అర్థించారు. అపుడు సృష్టి కర్త వారిద్దరికీ విశ్వాసం, సదాచరణను రుజువు చేసుకుంటే తిరిగి స్వర్గ ప్రవేశ (Re-entry) భాగ్యం కలుగుతుందని తీర్పు నిచ్చాడు.

పై సంఘటన ద్వారా సుస్పష్టం అయ్యే విషయం ఏమిటంటే ఆది ప్రణాళిక ప్రకారం స్వర్గం మానవులు అందరి కొరకు తయారు చేయబడింది. కానీ ఎప్పుడైతే ఆదం (అ) దేవునితో తాను కుదుర్చుకున్న ఒప్పందాన్ని నిలబెట్టుకోవడం లో విఫలం చెందాడో, వారించిన పనిని చేశాడో అపుడు సృష్టికర్త మానవుని విషయంలో వేరొక నియమాన్ని రూపొందించాడు. ఈ నియమం ఎంపిక (selection) ఆధారితమైనది. అనగా తొలుత ప్రతి పురుషుడు, ప్రతి స్త్రీ కి స్వర్గం దక్కే అవకాశం ఉండింది. అయితే ఇప్పుడు ఆ నియమం సవరించబడి దేవుని తో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఏ స్త్రీ పురుషులైతే పరీక్షలో పూర్తిగా నెగ్గుతారో వారిని ఎంపిక చేసి స్వర్గంలో ప్రవేశం కల్పిస్తాడు దేవుడు. ఎవరైతే ఈ పరీక్షలో పూర్తిగా తమ మనస్సును లగ్నం చేయరో వారు శాశ్వతంగా స్వర్గ ప్రవేశాన్ని కోల్పోతారు. మనిషి కి ఇదే శాశ్వత గుణపాఠం.

పై విషయం వెలుగులో చూస్తే మానవునికి సాఫల్యం ప్రసాదించే ఏకైక మార్గం, అతడి తొలి ప్రణాళిక ఫలించక పోతే నిశ్చేష్టుడు కాకుండా సమయాన్ని వృధా చేయకుండా, పరిస్థితులను ఆమూలాగ్రం పరికించి తన ఆచరణ కు సరికొత్త ప్రణాళికా రచన వెలుగులో మెరుగులు అద్దాలి.

పై సంఘటన మానవ చరిత్ర ఆరంభంలో చోటుచేసుకుంది. ఈ సంఘటన ద్వారా సృష్టి కర్త మానవునికి నేర్పిన పాఠం ఏమిటంటే ప్రపంచంలో ఏదో ఒక కారణం చేత తొలి అవకాశాన్ని మీరు జారవిడుచు కోవచ్చు. ఆ సమయంలో మీరు నకారాత్మక ధోరణిలోకి వెళ్ళిపోకుండా మీరు పొందిన అనుభవాల వెలుగులో మీ కార్యాచరణ ను పునః రచించుకోవాలి. ఇదే మీకు ఈ ప్రపంచంలో విజయానికి మార్గం.

మనిషికి ప్రస్తుత ప్రపంచంలో పూర్తి స్వేచ్ఛ ఒసగబడింది. ఈ కారణం చేత మనిషికి ఎల్లవేళలా పరిస్థితులు అనుకూలంగా ఉండవు. మనిషి ఈ లోకంలో ప్రతికూల పరిస్థితుల్లో మార్గం కనుగొంటూ తన ప్రయాణం కొనసాగించ వలసి ఉంటుంది. ఇది అందరికీ వర్తించే నియమం.అలౌకిక వాది అయినా, లౌకిక వాది అయినా శక్తి మంతుడు అయినా, బలహీనుడు అయినా ఎవరైనా సరే ఈ పరిస్థితి ప్రతి వ్యక్తి, ప్రతి సమాజం, ప్రతి జాతి కి ఎదురవుతుంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో వేరే ఎవరినో దీనికి బాధ్యులుగా నిలబెట్టి అతడికి విరుద్ధంగా వ్యతిరేకత, నిరసన సెగలు రేపకూడదు. వ్యతిరేకత, నిరసన విధానం ఈ ప్రపంచంలో సమయాన్ని వృధా చేసేవే తప్ప మరేమీ కావు. మనిషి తను రచించుకున్న మొదటి ప్రణాళిక సఫలం అవ్వకపోతే ఇతరులను దోషిగా బాధ్యులుగా నిలబెట్టడం లో కాలయాపన చేయరాదు. తన పరిస్థితిని ఆసాంతం ఆకళింపు చేసుకుంటూ తన కర్తవ్య నిర్వహణకు సరికొత్త ప్రణాళికను రచించుకోవాలి.

విజయవంతమైన పునః ప్రణాళిక రచన కు పాటించాల్సిన తొల్దొలి నియమం ఏమిటంటే మనిషి తన పొరపాటును అంగీకరించ గలగాలి. అతని పరాజయానికి అతనే స్వయంగా కారణమని పరిస్థితులను సరిగ్గా అంచనా వేయలేక పోయాడనే వాస్తవాన్ని ఒప్పుకోవాలి.అందువల్ల ఇప్పుడు ప్రతి మనిషి పరిస్థితులను మరో సారి సరియైన విధంగా అంచనా వేస్తూ (Re assessment) దాని వెలుగులో సత్యాన్ని ఇష్ట పడే రీతిలో తన కార్యాచరణ కు సరికొత్త ప్రణాళికా రచన జరపాలి. మనిషి జీవితానికి పునః ప్రణాళిక నియమం (principle of Re planning) ఒక శాశ్వత సూత్రం అని చెప్పవచ్చు.ఆరంభ రోజుల్లోనూ అది శాశ్వత నియమంగానే ఉండింది. తర్వాత కాలంలో కూడా దానిని కొనసాగించింది. మనిషికి ఈ ప్రపంచంలో స్వాతంత్ర్యం ఉన్నంత వరకూ, సాధనాలు, కారకాలూ అందుబాటులో ఉన్నంత కాలం ప్రతీ ఒక్కరూ పై నియమాన్ని ఆధారంగా చేసుకొని కార్య రంగంలో ముందుకు పోవాలి. ఎవరైతే ఈ నియమాన్ని అనుసరిస్తారో వారు ఈ ప్రపంచంలో విజయాన్ని చవి చూస్తారు, మరెవరైతే నియమాన్ని పెడచెవిన పెడతారో వారు ఖచ్చితంగా ఈ ప్రపంచంలో విజయానికి దూరం అవుతారు.

# డిజర్ట్ థెరపీ

విశ్వ కర్త అల్లాహ్ మానవుణ్ణి సృష్టించి భూ గ్రహం( ప్లానెట్ ఎర్త్) పై మానవుణ్ణి వ్యాప్తి చేశాడు. అతడికి అన్ని రకాల అవకాశాలను సమకూర్చాడు. అతనికి పూర్తి స్వాతంత్ర్యం ఇచ్చాడు. ఇప్పుడిక తనకు ప్రసాదించబడ్డ పూర్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు సద్వినియోగం చేసుకుంటూ తనను తాను శాశ్వత విజయం పొందే అర్హులుగా చేసుకోవడం అనేది మనిషి చేతుల్లో ఉంది. ఒకవేళ మనిషికి ప్రసాదించబడ్డ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు దుర్వినియోగం చేస్తే (misuse) అతడికి సృష్టి ప్రక్రియ (నేచర్ ప్లాన్) ప్రకారం శాశ్వత పరాభవం,అపజయం తప్ప మరేమీ దక్కదు.

విశ్వదాత అల్లాహ్ మానవునికి బుద్ధిని ప్రసాదించాడు. అతనిలో సత్య అసత్యాలను తెలుసుకునే విజ్ఞత ను ఒసగాడు. ఆ తర్వాత సృష్టి కర్త అయిన దైవం ప్రతి జాతిలో, ప్రతి ప్రాంతంలో, తన ప్రవక్తలను పంపించే ఏర్పాటు చేశాడు. ఆ ప్రవక్తలు మానవులకు వారికి అవగాహన అయ్యే భాషలో సత్య అసత్యాల జ్ఞానాన్ని అందించేవారు.

కానీ మనిషి తనకు ప్రసాదించబడ్డ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు దుర్వినియోగం చేసుకుంటూ సదా ప్రవక్తల సందేశానికి అవాంఛనీయమైన రీతిలో జవాబిస్తూ వచ్చాడు. ఈ వృత్తాంతాన్ని ఖురానులో ఒక సూక్తి లో ఈ విధంగా వర్ణించబడింది." వారి వద్దకు ఏదైనా ప్రవక్త వచ్చినా వారు అతన్ని ఎగతాళి చేశారు." ఖురాన్ 36:30.

విశ్వదాత అల్లాహ్ కు తన సృష్టి ప్రణాళిక ప్రకారం మనిషికి ప్రసాదించబడ్డ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు చరమ గీతం పాడాలనే అభిమతం లేదు. అందుచేత అల్లాహ్ మనిషికి ప్రసాదించబడ్డ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కొనసాగిస్తూ మార్గ దర్శకత్వానికి ఒక సరికొత్త స్ట్రాటజీ రచించాడు. ఈ కొంగ్రొత్త స్ట్రాటజీ ,ప్రణాళిక పరిపూర్తి కొరకు అల్లాహ్ ఇబ్రాహీం మరియు ఆయన(అ) వంశాన్ని ఎన్నుకున్నాడు. వారి జనన కాలం క్రీ పూ 1850-2324 మధ్యలో గడిచింది. విశ్వ కర్త దైవం వైపు నుండి మార్గ నిర్దేశన తాలూకు పునః ప్రణాళిక రచన విషయంలో ఆయన వ్యవహరించిన తీరుకు నిదర్శనంగా ఈ కాలాన్ని పేర్కొనవచ్చు.

ఇబ్రాహీం ప్రవక్త (అలై) ప్రాచీన ఇరాక్ నగరంలో పుట్టారు. అక్కడ ఆయన ప్రజలకు సత్య ధర్మ మార్గాన్ని తెలియ పరిచారు. ఇరాక్ ను పాలిస్తున్న చక్రవర్తులు ఆ సమయంలో షిర్క్ (బహు దైవా రాధన) లో మునిగి పోయి ఉండి ఇబ్రాహీం ప్రవక్త (అలై) ను అనుకరించడానికి ఇష్ట పడలేదు. ఎట్టకేలకు ప్రవక్త ఇబ్రాహీం (అలై) ఒక

ప్రణాళిక ప్రకారం ఇరాక్ ను విడిచి పెట్టారు.ఇప్పుడు మక్కా ఉన్న ఎడారి ప్రాంతం లోకి ఆయన వచ్చేశారు.ఆయన సతీమణి హాజరా ,కుమారుడు ఇస్మాయిల్ ను ఈ ఎడారి ప్రాంతం లో ఉంచారు. అప్పటికే ఆ ప్రాంతంలో కటిక ఎడారి తప్ప మరేమీ లేకుండే.

పైన పేర్కొన్న నవ్య ప్రణాళిక రచన ఒక పదం లో చెప్పాలంటే ఎడారి ప్రణాళిక (Desert Therapy) రచన 'మరు స్థల ప్రణాళిక రచన అని చెప్పవచ్చు.ఈ ఎడారి వాతావరణం చాలా వరకూ మనిషికి నివాస యోగ్యం కాకపోవచ్చు.కానీ (New planning) (సరికొత్త  ప్లానింగ్) కి ఇది అన్నిటి కంటే ఎక్కువ అనువైనది. ఈ ఎడారి వాతావరణంలో సహజ సిద్దంగా ఒక సరికొత్త మానవ సమాజం  రూపుదిద్దుకోవడం మొదలైంది.ఆ వంశం మానవ జాతి నాగరికతా ప్రభావాలకు అతీతంగా ఉంది. ప్రాకృతిక వాతావరణం తప్పితే దానిపై ప్రభావం చూపే విషయం ఏమీ లేక పోయింది.ఈ సహజ వాతావరణంలో ఇబ్రాహీం ప్రవక్త  కుమారుడు ఇస్మాయిల్ ప్రవక్త ఒక తెగ వారిని వివాహం చేసుకున్నారు. ఆ పై వారి సంతానం, వంశం ద్వారా ఇక్కడ ఒక కొంగ్రొత్త వంశావళి రూపు దిద్దుకోవడం మొదలైనది. ఈ ఎడారి ప్రణాళికా రచన గురించి ఒక సుదీర్ఘ హదీసులో ప్రస్తావన రావడం జరిగింది. సహీ బుఖారీ 3364 హదీసు. ఈ ఇబ్రాహీం (అలై) సాంప్రదాయం ఒక దాని తరువాత మరియొకటిగా ప్రణాళికను రచించుకోవడం పరిపాటి అయింది. ఈ ప్రణాళిక రచన లక్ష్యం ఏమిటంటే దీని ద్వారా ఒక సరికొత్త మానవ వంశం పురుడు పోసుకోవాలి.అది తన సహజ నైజం ఆధారంగా ఏర్పడాలి. దీని ద్వారా వారు సత్య సందేశాన్ని సులభంగా అర్థం చేసుకోగలగాలి.దానిని అనుకరించ గలగాలి.ఈ వంశం లోనే దైవ ప్రవక్త ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ జన్మించారు. దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సహచరులు కూడా ఈ వంశం లోనే జన్మించడం విశేషం.

పై ప్రణాళిక రచన విజయవంతం అయిందని భావించవచ్చు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం,ఆయన సహచర బృందం దైవ సందేశ కార్య కృషి ద్వారా ఒక సమూహాన్ని తయారు చేశారు.ఆ సమూహం ఏకేశ్వర వాదాన్ని (Manothesam) ప్రాతపదికగా చేసుకొని ఒక విప్లవాన్ని తీసుకొని వచ్చారు.ఆ బృందం చరిత్రలో ఒక సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది.వారి త్యాగం ఫలితంగా తొలిసారిగా మానవ చరిత్ర లో ఒక విప్లవాత్మక కార్యాచరణ (రివలేషనరీ ప్రోసేస్) కు అంకురం జరిగింది.ఆ

కార్యాచరణ చరిత్రను తిరగ రాసింది. ఆ కార్యాచరణ ఫలితంగా మరో వైపు షిర్కు (బహు దైవ ఆరాధన సూత్రం) (పోలితిజం) అంతమైంది. దానితో పాటు రెండో వైపు దాని ఫలితంగా ప్రకృతిలో స్వతంత్ర పరిశోధనా ధోరణి రీసెర్చ్ మరియు ఎనాలైసెస్ జనించింది.

ఆ తరువాత చరిత్రలో అధునాతన నాగరికత మోడ్రన్ సివిలైజేషన్ గా చెప్పబడే కాలం వంతు వచ్చింది. చరిత్రలో సంభవించిన ఈ విప్లవం పునః ప్రణాళిక (Re planning) రచన ద్వారా వెలుగు లోకి వచ్చింది.

# మదీనా వలస

దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నడిపిన ఉద్యమం ఏక దైవ ఆరాధనా సిద్ధాంత ఉద్యమం. ఈ ఉద్యమం అర్థం బహు దైవ ఆరాధన సిద్ధాంత (పోలోతిజం ఐడియాలజీ) స్థానంలో ఏక దైవ ఆరాధనా (మొనోతిజం ఐడియాలజీ) సిద్ధాంతాన్ని వెలుగులోకి తీసుకొని రావడం. ప్రవక్త (స) తన ఉద్యమాన్ని క్రీ॥శ॥ 610 లో ప్రాచీన మక్కా నగరంలో ఆరంభించారు. ఆ కాలంలో మక్కాలో షిర్క్ సంస్కృతి వేళ్లూనుకుని ఉంది. బహు దైవ ఆరాధకులు అయిన చక్రవర్తులు అన్ని విధాలా ఆధిక్యత ఆధిపత్యం కలిగి ఉన్నారు. 13 సంవత్సరాల విరోధం అనంతరం చివరకు వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు "మీరు మీ సహచర బృందాన్ని వెంట బెట్టుకొని మక్కా నుండి వెళ్లి పొమ్మని లేనట్లయితే మేము మిమ్మల్ని హత మారుస్తాం అని అల్టిమేటం జారీ చేశారు.

దైవ ప్రవక్త (స) కు అదొక గడ్డు సమయం (crisis). అయినా కానీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతీకార ధోరణిని (Reaction) అనుసరించ లేదు. మక్కా లోని పరిస్థితులను ఆసాంతం పరికించి ఆయన(స) గుట్టు చప్పుడు కాకుండా మక్కా విడిచిపెట్టి మదీనా వలస వెళ్లిపోవాలని నిర్ణయించుకొన్నారు. మదీనా ప్రాచీన అరబ్బు లోని మూడు మహా నగరాలలో ఒకటి. మక్కా నుండి సుమారు 500 కిలో మీటర్ల దూరంలో ఉంది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాను విడిచి పెట్టాలని నిర్ణయించుకున్నప్పుడు ఆయన(స) సహచరులతో ఒక మాట అన్నారు. ఆ మాట అనేక హదీసు గ్రంథాలలో ఉల్లేఖించ బడింది." నాకు ఒక బస్తీ గురించిన ఆజ్ఞ ఇవ్వబడింది. ఆ బస్తీ ఇతర అనేక బస్తీలను కబలిస్తుంది. ప్రజలందరూ దానిని ఎస్రబ్ అని అంటారు. ఆ బస్తీ యే మదీనా నగరం." (సహీ బుఖారీ హ.స.1871) పైన పేర్కొన్న దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూక్తి ద్వారా తెలిసే విషయం ఏమిటంటే మదీనాకు వలస వెళ్ళడం వెనుక ఉన్న అంతరార్థం ఉద్యమ పునః ప్రణాళిక (Re planning mission) రచన అని అనవచ్చు. ఈ వలస ద్వారా అదే జరిగింది. ఆయన (స) మదీనా కు వలస వెళ్ళిన తర్వాత మక్కా వాసులకు వ్యతిరేకంగా ఏ విధమైన ప్రతికూల ధోరణి ని అనుసరించ లేదు. మక్కా ప్రజలు ఆయన (స) పట్ల ప్రవర్తించిన తీరును మరచిపోయి అత్యంత సకారాత్మక ధోరణిలో తన ఉద్యమానికి సరికొత్త ప్రణాళిక రచన జరిపారు. వివరణకు నా పుస్తకాలు సైద్ధాంతిక ప్రవక్త (తెలుగు), Muhammad A prophet for all Hu-

manity (English), మరియు సీరతే రసూల్ (ప్రవక్త జీవిత చరిత్ర) (ఉర్దూ) పుస్తకాలను అధ్యయనం చేయండి.

ఉదాహరణకు అరబ్బులో వ్యాపించి ఉన్న తెగల వైపు తరచూ సందేశ సంకేతాలు పంపడం, అరబ్బు వెలుపల ఉండే చక్రవర్తులు రాజుల పేరిట ఇస్లామీయ సందేశాన్ని తెలిపే లేఖలు పంపడం మున్నగు వాటిని పేర్కొనవచ్చు. ఖురైష్ ప్రజల ఏక పక్ష నిబంధనలను అంగీకరిస్తూ వారితో శాంతి చర్చలు జరపడం చేయగా, మరో వైపు ఖురైషి ప్రజలు ఏక పక్ష వైఖరి అవలంబిస్తూ ముస్లింలపై దాడి చేసి ఆయన (స) ను యుద్ధం వైపు పురి గొలిపే విఫల ప్రయత్నం చేశారు. కానీ ప్రవక్త వారితో సమయ స్ఫూర్తితో ప్రదర్శిస్తూ వారిని మేనేజ్ చేశారు. వారి దాడులను చాకచక్యంగా నీరు గార్చారు. ఇవన్నీ ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ప్రారంభించిన మిషన్ పునః ప్రణాళిక రచన జరిపి ఆయన తలపెట్టిన మహా కార్యం నిరాటంకంగా కొనసాగాలనేది ఆయన అభిమతం.

ఇస్లాం ప్రవక్త ముహమ్మద్  తన మిషన్ కు సంబంధించిన పునః ప్రణాళిక రచన పూర్తిగా విజయ వంతం అయింది. హిజ్రీ శకం 8 సంవత్సరంలో మక్కాలో ఏ యుద్ధం అవసరం లేకుండా ఆయనకు మరలా తిరిగి మక్కాలో విజయ గర్వంతో అడుగుపెట్టే అద్భుతమైన సంఘటన చోటు చేసుకుంది.

ఈ సంఘటన కూడా ఆయనకు మక్కాపై విజయం వరించాక మక్కా సర్దారులు ఆయన వద్దకు తీసుకు రాబడ్డ పరంపరకు చెందుతుంది. ఈ ప్రజలు నిజానికి అంతర్జాతీయ పారిభాషక పదం లో చెప్పాలంటే యుద్ధ నేరస్తులు (prisoners of war). అయినా కానీ ఆయన  వారి పట్ల ఏ విధమైన ప్రతీకార చర్యకూ పాల్పడ లేదు. యూసుఫ్ ప్రవక్త ఏదైతే తన సహోదరుల గురించి ఏ మాట అయితే పలికారో 'మీపై ఏ ఆరోపణ లేదు. అల్లాహ్ మిమ్మల్ని క్షమించు గాక! ఆయన అమితంగా కరుణ చూపే వాడు'. 12:92 అని పలుకుతూ వాళ్ళను విడుదల చేశారు. ఈ సంఘటన ఉల్లేఖించేవారు, ఈ విధంగా అభిప్రాయ పడ్డారు. వాళ్ళు హరం కాబా ప్రాంగణం నుండి  బయటకు వచ్చారు, వాళ్ళ నిష్క్రమణ ఎలా ఉందంటే సమాధుల నుండి బయటకు పడినట్లు.ఫలితంగా వారు స్వచ్ఛంగా ఇస్లాంలో ప్రవేశం చేశారు. (బైహఖీ, హదీసు సంఖ్య –18275)

ప్రాచీన మక్కా సర్దారులు వారిపై దౌర్జన్యం చేశారనే అభియోగం( కేసు) నమోదు చేయబడిందని వారికి తెలుసు. అయినప్పటికీ దైవ ప్రవక్త  వారందరినీ మరో మాట లేకుండా క్షమించి వేశారు. ఫలితంగా ఆ సర్దారులు అందరికీ ప్రాయశ్చిత్త భావన పొంగి

పోర్లింది. వారంతా దైవ ప్రవక్త ముహమ్మద్ సహచరులు గా అవతరించారు. దీనికి పూర్తి భిన్నంగా ఆయన  ఒకవేళ వారితో కక్ష సాధింపు చర్యలు తీసుకుంటే ఖచ్చితంగా వారిలో కూడా ప్రతీకారవాంఛ జనించేది. ఈ విధంగా ఇరు తెగల మధ్య ప్రతీకార పరంపర (Chair Reaction) కొనసాగేది. ఫలితంగా పరిస్థితుల ప్రభావంతో ఇస్లాం ప్రవక్త  సారధ్యం వహిస్తున్న శాంతి యుత మిషన్ తన తొలి అనుభవంలో నే అనవసరపు కష్టాల కొలిమిలో కాలి పోవలసి ఉండును. కానీ ప్రవక్త ముహమ్మద్  విజ్ఞత వలన వ్యవహారాన్ని ఉన్నత పద్ధతి లో చక్కదిద్దడం  వలన ఆయన ఆరంభించిన మిషన్ నిరాటంకంగా నిత్య నూతనమై విరాజిల్లింది.

# హుదైబియా ప్రణాళిక

దైవ ప్రవక్త మరియు ప్రవక్త (స) సహచరులు ప్రవక్త పదవి వచ్చిన 13 వ యేట మక్కా విడిచి వెళ్లి పోయారు. మదీనా నగరాన్ని తమ కార్య క్షేత్రంగా ఎన్నుకున్నారు. అయితే మక్కా సర్దారులకు ఈ విషయం మింగుడు పడలేదు. మదీనా పై దాడిచేసి దైవ దౌత్య కార్యానికి ముగింపు పలకాలని భావించారు. దాని ఫలితంగా ఇరు వర్గాల మధ్య పలు పోరాటాలు జరిగాయి. ఉదాహరణకు బదర్ సంగ్రామం, ఊహుద్ సంగ్రామం వగైరా. ఈ దండయాత్రల కారణంగా దైవ ప్రవక్త  కు శాంతియుత పద్దతులలో తమ మిషన్ ను ముందుకు కొనసాగించే అవకాశం లేకపోయింది. తదనంతరం ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ ఒక ప్రణాళిక రచించారు. మదీనా వలస  ఆరవ యేట ఆయన ఉమ్రా చేయడానికి మక్కా వెళ్తారని ప్రకటించారు. 1400 మంది దైవ ప్రవక్త సహచరులు ఆ ప్రయాణంలో ఆయన వెంట ఉన్నారు. ఈ బృందం  హుదైబియా ప్రాంతం వద్దకు చేరారు. హుదైబియ సరిగ్గా మక్కా,మదీనా నగరాలకు నడిబొడ్డున ఉంది.మక్కా సర్దారులకు ఈ సమాచారం అందగానే వారు తమ కొంత మంది మనుషులను ఆయనను మరియు ఆయన  సహచరులను అడ్డుకోవాలని పంపారు. మక్కాలో మిమ్మల్ని అడుగుపెట్ట బోనివ్వమని తెలియజేయమని కూడా ఆ మనుషుల ద్వారా సవాలు విసిరారు. తదనంతరం హుదైబియా వద్ద ఇరువర్గాల మధ్య మంతనాలు జరిగాయి. ఈ మంతనాలు 2 వారాల పాటూ కొనసాగాయి. ఈ మంతనాల  ఫలితంగా ఉభయ వర్గాల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. దానినే హుదైబియా ఒప్పందం అంటారు.ఈ ఒప్పందం ప్రకారం ఇరు వర్గాలు పది సంవత్సరాల వరకూ ఎటువంటి యుద్ధం తలెత్తరాదని తీర్మానించు కొన్నారు. నిజానికి ఈ ఒప్పందం పది సంవత్సరాల కాలానికి చేసుకున్న యుద్ధ రహిత ఒప్పందం గా పేర్కొనవచ్చు.

ఈ ఒప్పందం ఫలితంగా ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ కు శాంతి యుత పరి స్థితులలో తన మిషన్ కు సరికొత్త ప్రణాళిక రచించు కొనే అవకాశం కలిగింది. ఈ సంఘటనే (ప్రత్యక్ష ఓటమి) చివరకు ఖురాన్ పరిభాష పరంగా గొప్ప విజయము (ఫతహే ముబీన్ 48:1). పరోక్ష గెలుపు వరకూ చేరింది.

చరిత్ర ఇచ్చే సాక్ష్యం ఏమిటంటే హుదైబియా ఒప్పందం నిజంగానే స్పష్ట విజయం (clear victory) అందించిన ఒప్పందం అని చెబుతుంది.అయితే ఈ  విజయం

ఎలా సంభవం అయింది? ఈ సంఘటన ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ ప్రతి పక్ష వర్గం పెట్టిన షరతులు అన్నింటినీ ఏకగ్రీవంగా ఒప్పుకోవడం చేతనే సంభవం అయింది. ప్రతిపక్ష వర్గ షరతులను ఏకగ్రీవంగా ఆమోదించడానికి పరాకాష్టగా ఒప్పంద పత్రం పైన ఆయన రాసిన మాటలు చెప్పుకోవచ్చు. ఆ పత్రంలో ప్రతి పక్షం వారు మేము మిమ్మల్ని ప్రవక్తగా అంగీకరించము. మీరు మీ పేరును ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ అని ఒప్పంద పత్రం పై రాయండి అని అన్నారు. ఈ అభ్యర్థనను ఆయన చర్చకు తావు లేకుండా సమ్మతించారు. ఒప్పంద కాగితం పై రాయమని లేఖరికి ఆదేశించారు. ముస్నద్ అహ్మద్:3187 హదీసు.

హుదైబియా ఒప్పందం అనంతరం పరిస్థితులలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మార్పు ఎంతగా ఉందంటే రెండు సంవత్సరాలలో నే మక్కా నగరం యుద్ధం లేకుండానే ముస్లిముల హస్తగతం అయింది. మీరు గనక విజయం కాంక్షిస్తూ ఉంటే ముందు ఓటమిని ఒప్పుకోండి. మీరు గనక ముందుకు సాగాలని అనుకుంటే ఒక అడుగు వెనుకకు వేయడానికి కూడా సిద్ధంగా ఉండండి. మీరు గనక దైవ ప్రవక్త పేరును ప్రపంచ పుటపై లిఖించాలని కోరుకుంటే అవసరం అయితే ఆయన పేరును కాగితం పైన చెరపడానికి సంసిద్ధం అవ్వండి అనే నిజాన్ని ఉద్ఘాటిస్తుంది. ఇదే హుదైబియా ఒప్పందం యొక్క వాస్తవికత.

ప్రెక్టికల్ విజ్ డం (practical wisdom) తాలూకు వివేకవంతమైన సూత్రం ఏమిటో దానిని కాలం పొందే ఉపాయం (buying time strategy) లేదా వ్యూహం అని అనవచ్చు. హుదైబియా లో శాంతిని స్థాపించడానికి ప్రతి పక్షం విధించిన షరతులను ఏకగ్రీవంగా సమ్మతించడం పై వ్యూహం క్రిందే వస్తుంది. ఈ ఉపాయం ప్రభావవంతంగా రుజువు అయింది.ఆ అనంతరం అతి స్వల్ప వ్యవధిలో అరబ్బులో ఒక రక్త పాత రహిత విప్లవం (Blood less revolution) చోటు చేసుకుంది.ఈ సంఘటన కూడా వాస్తవానికి పునః ప్రణాళిక కు ఒక మచ్చు తునక గా పేర్కొనవచ్చు.

ప్రాచీన కాలంలో యుద్ధ రహిత ఒప్పందం ఒక మహా త్యాగం అనంతరం తాత్కాలికంగా లభించింది.కానీ ఇది ఈ రోజులలో విశ్వ జనీన నియమావళి (Universal norm) పరంగా ప్రపంచంలో ఖాయమైపోయింది. 1945 లో ఐక్య రాజ్య సమితి (UNO) స్థాపించడం జరిగింది. దాని ప్రకారం ప్రపంచ దేశాలన్నీ ప్రతీ దేశానికి శాంతి యుతంగా ఉండే పూర్తి స్వేచ్ఛ ఉంటుందనే వాదాన్ని ముక్త కంఠంతో వినిపించారు. ఏ

దేశమూ మరో దేశం పై దాడికి పాల్పడదు,ఎవరికీ  తమ భావజాలాన్ని వేరే వారిపై బలవంతంగా రుద్దే హక్కు ఉండదు. ఈనాడు హింస ఒక నేర పూరిత చర్యగా మారిపోయింది. మనిషి సంపూర్ణంగా శాంతియుత నియమాల ప్రకారం నిలబడుతూ తన పని తాను చేసుకొని వెళ్ళడం షరతుగా చేయబడింది.

# సంబంధిత అసంబంధిత అంశాల మధ్య వ్యత్యాసం చూపడం

పునః ప్రణాళిక రచన నిత్యం విజయవంతం అవుతుంది.అయితే షరతు ఏమిటంటే పునః ప్రణాళిక రచన జరుగుతున్న సమయంలో ప్రణాళికా చర్యలో (process) ఆటంకం కలిగించే పని చేయరాదు. తద్వారా ప్రణాళికా కార్యం నిరాటంకంగా, నిర్విరామంగా కొనసాగగలదు.

పై విషయానికి ఒక ఉపమానంగా కాబా నిర్మాణాన్ని చెప్పు కోవచ్చు. కాబా నిర్మాణాన్ని తొలుత ఇబ్రాహీం ప్రవక్త (అలై), ఇస్మాయిల్ ప్రవక్త (అలై) సుమారు 2 వేల సంవత్సరాలకు పూర్వం మక్కాలో చేపట్టారు. ఆ తదనంతరం మక్కాలో భీకర వర్షం కురిసి కాబా కట్టడానికి నష్టం వాటిల్లింది. ఆ సమయంలో మక్కా పై ముష్రిక్కుల బహు దైవారాధకుల ఆధిపత్యం ఉండేది. వారు క్రీ॥శ॥ 5 వ శతాబ్దంలో పునః నిర్మించారు. మక్కా ప్రజలు ఏదో కారణం వల్ల కాబా పునః నిర్మాణం జరిగేటప్పుడు దాని పరిమాణాన్ని తగ్గించారు. ఇప్పటికీ కాబా అప్పటి మాదిరిగానే ఉంది. కాబా ను ఇబ్రాహీం( అలై) రూపకల్పన చేసేటప్పుడు దానిని దీర్ఘ చతురస్రాకారంలో రూపొందించారు నూతన నిర్మాణంలో భాగంగా ఖురైషు ప్రజలు కాబాను చతురస్రాకారంలో మార్చి వేశారు. ఖురైషు ప్రజలు కాబాకు సంబంధించి కొంత భాగాన్ని విడిగా వదిలి వేశారు. దానిని ఇప్పుడు హతీమ్ అని పిలుస్తారు. కాబా తో పోల్చితే హతీమ్ పరిమాణంలో సుమారు 1/4 వ వంతు ఉంటుంది.

కాబా గురించి దైవ ప్రవక్త ముహమ్మద్ ఉటంకించిన ఓ ఉల్లేఖనం అనేక హదీసు గ్రంథాలలో ఉంది. సహీహ్ బుఖారి లో ఉన్న ఓ హదీసు అనువాదం ఇలా ఉంది. ఒక సారి దైవ ప్రవక్త హజ్రత్ ఆయిషా వారిని ఇలా అడుగుతారు." మీ జాతి ప్రజలు (ఖురైషీయులు) కాబాను నిర్మించేటప్పుడు ఇబ్రాహీం నిర్మించిన కాబా కంటే పరిమాణంలో చిన్నదిగా నిర్మించారనే విషయం నువ్వు ఎప్పుడైనా గమనించావా?" అని. దానికి ఆయిషా వారు బదులిస్తూ ఓ దైవ ప్రవక్తా! మరి మీరెందుకు మరలా దానిని (కాబా) ఇబ్రాహీం నిర్మించిన పునాదులపై నే ఎందుకు నిర్మించలేదు? అని ఎదురు ప్రశ్నించగా, దానికి దైవ ప్రవక్త" ఇలా అంటారు. మీ జాతి ప్రజలు గనక ఈ మధ్య కాలంలో ఇస్లాం లోకి ప్రవేశించి ఉండక పోయినట్లైతే నేను నీవు చెప్పినట్లే చేసి ఉండే

వాడినేమో" అని ముగిస్తారు. సహీహ్ అల్ బుఖారి, హదీసు సంఖ్య 1583).

ఇబ్నే హజర్ అల్ అస్ఖలానీ గారు దైవ ప్రవక్త వారి పై ప్రవచనాన్ని విశ్లేషిస్తూ ఇలా అంటారు." ఆయన ఖురైషీయుల హృదయాలకు వెసులుబాటు కల్పించారు." ఫతహ్ అల్ బారీ, మూడవ సంపుటి -- పుట:457).

వాస్తవం ఏమంటే ధర్మం లేదా మతం విషయంలో ప్రజలు చాలా సున్నితంగా వ్యవహరిస్తారు. మత పరమైన స్మారక చిహ్నం సుదీర్ఘ కాలం గడిచినట్లైతే ప్రజల దృష్టి లో అది మహోన్నత మైనదిగా నిలిచిపోతుంది. అందులో కాస్త అయినా పరివర్తన చూడటాన్ని వారు సహించలేరు.దైవ ప్రవక్త ఒకవేళ కాబా నిర్మాణం విషయంలో మార్పులు చేసి ఉంటే మక్కా ప్రజలు దానిని సహించి ఉండేవారు కాదని మనం ఊహించగలం. దానికి ప్రతికూల ఫలితం కూడా వచ్చి ఉండే ఆస్కారం లేకపోలేదు. పర్యవసానంగా అరబ్బు నాట తౌహీద్ (ఏకదైవారాధన సిద్ధాంతం), ధర్మ స్థాపన కార్యం ఏదైతే ఉందో అది అర్థాంతరంగా ఆగిపోదును. మిషన్ కు తీవ్ర నష్టం వాటిల్లుదును.

పై సంఘటన మనకు ఇస్లాం ప్రజలకు వెసులు బాటు కల్పించడానికి ఎంతటి ప్రాధాన్యత కల్పిస్తుందో బోధపరుస్తుంది. ఖురాను లో 9వ సురా 60 వాక్యం లో దీనికి సంబంధించిన వివరాలు ఉన్నాయి. దీనినే ఖురాన్ లో' తాలిఫే ఖల్బ్' అని (మృదు హృదయం కల్గి ఉండటం) అని నిర్వచిస్తుంది. దైవ ప్రవక్త ముహమ్మద్ జీవితాన్ని అధ్యయనం చేసినప్పుడు మనకు మృదు హృదయం ఇస్లాం మౌలిక సిద్ధాంతాలలో ఒకటని అర్థమౌతుంది.

దైవ ప్రవక్త సదా ధర్మ ప్రచార మిషన్ లో ప్రాధాన్యత, ప్రాధాన్యత రహిత విషయాలలో వ్యత్యాసం కనబరుస్తూ వచ్చారు. గుర్తింపు లేని విషయాన్ని తీసుకొని ప్రాధాన్యత కల్గిన అంశాన్ని పట్టించుకోకపోవడం అన్నది ఆయన ఎన్నడూ చేయలేదు. ఆయన దృష్టి ఎప్పుడూ ప్రధాన లక్ష్యం పైనే కేంద్రీకృతం అయి ఉండేది. ప్రధాన లక్ష్యానికి అసలు పొసగని విషయాన్ని ఆయన ఎప్పుడూ పట్టించుకొనే వారు కారు. రీ ప్లానింగ్ కు ఇది మరొక షరతుగా పేర్కొనవచ్చు. ప్రధాన లక్ష్యం పై ఏకాగ్రత కల్గి ఉండటం ఇస్లాం శాశ్వత సిద్ధాంతాలలో ఒకటి.ఈ సిద్ధాంతానికి మరో పేరే వివేకం, ద్రష్టత. ప్రవక్త వారి జీవిత చరిత్ర ను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన మీదట (ఈ పుస్తక రచయిత) వివేకానికి సంబంధించిన నిర్వచనాన్ని కనుగొన్నారు." వివేకం అంటే ప్రాధాన్యత లేని అంశాలను ఒడబోస్తూ ప్రాముఖ్యత ఉన్న అంశాలను కనుగొనే ప్రావీణ్యం".

డాక్టర్ మైఖేల్ హార్ట్ తన పుస్తకం 'ది 100' లో దైవ ప్రవక్తను మానవ చరిత్రలోనే అత్యంత విజయ వంతమైన వ్యక్తిగా పేర్కొన్నారు. ఆయన ఏమంటారంటే నా అభిప్రాయంలో ఇది ఎలా సాధ్యపడిందంటే ఆయన సదా వివేకాన్ని, దూర దృష్టిని తన మిషన్లో (కార్య సాధనలో) ప్రదర్శించారు. ఆయన సాధించిన ఘన విజయాల వెనుక దాగి ఉన్న రహస్యం ఇదే.

# ఆచరణ పరంగా ఆవశ్యకతలు

ఇస్లాంలో సలహా సంప్రదింపుల రాజకీయ వ్యవస్థను అనుకరించడం జరిగింది. ఈ వ్యవస్థనే నేటి కాలం లో ప్రజాస్వామ్యం (Democracy) అంటారు. ప్రవక్త మరణం అనంతరం పై వ్యవస్థ నే ఆధారంగా చేసుకొని ప్రజాస్వామ్య వ్యవస్థ ను స్థాపించడం జరిగింది. అయితే సుమారు 30 సంవత్సరాల తరువాత ప్రజలకు ప్రతినిధి (ఖిలాఫత్) వ్యవస్థ ఆచరణాత్మకంగా వర్క్ అవడం కుదరడం లేదని గ్రహించారు. రాజకీయం లో ప్రధాన భూమిక పోషించేది స్థిర చిత్తం (stability). కానీ ప్రతినిధి (ఖిలాఫత్) వ్యవస్థ లో స్థిర చిత్తం తన లక్ష్యాన్ని చేరుకోలేక పోయింది. ఈ మేరకు నాల్గవ ఖలీఫా అలి ఇబ్నే అబూ తాలిబ్ (రజి) అనంతరం ముస్లిం నాట వంశ పారంపర్య రాజ్యము (Dynasty) విధానం కార్య రూపం దాల్చింది. తదనంతరం అన్ని శతాబ్దాలలో ఆచరణాత్మకంగా ముస్లింలలో ఇదే కుటుంబిక ప్రభుత్వ (Dynasty) విధానం అమలవుతూ వచ్చింది.

కుటుంబిక చక్రవర్తి పాలన వ్యవస్థ ప్రారంభమైన సమయంలో దైవ ప్రవక్త సహచరులు , సహాబా ల సహచరులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఆ అనంతరం హదీసు వేత్తలు, ఫి ఖహ్ వేత్తలు పండితులు "ధార్మిక పథ గాములు" కాలం ఆరంభం అయింది. వారంతా ఈ రాజకీయ మార్పును ఆచరణాత్మకంగా స్వీకరించారు. దానికి గల ప్రబల కారణం ఏమంటే ఇస్లాంలో రాజకీయం యొక్క అసలు లక్ష్యం సామాజిక స్టిరత్వం (social stability). ఈ స్థిరత్వం ప్రజా ప్రాతినిధ్య వ్యవస్థ ద్వారా ప్రాప్తం కావట్లేని మూలంగా కుటుంబిక రాజకీయ ప్రభుత్వ వ్యవస్థను స్వీకరించడం జరిగింది. అనుకున్న లక్ష్యాన్ని ఈ కుటుంబిక పరిపాలన చేరుకొగలిగింది. అందువల్లే ప్రాక్టికల్ విజ్డం సూత్రం ఆధారంగా దానిని స్వీకరించడం జరిగింది. ఇది కూడా రీ ప్లానింగ్ కు సంబంధించిన అంశమే. ఇస్లాం ఆవిర్భావ తొలి నాళ్లలో ప్రజా ప్రతినిధి (ఖిలాఫత్) వ్యవస్థ నెలకొల్ప బడింది. అయితే అనుభవం వల్ల తెలిసిన విషయం ఏమంటే ప్రజా ప్రాతినిధ్య వ్యవస్థ వర్క్ అవడం లేదు. దీనిక్కారణం గత చరిత్ర చేసిన రుజువు వల్ల ప్రజల మనస్తత్వం ఒక పాలకుని తరువాత ఆ పాలకుని సంతానానికి అధికార పగ్గాలు చేపట్టే హక్కు దక్కుతుందని అన్నట్లుగా మారిపోయింది. ఆనాటి వరకూ ఈ ఆచారం ముగిసి పోలేదు. అందుకే ప్రాక్టికల్ విజ్ డం దృష్ట్యా చూసినప్పుడు కుటుంబ పరిపాలన వ్యవస్థను అవలంబించాలని అనుకోవడం జరిగింది. తద్వారా కనీసం రాజకీయ స్టిరత్వం (పొలిటికల్ ఎబిలిటీ) లక్ష్యం అయినా నెరవేరుతుందని అనుకోవడమే. అందుకే ఆచరణాత్మ హేతువు

(ప్రాక్టికల్ రీజన్) బదులు సైద్ధాంతిక హితువు (చారిటీస్ రీజన్) అనుగుణంగా కుటుంబ రాజకీయ వ్యవస్థను అవలంబించడం జరిగింది. దీనిని రీ ప్లానింగ్ కు ఒక ఉదాహరణ గా పేర్కొనవచ్చు. చరిత్ర అనుభవం నిరూపించే విషయం ఏమంటే పై వ్యవహారంలో ఆరంభ కాలంలో గైకొన్న రీ ప్లానింగ్ నిర్ణయం వాస్తవ కోణంలో చూసినప్పుడు నూటికి నూరు పాళ్ళు సవ్యమైన విధానం అని తేలింది. రీ ప్లానింగ్ వ్యవహారం సంబంధం సిద్ధాంతాలతో లేదు, ఆచరణా పద్దతులతో ఉంది. ఆచరణ పద్దతులు ఎప్పుడూ తిరుగు లేనివి అవ్వవు. ఆచరణ పద్దతుల ఎంపిక  సదా ఆచరణ యోగ్యం పునాదులపై జరుగుతుంది. హజ్రత్ ఆయెషా( రజి) ఉల్లే ఏ విషయంలో అయితే రెండు కోణాలను ఉత్తమంగా తెలి పారో అందులో ఒక అంశం రెండో అంశం కంటే కఠినం అయితే సులభ మైన దానినే అనుకరించండి. ఇక్కడ 'అయెస్సర్' అనే పదం ప్రయోగించడం జరిగింది. సులభమైనది అంటే అర్ధం ఆచరణకు సులభంగా ఉండే పద్ధతి అని అర్ధం.కొత్త సమస్యను కొని తెచ్చే పద్దతి కానిది, వివాద రహితంగా (Non-contoversiam) ఏ పద్ధతి అయితే ఆచరణకు అవకాశం కల్పిస్తోందో ఆ పద్దతి అని అర్థం.

పై హదీసు ద్వారా విజయ వంతమైన ప్రణాళిక రచన తాలూకు ఒక ప్రధాన నియమం సూచించడం జరిగింది. ఆ సూత్రం ఏమిటంటే మన ప్రణాళిక రచన పూర్తిగా ఆచరణ సాధ్యం అవ్వాలి. అది ఎటువంటి వివాదాలకు తావు ఇవ్వరాదు. ఆ ఆచరణ పద్దతి మంచి ఫలితాన్ని ఇచ్చేదై ఉండాలి. అదెన్నడూ చూడడానికి ఒక మంచి ఆచరణ పద్దతిగా కనిపించి ఆచరణలో పెట్టేటప్పుడు సమస్యలు పెద్దది చేసేది గా ఉండరాదు. వాస్తవం ఏమంటే తొలి ప్రణాళిక రచన లో ఆచరణ యోగ్యం అయిన అంశం ఏమిటి? ఆచరణ యోగ్యం కాని అంశం ఏదో అనుభవ పూర్వకంగా తెలుసుకొనే అవకాశం ఉంటుంది. తద్వారా రెండో ప్రణాళిక రచన జరిపేటప్పుడు ఒనగూడే ప్రయోజనం ఏమంటే ఫలితం శూన్యం అయిన పనుల నుండి మనలను రక్షించుకొని ఫలితం ఇచ్చే కోణాలను దృష్టిలో ఉంచుకొని మన కార్యాచరణకు సరికొత్త ప్రణాళిక రచన జరిపే వీలు కలుగుతుంది. ఒక్క మాట లో చెప్పాలంటే తొలి ప్రణాళిక రచన బెడిసి కొట్టినట్లైతే రెండో ప్రణాళిక రచన సత్ఫలితం ఇచ్చేదై ఉంటుంది. మొదటి ప్రణాళిక రచన లో అనుకున్న లక్ష్యం సాధించలేని పక్షంలో మలి ప్రణాళిక రచనలో సాధించవచ్చు. దీని ప్రకారం మొదటి ప్రణాళిక సమయంలో చేసిన పొరపాటు క్షమార్హం అవుతుంది. కానీ రెండో ప్రణాళిక సమయంలో చేసే పొరపాటు క్షమార్హం కాదు. రెండో ప్రణాళిక రచించేటప్పుడు తొలి

ప్రణాళిక రచన సందర్భంగా చేసిన మన తప్పును అంగీకరించి మలి ప్రణాళిక రచన మొదలు పెట్టాలి. చేసిన తప్పును బహిరంగంగా ఒప్పుకోకుండా మరలా ప్రణాళికను రచించడం అస్సలు ప్రణాళిక రచన అవ్వదు. పైపెచ్చు మరింత నష్టాన్ని తెచ్చి పెట్టేది అవుతుంది.

# మంగోలుల దాడి వృత్తాంతం

13వ శతాబ్దంలో మధ్య ఆసియా (central Asia) లో కవారిజ్ షా పరిపాలించేవాడు. మంగోలుల నాయకుడు చంగీజ్ ఖాన్ తన రాయబారి ని సుల్తాన్ అల్లా ఉద్దీన్ షా ఆస్థానానికి పంపించాడు. సుల్తాన్ ఏదో అపార్థం చేసుకొని మంగోలుల రాయబారిని హతమార్చాడు. దాంతో చంగేజ్ ఖాన్ కోపం కట్టెలు త్రెంచుకుంది. ఛంగేజ్ ఖాన్. తన సైన్య పటాలంతో ముస్లిం సామ్రాజ్యం పై దాడికి పాల్పడ్డాడు. తదనంతరం చంగిజ్ ఖాన్ మనుమడు హలాకూ ఖాన్ దానిని పరాకాష్ట కు చేర్చాడు సమర్కండ్ మొదలుకొని హలబ్ వరకూ గల ముస్లిం జగత్తును పిప్పి పిండి చేశాడు.

చరిత్ర కారుడు ఇబ్నే అసీర్ ఈ సంఘటనను ముస్లిం చరిత్రలోనే భయానక సంఘటన గా అభివర్ణించాడు. ఆ పిదప ముస్లిం జన సందోహంలో ప్రతీకార ఇచ్ఛ రగిలింది. రాజకీయ వాతావరణం వేడెక్కింది. 1260 లో కోట్లాట చోటు చేసుకుంది. ఈ పోరాటం వలన ఆ కాలపు ముస్లింలకు తాత్కాలిక ఫలితం దక్కినా మంగోలులను ముస్లిం  ప్రపంచం నుండి బహిష్కరించడం సాధ్య పడలేదు. ఫలితంగా ముస్లిం నాట ఒక లోకోక్తి బాగా వినితికి ఎక్కింది. “ఎవరైనా మీతో మంగోలులు ఓడిపోయారు, బందింపబడ్డారు, అంటే వారిని నమ్మవద్దు.” అల్ కామిల్:10/353.

ఆ కాలంలో విజ్ఞతతో ముస్లింలకు రీ ప్లానింగ్ సందేశం ఇచ్చే వ్యక్తి లేకపోయాడు. అయితే పరిస్థితుల ఒత్తిడి (process) కూడా పాఠాలు నేర్పుతుంది.పరిస్టితులు పాఠం చెప్పకనే చెప్పాయి.

ఆ కాలపు ముస్లింలలో ఒక సరికొత్త నిశ్శబ్ద కార్యాచరణ కార్య రూపం దాల్చే వీలు కుదిరే పరిస్థితులు పురుడు పోసుకున్నాయి. అయితే ఈ కార్యం బయట పరిస్థితుల ఫలితంగా అగుపడినా, ఆచరణాత్మకంగా చూస్తే అది మనం రీ ప్లానింగ్ గా చెప్పుకునే విషయంలా మారిపోయింది. ఇక్కడ రీ ప్లానింగ్ అంటే మనం ప్రయోజనం లేని యుద్దాన్ని విడిచి, శాంతియుతమైన సందేశ రంగాన్ని అవలంబించడం. ఈ అంశం పై బ్రిటీష్ రచయిత టి.డబల్యు. ఆర్నాల్డ్ (1864–1939) లోతుగా అధ్యయనం చేశాడు. సుదీర్ఘ పరిశోధన తరువాత 388 పేజీ ల (The preaching of Islam) పేరిట పుస్తకాన్ని రచించాడు. ఆ పుస్తకం 1896 లో తొలిసారి ముద్రించ బడింది.

ప్రొఫెసర్ ఆర్నాల్డ్ తన ఈ గ్రంథంలో వివరణాత్మకంగా ఆనాటి ముస్లింలలో ఏ విధంగా పరిస్థితుల ఒత్తిడి వలన ఆచరణాత్మకంగా ఒక సరికొత్త ఆలోచనకు

అంకురార్పణ జరిగిందో రాసుకుంటూ వచ్చారు. ఈ విధానం యుద్ధ కాంక్ష కు బదులు శాంతి యుత ప్రచార సందేశ ఆలోచనకు ఆచరణ రూపం అని చెప్పుకోవచ్చు. ఈ శాంతియుతమైన ప్రచార కార్యం మంగోలుల మధ్య భారీ స్థాయిలో అవ్వడం ఆరంభం అయింది. అది చివరకు ఏ స్టాయికి చేరిందంటే భారీ సంఖ్యలో మంగోలులు ఇస్లాం ను స్వీకరించారు. ఈ సంఘటనను ఉటంకిస్తూ ఫిలిప్ కె హిత్తీ (phillip k Hitti) తన పుస్తకం హిస్టరీ ఆఫ్ ది అరబ్స్' (అరబ్బుల చరిత్ర) లో ముస్లిం ఆయుధాలు విఫలం అయిన చోట వారి ధర్మం మత విధానం జయభేరి మ్రోగించాయి" అని అభిప్రాయ పడ్డారు. The religion of the Moslems had conquered where their arms had failed. (1970, పేజీ: 488.)

ప్రొఫెసర్ హిట్టి మాటను మరోవిధంగా చెప్పాలంటే ఈ విధంగా చెప్పవచ్చు. ముస్లిముల తొలి ప్రణాళిక బెడిసి కొట్టిన చోట రెండో ప్రణాళిక విజయ ఢంకా మ్రో గించింది." అని చెప్పుకోవచ్చు. ఈ రెండో కార్యాచరణ కు దోహద పడిన సంఘటనలను ప్రొఫెసర్ ఆర్నాల్డ్ తన మాటలలో ఇలా విశ్లేషిస్తున్నారు. ఈ యువరాజు తుగ్లక్ తైమూర్ ఖాన్ (1347–1363) ఇస్లాం స్వీకారం విషయంలో బుఖారాకు చెందిన ఒక పుణ్య మూర్తి షేక్ జమాలుద్దీన్ కు ఋణపడి ఉంటాడని ప్రతీతి. ఒకసారి ఆ షేక్ కొంతమంది ప్రయాణికులతో పాటూ వెళ్తూ వెళ్తూ ఆదమరచి యువరాజుకు చెందిన వేటశాల వైపుగా వెళ్ళడం జరుగుతుంది. ఈ విషయం తెలుసుకున్న యువరాజు వారందర్నీ చేతులు కాళ్ళు బంధించి నా ముందు హాజరు పరచాలని ఆజ్ఞాపిస్తాడు. యువరాజు ఉక్రోషంతో 'నా వేట శాల లోకి ప్రవేశించడానికి మీకెంత ధైర్యం ?అని ప్రశ్నించగా ,యువరాజు ప్రశ్నకు షేక్ బదులిస్తూ 'మాకు అసలు ఒక నిషేధిత మైదానంలోకి ప్రవేశిస్తున్నామనే విషయమే మాకు తెలియదని' యువరాజు ముందు ప్రాధేయ పడ్డాడు. యువరాజుకు వారంతా ఈ ప్రాంతానికి చెందిన వారు కాదని, అలాగే వారికి నిషేధిత మైదానంలోకి వెళ్తున్నామనే సంగతే వారెరుగరని, అంతేగాక వారంతా పారశీకులని తెలుసుకున్న మీదట యువరాజు" ఒక పారశీకుడు కంటే ఒక కుక్క ఎంతో విలువైనది" అని మిడిసిపడుతూ అంటాడు. దానికి ఆ షేక్ జమాలుద్దీన్ 'అవును' మీరు చెప్పేది నిజమే కానీ 'మనలో గనక నిజమైన విశ్వాసం లేకుంటే మనం కుక్కల కంటే హీనమైన వాళ్ళం అవుతాం" అని ధీటుగా సమాధాన మిస్తాడు.వెను వెంటనే తుగ్లక్ ఖాన్ తాను వేట నుండి తిరిగి వచ్చే సరికి ఈ ధైర్య శాలి పారశీకుడిని తన ముందు హాజరు పరచమని

ఆదేశిస్తాడు.యువరాజు వేట నుండి తిరిగొచ్చాక ఆ పారశీక వ్యక్తిని ప్రక్కకు తీసుకువెళ్ళి నీవు ఇదివరకు పలికిన మాటలకు భావం ఏమిటో, అలాగే 'విశ్వాసం' అంటే ఏమిటి? అని ప్రశ్నిస్తాడు. అప్పుడు షేక్ జమాలుద్దీన్ ఇస్లాం సిద్ధాంతాలు, బోధనలు గురించి ఎంతో ఆవేశంగా, ఆతృతతో యువరాజు ముందు ఏకరువు పెడతాడు.ఆ బోధనలు విన్న తర్వాత పాషానం లా ఉండే ఆ యువరాజు హృదయం మైనంలా కరిగిపోతుంది. అవిశ్వాస స్థితిలో ఉండటం వల్ల జరిగే ఘోరాలను షేక్ ,యువరాజుకు కళ్ళకు కట్టినట్లు చూపిస్తాడు.దాని ప్రభావంతో యువరాజు తాను గుడ్డిగా చేస్తూ వచ్చిన తప్పిదాలను ఒప్పుకుంటాడు. షేక్ తో ఇలా పలుకుతాడు." నేనైతే ఇస్లాం విశ్వాసాన్ని నా వృత్తిగా మలుచుకుంటాను. కానీ నా ప్రజలను సన్మార్గంలో నడిపించే అర్హత ప్రస్తుతం నాకు లేదు.అయితే కొద్ది రోజులు ఓపిక పట్టండి. నేను నా పూర్వీకుల నుండి రాజ్యాన్ని చేపట్టాక నా వద్దకు మరలా రండి" అని ముగిస్తాడు. (కొంత కాలం తర్వాత యువరాజు తుగ్లక్ తైమూర్ ఇస్లాం స్వీకరిస్తాడు.) (దీ ప్రీచింగ్ ఆఫ్ ఇస్లాం, లండన్ 1913. పుట :180-181.)

# బాబ్రీ మసీదు గుణపాఠం

అయోధ్యలో (భారతదేశం)1528-29 లో ఒక మసీదును నిర్మించడం జరిగింది. ఈ మసీదును మొగలు చక్రవర్తి బాబర్ గవర్నర్ మీర్ బాఖీ నిర్మించాడు. అందుకే ఈ మసీదుకు బాబ్రీ మసీదు గా నామకరణం చేయడం జరిగింది. ఆది నుంచి ఈ మసీదు విషయంలో హిందువులు ఈ మసీదును రాముని ఆలయంపై నిర్మించారని అపవాదు వేస్తూ రావడం జరిగింది.

ఈ కారణం చేత ఈ మసీదు ప్రారంభం నుంచీ ఒక వివాదాస్పద మసీదు గా ఉంటూ వచ్చింది. ఈ మసీదు విషయంలో హిందూ వర్గంలో ఒక రకమైన అసహనం, అయిష్టం చోటు చేసుకున్నాయి. కడకు స్వాతంత్ర్యం (1947) అనంతరం బీజేపీ ద్వారా జరిగిన ఒక ఉద్యమంలో భాగంగా ఈ మసీదును కూల్చివేయడం జరిగింది. ఈ సంఘటన 1992, డిసెంబర్ 6న చోటుచేసుకుంది. ఈ సంఘటన అనంతరం మసీదు ఉన్న చోట తాత్కాలికంగా ఒక మందిరాన్ని నెలకొల్పడం జరిగింది.

ఈ సంఘటన అనంతరం భారతదేశంలో ఒక పెను ఉద్యమం చెలరేగింది. బాబ్రీ మసీదు పూర్వం ఉన్న చోటే మరలా మసీదును అక్కడ పునః నిర్మించాలని ముస్లిం ప్రతినిధులు అందరూ ఏకాభిప్రాయానికి వచ్చారు. నేను (రచయిత) పై ప్రతిపాదన అంతగా ఆచరణీయమయిన ప్రతిపాదన కాదని అభిప్రాయ పడ్డాను. ఇప్పుడిక ముస్లింలు సరికొత్త పరిస్థితులలో ఆచరణ యోగ్యమైన విషయాన్ని ప్రతిపాదించాలి. అందుకే నేను (రచయిత) బాబ్రీ మసీదు రీ లోకేట్ విషయమై అందరూ ఏకాభిప్రాయానికి రావాలని అభ్యర్థించాను. హిందూ పక్షం వారు ఈ ప్రతిపాదనను వెనువెంటనే స్వీకరించారు. కానీ భారత దేశ ముస్లిం నాయకత్వం, (సెక్యులర్ మరియు రిలీజస్ నాయకత్వం ఇద్దరూ) పై ప్రతిపాదనను ముక్త కంఠంతో తిరస్కరించారు. బాబ్రీ మసీదు లోగడ ఉన్న చోటే మరలా దానిని పున: స్థాపించాలనేది వారి వాదన, అభీష్టం. తదనంతర పరిస్థితులను పరిశీలిస్తే వారి ప్రతిపాదన నూటికి నూరు పాళ్ళు ఆచరణ సాధ్యం కాని అంశం గానే పేర్కొనవచ్చు. ఇలా సుమారు 25 సంవత్సరాలు గడిచిపోయాయి. ముస్లింలు నిరవధికంగా పోరాటం కొనసాగిస్తున్న ఈ సమస్య పరిష్కృతం కాకుండా అలానే పడి ఉంది. ముస్లిం నాయకులు గనక రీ ప్లానింగ్ కు ఉన్న ప్రాధాన్యత గుర్తెరిగితే తక్షణమే రీ లొకేషన్ ప్రతిపాదనను స్వీకరిస్తారు. ఇప్పటికే అక్కడకు దగ్గరగా ఉన్న ప్రాంతంలో మరలా బాబ్రీ మసీదు పేరిట ఒక ఇస్లామిక్ సెంటర్ ఏర్పాటు చేయబడి ఉండేది. మసీదును రీ లోకేట్ చేసే పద్ధతి

అరబ్బు నాట సర్వసాధారణ పోకడ. మరి ఇండియాలోని ముస్లిం నాయకులకు ఈ విధానం ఎందుకు స్వీకార యోగ్యం అవ్వలేదో? దీనికి కారణం ఏమంటే అరబ్బు నాట కంపల్షన్ (అనివార్యం) పద్ధతి అమలులో ఉండుట వలన మరో ఆప్షన్ లేకపోయింది. అదే ఇండియా విషయానికి వస్తే ఎంపిక స్వేచ్ఛ ఉండుట వలన బలవంతం చేయడం జరగలేదు. ముస్లిం నాయకులు వాస్తవం తెలుసుకోలేని కారణంగా రీ ప్లానింగ్ కూడా ఇస్లాం కు సంబంధించిన ఒక అంగీకార యోగ్యమైన నియమము అని తెలుసుకోలేక పోయారు.

పై వ్యవహారానికి సంబంధించి స్వయంగా దైవ ప్రవక్త(స) కాలంలో జరిగిన ఒక సంఘటన ను ఉపమానంగా తీసుకోవలసిన ఆవశ్యకత లేకపోలేదు. ఆ సంఘటన ఇలా ఉంది: దైవ ప్రవక్త ముహమ్మద్ కు ప్రవక్త పదవి రాకముందు ప్రాచీన మక్కాలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా కాబా నిర్మాణానికి నష్టం వాటిల్లింది. ఆ సమయంలో ప్రాచిన మక్కాకు చెందిన ముష్రిక్కు సర్దారులు కాబాను పూర్తిగా పునః నిర్మించాలని భావించారు. అయితే కాబా ప్రాంగణం తాలూకు మూడో వంతు భాగాన్ని అలాగే ఖాళీగా విడిచి పెట్టేశారు. మిగిలిన భాగంలో ప్రస్తుతం మనం చూస్తున్న కాబా నిర్మాణం చేపట్టడం జరిగింది. నిర్మాణం జరగని భాగం పూర్వం ఎలా ఉండేదో ఇప్పటికీ అలానే ఉంది. దీనిని బట్టి చూస్తే స్వయంగా నేటి కాబా నిర్మాణం రీ లొకేషన్ కు ఒక ఉదాహరణ. ఇబ్రాహీం ప్రవక్త (అ) ద్వారా నిర్మించబడిన పురాతన కాబా గృహం లంబాకారంలో ఉండింది. అయితే ప్రస్తుత కాబా నిర్మాణం ఒక చచతురస్రాకార నిర్మాణం. దీనిని కాబా నిర్మాణాన్ని రీ లోకేట్ చేయడానికి ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. చరిత్ర తెలిపే విషయఏమంటే దైవ ప్రవక్త ముహమ్మద్ ఈ రీ లొకేషన్ ప్రతిపాదనను ఆమోదించారు. ఆయన(స) కాబా ను మరలా దాని పురాతన పునాది పైనే నిర్మించాలని ప్రతిపాదించలేదు. రీ లొకేషన్ అర్ధం ఏమిటంటే ఒక ఇంటిని దాని అసలు స్థలాన్ని మార్చి సరికొత్త ప్రదేశంలో నిర్మించడం. ఇస్లాం ఆవిర్భావం జరిగిన తొలి రోజులలో ప్రజలు ప్రతీ చోట మసీదులు నిర్మించు కుంటూ వెళ్లిపోయారు. ఇరవయ్యో శతాబ్దం లో అరబ్బుల వద్ద నూనె నిక్షేపాలు రాగానే వారు తమ నగరాలను ప్లానింగ్ సిటీల మాదిరిగా డెవలప్ చేయడం మొదలుపెట్టారు. ఈ నిర్మాణ ప్రణాళిక లో భాగంగా వారికి అడుగడుగునా మసీదులు అడ్డు తగిలేవి. అప్పుడు మసేదులను రీ లోకేట్ చేసి పట్టణ ప్రణాళికను పరిపూర్ణం చేయాలని భావించారు.

ఈ ప్రణాళిక అంతా పండితుల ఫత్వా అనుగుణంగానే జరిగింది. ఈ మేరకు అరబ్బు దేశాలలో పెద్ద సంఖ్యలో మసీదులు రీ లోకేట్ చేయబడ్డాయి. ప్రతీ చోట పండితులు ఈ చర్యను ఒక మంచి పనిగా ఆమోదించడం జరిగింది. అరబ్బు నాట అనుమతించ బడిన ఈ దృక్పథం భారత దేశం లో కూడా ఆచరణలో పెడితే సరిపోయేది. కానీ భారతీయ ఇస్లాం పండితుల తిరస్కృతి మూలంగా ఇలా జరగడం వీలుపడలేదు.

# సందేశ కార్యము రీ ప్లానింగ్

అల్లాహ్ వైపుకు ఆహ్వానించే కార్యం ఇస్లాం చూపే ఒక బృహత్తర కార్యం. ఇస్లాం సందేశ కార్యం కొనసాగిన కాలాన్ని రెండు ప్రధాన దశలుగా విభజించ వచ్చు. మొదటిది: ఆది నుంచి మొదలుకొని సైన్సు ఆవిర్భావం జరిగిన వరకూ, రెండోది: సైన్సు ఆవిర్భావం మొదలుకొని 21 వ శతాబ్దం వరకూ. ఆధునిక సైన్సు కు పూర్వం ఇస్లాం సందేశకార్యం తార్కిక కోణం ఆధారంగా మహిమలు ప్రాతిపదికగా జరిగేది. ఖురానులో బయ్యి నాత్ (విస్పష్ట నిదర్శనాలు) అల్ హదీద్ 57:25 లో పేర్కొనడం జరిగింది. రెండో దశలో సందేశ కార్యం తార్కాణాలు సైన్సు చూపే ఆధారాలు (సైంటిఫిక్ ఎవిడెన్స్) ప్రాతిపదికగా కొనసాగించాల్సి ఉంది. ఈ శాస్త్రీయ సాక్ష్యము (సైంటిఫిక్ ఎవిడెన్స్ నే ఖురాన్ లో" విశ్వ జనీనము మరియు జనులలో ఉన్న చిహ్నాలు" (ఆయాతె ఆఫాఖ్ వ అన్ఫుస్).' అనతి కాలంలోనే మేము వారికి మా సూచనలను చూపిస్తాము -- జగతిలోనూ స్వయంగా వారిలోనూ! (41:53) అనే పదాలలో భవిష్యవాణి పరంగా పేర్కొనడం జరిగింది.

ఆధునిక సైన్సు కొత్త విషయం ఏమీ కాదు. నిజానికి సైన్సు అంటే ప్రకృతి లో దాగి ఉన్న వాస్తవాలను పరిశోధించడం అని నిర్వచించ వచ్చు. ప్రకృతిలో ఈ నిదర్శనాలు రహస్యంగా గోప్యంగా ఎందుకు ఉంచడం జరిగిందంటే సమయం వచ్చినప్పుడు వాటిని శోధించి దైవ సందేశ రంగంలో సత్యాన్ని నిరూపించుటకై తార్కిక పునాదుల ఆధారంగా వీటిని వినియోగించుకోవాలని. ఇప్పుడిక చివరకు పైన ఉదాహరించిన మౌలిక నిదర్శనాల ను సత్య ధర్మ ప్రచారానికి ఉపయోగించి సత్య ధర్మ సందేశం తాలూకు ఉన్నతమైన సాక్ష్యాధారాలతో కూడిన కార్యం నిర్వహించాల్సిన తరుణం ఆసన్నమైంది. దీనినే హదీసులో మహోన్నత సాక్ష్యం (షహాదతే ఆజం)గా అభివర్ణించడం జరిగింది. (ముస్లిం:2938 హదీసు).

ప్రస్తుత కాలంలో సైన్స్ నిదర్శనాల ఆధారంగా దైవ సందేశ కార్యక్రమం శ్రీకారం జరిగిపోయింది. ఈ రచయిత పై అంశం పై విశ్లేషణాత్మక అధ్యయనం చేసి డజన్ల సంఖ్యలో చిన్నా పెద్దా పుస్తకాలు రచించడం జరిగింది. వాటిలో ఒక పుస్తకం' God Arises' అన్నది. ఈ పుస్తకం తొలిసారిగా 1966 లో ప్రచురించబడింది. ఈ పుస్తకం అనేక ప్రఖ్యాత భాషల్లో అనువదించబడింది. ఉదాహరణకు అరబీ లో 'అల్ ఇస్లాం ఎత హద్ద ' పేరుతో 1970 లో, ఆంగ్ర భాషలో" గాడ్ అరైసెస్' పేరుతో 1988 లో అనువాదం చేయబడింది. ఈ అంశం పై క్రైస్తవ పండితులు బాగా కృషి చేశారు. ఉదాహరణకు

నలభై మంది అమెరికా శాస్త్రవేత్తలు రచించిన వ్యాసాల సంపుటి పుస్తకం ప్రచురించబడింది.

'The evidence of God in an expanding universe' "(విశాల విశ్వంలో దేవుని ఉనికి నిదర్శనం") ఈ పుస్తకం పేరు. తొలుత ఈ పుస్తకం 1958 లో అమెరికాలో ప్రచురించబడింది. ఆ తరువాత దీని అరబీ అనువాదం అల్లాహ్ ఎత జల్లా ఫీ అస్రిల్ ఇల్మ్' పేరుతో 1987లో ఈజిప్ట్ లో ప్రచురించబడింది. ఈ అంశం పై రచించబడిన మరో చెప్పుకోదగ్గ గ్రంథం బైబిల్, ఖురాన్ మరియు సైన్సు'. ఈ పుస్తకాన్ని తొలుత డాక్టర్ మారీస్ బోకాయి ఫ్రెంచ్ భాషలో రూపొందించడం జరిగింది. ఆ తరువాత దీనిని ఆంగ్రంలో, ఇతర భాషలలో అనువదించడం జరిగింది. అరబ్బీ లో కూడా ఈ పుస్తకం అనువాదం 'అత్ తౌరాత్ వల్ ఇంజీల్ వల్ ఖురాన్ వల్ ఇల్మ్ ' పేరుతో 1986 లో బిరట్ లెబనాన్ లో ప్రచురణ జరిగింది. అయితే ఇంకా కార్య పరిపూర్తి కై చాలా పని జరగాల్సి ఉంది.

ఆధునిక సైన్సు పరిశోధనల ద్వారా మనకు తెలుస్తున్న విషయాలు మనకు ఒక సరికొత్త ఫ్రేమ్ వర్క్ చూపిస్తున్నాయి. ఈ ఫ్రేమ్ వర్క్ ను వినియోగించుకుంటూ ఇస్లాం బోధనలను నేటి ఆమోదిత జ్ఞాన ప్రమాణాల ఆధారంగా నిరూపించడం సాధ్యమైంది.

వాస్తవానికి 'ఆధునిక సైన్సు' ఇస్లాం చూపే వేదాంతము అని చెప్పవచ్చు. ఆధునిక సైన్సు మనకు ఒక డేటా సమకూరుస్తుంది. దాని ఆధారంగా ఇస్తాం బోధనలను ఈ కాలపు ఆమోదిత ప్రమాణాల పునాదిగా ప్రపంచం ముందు ఉంచవచ్చు. ఈ రీత్యా చూసినప్పుడు ఆధునిక సైన్సు యుగం ఖురాన్ లోని ఒక వాక్యంలో చెప్పబడ్డ భవిష్య వాణి ని నిజం చేస్తూ ఉంది. ఈ వాక్యంలో ఇలా ఉంది." త్వరలోనే మేము వారికి మా సూచనలను వారి చుట్టూ ఉన్న ప్రపంచంలోనూ చూపిస్తాము, వారిలోనూ చూపిస్తాము. చివరకు ఈ ఖురాన్ నిస్సందేహంగా సత్య మైనదని వారికి విశదం అయిపోతుంది."/ (41:53). ఖురాన్ లోని పై వాక్యంలో చెప్ప బడ్డ సృష్టిలోని, మనిషిలోని సూచనలు అంటే అర్థం 'భవిష్యత్తులో సైన్సు అధ్యయనం ద్వారా సృష్టి లోని చట్టాలు శోధించ బడతాయి. ఆ పరిశోధనల ద్వారా ఇస్లాం తెలిపే వాస్తవాలను ఉన్నత తార్కిక ప్రమాణాల ఆధారంగా నిరూపించడం సాధ్యం అవుతుంది. మరో విధంగా కూడా పై వాక్యాన్ని వివరించవచ్చు.అదేమిటంటే, భవిష్యత్తులో ఎటువంటి వాస్తవాలు శోధించ బడతాయి అంటే వాటి ఆధారంగా ఇస్లాం చూపే వేదాంతాన్ని నేటికాలపు స్వీకార యోగ్యం అయిన నియమాల ఆధారంగా సమగ్రంగా నిర్వచించడం సాధ్యం అవుతుంది.

# వివేకం - ఆవశ్యకత

ఒక హదీసు అనేక గ్రంథాలలో ఉంది. ఆ హదీసు అనువాదం ఇలా ఉంది." వివేకం విశ్వాసి పోగొట్టుకున్న వస్తువు లాంటిది.దానిని ఎక్కడ పొందితే అక్కడ నుండి తీసుకోవాలి." తిర్మిజి హదీసు సంఖ్య:2687. పై హదీసు తెలిపే విషయం ఏమిటంటే వివేకం అనేది ఒక మత విశ్వాసానికి సంబంధించిన విషయం కాదు. ప్రతీ వ్యక్తి దానిని ఎక్కడ నుండి అయినా గ్రహించవచ్చు. దానిని తన లక్ష్య మార్గం లో వినియోగించుకోవచ్చు. ఈ బోధన చాలా ప్రధానం అయినది. దీని ద్వారా రీ ప్లానింగ్ పరిధి చాలా విస్తృతం అవుతుంది. దీని అర్థం ఏమిటంటే ఏదేని ఒక సమూహానికి రీ ప్లానింగ్ చేసుకోవలసిన తరుణం వచ్చినప్పుడు తన వారు బయటి వారు అనే తారతమ్యం చూపరాదు. విజ్ఞత కలిగిన ప్రతి విషయాన్ని తన సొంత విషయంగా భావించాలి. వివేకం నిండిన ప్రతి విషయాన్ని వినియోగించుకుంటూ తమ ప్రణాళికను రీ ప్లానింగ్ చేసుకోవాలి.

రీప్లానింగ్ నియమాన్ని ఎలా అనుసరించాలి అనే విషయాన్ని ఇతమిత్తంగా చెప్పలేము.రీ ప్లానింగ్ ఎల్లప్పుడూ మారుతున్న పరిస్థితులలో చేయబడుతుంది. మారుతున్న పరిస్థితుల ను అర్థం చేసుకునే విషయానికి విశ్వాసంతో సంబంధం లేదు. దాని సంబంధం అవగాహన, పరిశీలన తో ఉంది. ప్రతి వ్యక్తికి తన పరిశీలనా శక్తిని ఉపయోగించి పరిస్థితులను సునిశితంగా అధ్యయనం చేయాలి. అతడు ప్రకృతి కి సంబంధించిన అచంచలమైన నియమాల అర్థాన్ని పునః పరిశీలించాలి. ఈ విధంగా చేస్తే అతడు ప్రకృతి వ్యవస్థ కి ఏ విధమైన హాని కలిగించకుండా తన లక్ష్యాన్ని సాధించడం వీలు పడుతుంది.

పైన ప్రస్తావించిన పద్ధతి కి ఉపమానం మనకు దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో కనబడుతుంది. హిజ్రత్ జరిగిన ఐదో యేట ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నగరంలో ఉన్నారు. ఆయనకు ఖురైష్ సర్దారులు అరబ్బుకు వెలుపల వేల సంఖ్యలో సైన్యంతో మదీనా పై దాడి చేయడానికి సిద్దంగా ఉన్నారనే వార్త తెలుస్తుంది. ఆయన వెనువెంటనే తన సహచర బృందాన్ని సమీకరించి యుద్ధం లేకుండా ఈ సమస్యను ఎలా పరిష్కరించ గలమో సలహా ఇవ్వమని కోరారు. ఆయన సహచరులలో ఒకరైన సల్మాన్ ఫారసీ ఇరాన్ కు చెందిన వారు. ఆయన ఇలా ప్రతిస్పందించారు. "మా దేశంలో చక్రవర్తులు యుద్ధాన్ని కాదనుకున్నప్పుడు (Avoid చేయాలని అనుకున్నప్పుడు) వారికి వారి శత్రువులకు మధ్య కందకం తవ్వుతారు.

ఈ విధంగా వారి శత్రువులకు వారికి మధ్య బఫర్ (buffer) నెలకొంటుంది, తద్వారా ఇరు వర్గాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనే పరిస్థితి ఉండదు. దైవ ప్రవక్త ముహమ్మద్ ఈ పద్ధతిని ఇష్ట పడ్డారు, రాత్రీ పగలు శ్రమించి మదీనా కు ఒక వైపు ఖాళీ గా ఉన్న ప్రదేశంలో పొడవాటి కందకం తవ్వడం జరిగింది. ఈ విధంగా ప్రత్యర్థులతో యుద్ధ అగత్యం ఏర్పడలేదు.

దైవ ప్రవక్త వారి ఈ చర్య రీ ప్లానింగ్ కు ఒక మచ్చు తునక. ఎందుకంటే అంతకు ముందు ప్రత్యర్జులలో ఢీ కొట్టాలనే తలంపు వచ్చేది. యుద్ధాన్ని ఎదుర్కోడానికి ఆ సమయంలో అనుసరించిన విధానం, ఇతరుల పద్దతిని అనుకరించడం కూడా మనం నిర్దేశించుకున్న విధానాలపై అమలు జరపడంతో సరి సమానమైనది అని చెప్పడానికి ఒక ఉపమానంగా చెప్పవచ్చు. విజయం సాధించడంలో ఆ రెండు పద్ధతులు సమాన ప్రాధాన్యతను కలిగి  ఉన్నాయి. ఈ అంశానికి సంబంధించి ఒక ఉదాహరణ మనకు ఖురాన్ లోని ఒక వాక్యంలో తెలియ జేయబడింది. ఈ వాక్యం అనువాదం ఇలా ఉంది. విశ్వసించిన ఓ ప్రజలారా! మీరు అల్లాహ్ కు సహాయకులుగా మారండి. ఎలాగైతే మర్యం కుమారుడు ఈసా తన హవారీల తో అల్లాహ్ కొరకు నాకు సహాయ పడే వారు ఎవరు? అని అడిగినప్పుడు హవారీలు అల్లాహ్ కు సహాయకులుగా మేము ఉన్నాం" అని బదులు ఇచ్చారు.! అస్ సఫ్ 61:14).

ఖురాన్ లోని పై వాక్యం ద్వారా మనకు తెలిసి వచ్చే విషయం ఏమంటే హవారీలు (ఈసా అనుయాయులు) అవలంబించిన విధానం ద్వారా అల్లాహ్ సహాయం లభిస్తుంది. అల్లాహ్ సహాయం వల్ల విజయం చేకూరుతుంది. క్రైస్తవుల ఒక ఆచరణ విధానం ఎలాంటిది అంటే వారు ప్రింటింగ్ ప్రెస్ కాలాన్ని గుర్తెరిగారు. బైబిల్ అనువాదాలను వివిధ భాషలలో జరిపి దానిని ప్రపంచం నలుమూలలా వ్యాపింప చేశారు.

దైవ ప్రవక్త సహచరుల కాలంలో ప్రింటింగ్ ప్రెస్ లేదు. ప్రవక్త సహచరులు ఖురాన్ ను చదివి ప్రజలకు వినిపించేవారు. ప్రస్తుతం ప్రింటింగ్ ప్రెస్ కాలం నడుస్తోంది. ఇప్పుడు ఇక క్రైస్తవుల పద్దతిలోనే (pattern) ఖురాన్ ను వివిధ భాషలలో అనువదించడం జరగాలి. వాటిని ప్రచురించి ప్రపంచం నలు మూలలా చెరవేయాలి. దీనర్థం ప్రవక్త సహచరులు ఖురాన్ పారాయణ కర్తలుగా 'Readers of Quran' గా ఉన్నారు. మనం Distributor of Quran ('ఖురాన్ పంపిణీ దారులు' గా మారాలి. ఈ ప్రచురణ కార్యం ఖురాన్ విషయంలో రీ ప్లానింగ్ కు సంబంధించి ఒక ఉదాహరణ.

# ఆధునిక యుగం

ఆధునిక యుగం ముస్లిముల ఒక సమస్య ఏమిటి అంటే వారిలో ఎక్కువ శాతం' అనాఖరోనిజం' (Anachronism) (తిరోగమన వాదం) అనే మానసిక స్టితి బారిన పడ్డవారే. తిరోగమన వాదం అంటే కాలానికి విరుద్దంగా ప్రవర్తించడం. దీనికి సబబు (కారణం ఏమిటంటే) పర్యవసానంగా ముస్లింలు గతం నుంచి కర్తవ్య నిర్వహణకు సంబంధించి ఏ మాదిరి (Modern/methodology of planning) విధానం అయితే వారసత్వంగా పొందారో ఇప్పటికీ దాని నుండి బయటకు రాలేదు. మారుతున్న కాలాన్ని అర్ధం చేసుకోలేని కారణం చేత సనాతన పద్ధతిని అధునాతన కాలంలో కొనసాగించాలని భావిస్తున్నారు. అయితే మూస ధోరణి ఏ విధమైన సానుకూల ఫలితాన్ని ఇవ్వబోదు.

ఉదాహరణకు ప్రాచీన కాలంలో ఏదైనా సంస్కరణ జరగాలంటే ఫత్వా జారీ చేసే పోకడ ఉండేది. ఈనాటి ఇస్లాం పండితులు కూడా రివాజు గా ఇదే పద్దతి( Modern) ని అవలంబిస్తున్నారు. ఫలితంగా వారు 'తక్ఫీర్' పద్దతి (అంటే ఇస్లాం విరుద్ద పద్దతి పాటించే ముస్లిం ను కాఫిర్ గా ముద్ర వేయడం). వారు దేనిని అయితే తప్పు అని భావిస్తారో వారిని తిరస్కా రులుగా (కాఫిర్) ముద్ర వేస్తూ ఫత్వా జారీ చేస్తారు. ఈ చర్య కు పాల్పడిన వారికి శిరో ఖండన శిక్ష విధించే విధంగా ప్రకటన చేస్తారు. చూడబోతే ఇటువంటి విధానాల ద్వారా ఈ రోజులలో ఏ స్థాయిలోనూ సంస్కరణ జరిగే ఆస్కారం లేదు. ఈ కాలం 'హేతుబద్ద నిదర్శనం' రేషనల్ ఆర్గిమెంట్ కాలం. ఈ కాలపు ప్రజలకు కేవలం హేతుబద్ద నిదర్శనాలు మాత్రమే ప్రభావితం చేయగలవు. ఫత్వా లు చెల్లుబాటు అయ్యే రోజులు కావు ఇవి.

అదే మాదిరిగా ఈ కాలం నాటి ముస్లింలు భారీ ఎత్తున ఇస్లామీయ లక్ష్యం సాధించడానికి జిహాద్ పేరిట హింసాయుత ఉద్యమాలు నడిపిస్తున్నారు. అతివాద విధానం ప్రభావవంతంగా పని చేసిన రోజులకు కాలం చెల్లింది. ఈ రోజులలో ఏదైనా లక్ష్యం సాధించడానికి శాంతియుత విధానం అన్నివిధాలుగా సముచితం. మరో ప్రక్క ముస్లిముల ఒక వర్గం ఇస్లాం ప్రచారం పేరుతో (Debate) పద్దతి ని అవలంబిస్తున్నారు. నిజానికి ఈ రోజులలో ఈ పద్దతి ఉపేక్షించే పద్దతిగా మారిపోయింది. ప్రస్తుత తరుణంలో ఇస్లాం ప్రచారానికి చర్చ, మంతనాలకు ప్రాధాన్యత (డిస్కషన్ అండ్ డైలాగ్ నాట్ ఆర్ డిబేట్) ఉంది తప్ప వాదోపవాదాలకు ప్రాధాన్యం శూన్యం. అదే విధంగా ముస్లిం నాయకులు అనేక మంది ముస్లిం అనుచర సమాజ అభివృద్ధికి నిరసన జర్నలిజం (Protestant

journalism), నిరసన నాయకత్వం (protestant leader ship) నమూనా గా పని చేస్తున్నారు. అయితే జర్న లిజం, నాయకత్వానికి సంబంధించిన ఈ నిరసన యుతమైన ఆచరణ నమూనా ఇక తుది వరకూ ప్రభావ రహితం అయిపోయింది. ఈ రోజుల్లో నిరసన జర్నలిజం,నిరసన నాయకత్వం కేవలం కాలాన్ని హరించేవే తప్ప మరేం కావు.నిజానికి వాటి వల్ల ఒరిగేది ఏమీ లేదు.

ఈ రోజు ముస్లిం అనుచర సమాజ ఉన్నతి (cause) కోసం నిలబడిన ముస్లిం నాయక వర్గం వారు తమ 'ఆంతర్య ఉద్రేకాని'కి లోనై రంగంలోకి దిగారు తప్ప వారు ఒక క్రమ పద్ధతిలో అధ్యయనం ద్వారా ప్రస్తుత యుగం స్వభావం ఎటువంటిది, ఈ కాలంలో ప్రభావవంతంగా పని చేసే విధానం ఏది? అనే విషయాల గురించి తెలుసుకునే సూక్ష్మ ప్రయత్నం కూడా చేయలేదు. ఇటువంటి వారికి నేను కనీసం ఈ ఒక పుస్తకం చదవమని సలహా ఇస్తాను. ఈ పుస్తకం పేరు.

The great intellectual Revolution by John Frederick west (1965,pp 132)

ముస్లిం నాయకులు చేసిన మౌలిక పొరపాటు, వారు ఆధునిక యుగాన్ని ఇస్లాం శత్రువుల యుగంగా తలపోయడమే. ఇది పూర్తిగా పసలేని వాదన. వాస్తవం ఏమిటంటే ఆధునిక యుగం నిజానికి ఇస్లాం కు అనుగుణమైన యుగం.నిజానికి ఈ యుగం ఓ హదీసులో చెప్పబడిన భవిష్య వాణి కి వాస్తవ రూపం అని చెప్పవచ్చు. ఆ హదీసు లో "ఒక కాలం రానుంది ఆ కాలంలో ఇస్లామీయ జాతులవారు ఇస్లాం కు మద్దతు గా (సపోర్టర్స్) నిలుస్తారు" అని చెప్పబడింది. మస్నద్ అహ్మద్: హదీసు సంఖ్య:20454

ఇది స్వయంగా విశ్వ ప్రభువు అల్లాహ్ రచించిన ప్రణాళిక ప్రకారం జరుగుతుంది. ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ కు ముందు సుమారు 2500 సంవత్సరాలకు పూర్వం ఇబ్రాహీం ప్రవక్త ద్వారా ఒక ప్రణాళిక రచించబడింది.దానిని ఎడారి ఆధారిత ప్రణాళిక (Desert based planning) అంటారు. ఈ ప్రణాళిక ద్వారా అరబ్బులో ఒక టీమ్ రూపుదిద్దుకుంది. ఈ టీము ఇస్లాం కు సానుకూలంగా ఉండే జట్టు.ఇదే టీము ను అనుసరించి దైవ ప్రవక్త సహచరుల ను తయారు చేశారు,వారినే ఖురాను లో శ్రేష్ట సమాజం (ఖైరే ఉమ్మత్)అని సంబోధించడం జరిగింది.3:110). అదే విధంగా క్రీ శ ఏడవ శతాబ్దంలో దైవ ప్రవక్త ఆయన సహచరుల కృషి ప్రయత్నాల ఫలితంగా ఒక

సరికొత్త విప్లవాత్మకమైన ఆచరణకు అంకురార్పణ జరిగింది. ఈ చర్య కు లౌకిక మైన ఫలితంగా కొంగ్రొత్త సంస్కృతి (Modern civilization) వెలుగులోకి వచ్చింది.ఈ సంస్కృతి నిజంగా చెప్పాలంటే ఇస్లాం కు సానుకూలమైన సంస్కృతి. కానీ ముస్లిం నాయకులు ఈ రహస్యాన్ని అర్ధం చేసుకోలేకపోయారు. అనవసరంగా ఈ సంస్కృతికి విరుద్దంగా వారు పోరాటాలు మొదలు పెట్టారు. నిజానికి ఈ సంస్కృతిని పునాదిగా చేసుకొని ఇస్లాం మిషన్ కు ఒక సరికొత్త ప్రణాళిక రచించ వలసింది,కాని వారు అలా చేయలేదు.

# క్రూసేడు యుద్ధాలు

క్రూసేడు యుద్ధాలు (Crusades) ప్రపంచ చరిత్ర లోనే సుదీర్ఘ కాలం పాటు సాగిన యుద్ధ పరంపరగా చెప్పుకోవచ్చు. ఈ యుద్ధం క్రి శ 1095 లో ప్రారంభమై అప్పుడప్పుడూ విరామం తీసుకుంటూ 1291 వరకూ కొనసాగింది. ఆ కాలంలో బైతుల్ మక్దిస్ ప్రాంతం ముస్లిం ప్రభుత్వం ఆధీనంలో ఉండేది. ఆ ప్రాంతాన్ని క్రైస్తవులు పవిత్ర ప్రాంతంగా (Holi land) పిలుస్తారు. ఈ ప్రాంతం తొలుత రోము సామ్రాజ్యం లో భాగంగా ఉండేది. ఆ తర్వాత కాలంలో ఉమర్ బిన్ ఖత్తాబ్ కాలంలో ముస్లిం సామ్రాజ్యం లో చేరిపోయింది.

క్రూసేడ్ యుద్దాల సందర్భంగా రమారమి యావత్తు యూరోపు క్రైస్తవులు కలసి ఈ పవిత్ర స్టలాన్ని తిరిగి తమ హస్త గతం చేసుకోవాలని మూకుమ్మడిగా దాడి చేశారు.కానీ సమైక్య పోరాటం చేసిన మీదట కూడా వారు ఈ విషయంలో ఘోరంగా పరాజయం చవి చూశారు. ఈ సంఘటనను చరిత్ర కారుడు గిబ్బన్ పరాభవం తో కూడిన ఓటమి గా అభివర్ణించాడు.

అయితే చరిత్ర చెప్పే ఆశ్చర్యకరమైన సత్య మేమిటంటే ఇంతటి పరాభవం చవి చూసినా కూడా పాశ్చాత్య క్రైస్తవులు ఓటమిని అంగీకరించలేదు. వారిలో ఒక విధమైన సకారాత్మకమైన స్ఫూర్తి పురుడు పోసుకుంది. క్రూసేడు యుద్ధాలలో పొందిన ఘోర పరాజయం అనంతరం వారు తమ కార్యాచరణ విధానాన్ని మార్చివేసారు. యుద్ధ రంగానికి బదులు శాంతి యుతమైన పరిశోధనా రంగాన్ని తమ కార్య క్షేత్రంగా మార్చు కున్నారు. దీని గురించి ఓ కాలమిస్ట్ క్రూసేడు యుద్దాలు ఆధ్యాత్మిక క్రూసేడులు (spiritual crusades) అని పెరు పెట్టాడు.

ఈ శాంతి పూర్వకమైన క్రూసిడుల ఫలితంగా పాశ్చాత్య దేశాల లోని క్రైస్తవ మేధావులు, విద్యా వేత్తలు చరిత్రలో ఒక నవ శకానికి శ్రీకారం చుట్టడం లో కృత కృత్యులు అయ్యారు. ఈ శకాన్నే సైన్సు శకం లేదా సైన్సు యుగం (Scientific age) గా పిలవబడింది. క్రైస్తవ మేధావులు ప్రకృతి (Nature) అన్వేషణ, పరిశోధనలో పూర్తిగా తలమునకలు అయిపోయారు. ఫలితంగా ప్రకృతిలో దాగి ఉన్న సాంకేతికత ( Technology) మొదటిసారిగా మనిషి జ్ఞాన పరిధిలో కి వచ్చింది. ఈ విషయానికి సంబంధించి ఇస్లాం ఇలా ప్రకటిస్తుంది." ప్రకృతి పూజకు ఉద్దేశించబడ లేదు, పరిశోధన పరిశీలనకు ఉద్దేశించబడింది." (45:12-13). ఈ విధంగా ఇస్లాం ప్రకృతి, ఆరాధన ఈ రెండింటినీ

ఒక దానితో మరొక దానిని దృక్పథం రీత్యా వేరు వేరు (Delink) చేసింది. ఈ పరంపరలో భాగంగా పాశ్చాత్య క్రైస్తవులు పూనుకున్న మరొక కార్యం వారు ప్రకృతి గురించి స్వేచ్ఛాయుత మైన పరిశోధన మొదలు పెట్టారు, చివరకు సైన్సు యుగం ఆవిర్భవించి ఆధునిక సంస్కృతి నాగరికత వెలుగులోకి వచ్చింది.

యూరోపు క్రైస్తవుల ఈ కార్యాచరణ రీ ప్లానింగ్ కు మంచి ఉదాహరణ. యూరోపు క్రైస్తవులు తొలుత యుద్ధ పటిమతో పవిత్ర భూమి( బైతుల్ మక్దిస్) ని హస్త గతం చేసుకోవాలని ప్రణాళిక రచించారు, కానీ రెండు వందల యేళ్ళ సుదీర్ఘ యుద్ధం అనంతరం వారి ప్రణాళిక బెడిసి కొట్టడంతో యుద్ధ భూమి కి బదులు శాంతి పూర్వకమైన రంగంలో తమ కృషి సాగించాలి అనే బుద్ధి వారికి పుట్టింది. రీ ప్లానింగ్ విజయవంతం అయింది. దీని ఫలితంగా కొన్ని శతాబ్దాల లోనే ఒక కొత్త రాజకీయ యుగం ఉనికిలోకి రావడమే కాదు, యూరోపు క్రైస్తవులు కొంగ్రొత్త వనరులను ఉపయోగించి రాజకీయ రంగంలో విఫలం అవ్వడం మూలంగా కోల్పోయిన ఆధిపత్యాన్ని తిరిగి భారీ స్థాయిలో పొందడం జరిగింది.

ఈ ప్రాంతం లో ఉన్న ముస్లిం నాయకులు ఆ సమయంలో తమ వ్యవహారంలో రీ ప్లానింగ్ చేసుకోలేక పోయారు. 1947 లో పాలస్తీనా విభజన జరిగినప్పుడు పాలస్తీనా లోని సగ భాగాన్ని అరబ్బుల కు ఇవ్వడం జరిగింది. అరబ్బు నాయకులకు కూడా ఇది రీ ప్లానింగ్ చేసుకోవలసిన సమయం, లోగడ వారు కలిగి ఉన్న రాజకీయ దృక్కోణాన్ని (పొలిటికల్ మైండ్ సెట్) విడిచి పెట్టి కొంగ్రొత్త పరిస్థితుల కు తగ్గట్టుగా తమ కార్యాచరణ కు రీ ప్లానింగ్ చేసుకోవలసి ఉండాల్సింది. ఒకవేళ వారు గనక ఇలా చేసి ఉంటే ఖచ్చితంగా ఈ రోజు పాలస్తీనా లో ఒక శక్తివంతమైన సామ్రాజ్యం స్థాపించ బడేది. అరబ్బుల కు హస్తగతం చేయబడిన పాలస్తీనా భూభాగం పాలస్తీనా కు సంబంధించిన కీలక భూ భాగం. దీంతో పాటూ సిరియా, ఇరాక్, ఉర్దుగాన్, ఈజిప్ట్ ముందు నుంచీ వారి ఆధీనంలోనే ఉండేవి.

పైన పేర్కొన్న మొత్తం భూ భాగం ఒక చారిత్రాత్మక భూభాగం. ఈ ప్రాంతం అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలలో అత్యధిక ఆకర్షణీయ పర్యాటక స్థలంగా (టూరిస్టిట్ ఎట్రాక్షన్) పేరెన్నిక గన్నది. ఈ భూ భాగంలో గనక శాంతి స్థాపించ బడితే పర్యాటక రంగం (టూరిజం ఇండస్ట్రీ) బాగా విస్తరించేది. దీని ద్వారా అరబ్బుల కు ఆర్థిక రంగం లో అసాధారణ ప్రయోజనాలు కలగడమే కాదు, పర్యాటకుల ద్వారా

ఆదాయంతో పాటూ ఈ ప్రాంతంలో ధర్మ ప్రచార కార్యం కూడా భారీ స్థాయిలో జరిగి ఉండేది. కానీ రీ ప్లానింగ్ ఆవశ్యకతను గుర్తెరగని కారణం చేత ఈ గొప్ప అవకాశం సద్వినియోగం చేసుకోలేక పోయారు. హసనుల్ బన్నా అలాగే అరబ్బుకు చెందిన ఇతర ముస్లిం నాయకులు డిసెంబర్ 15, 1947 లో ఖాహిరా లో భారీ సభ నిర్వహించారు. ఆ సభలో హసనుల్ బన్నా ప్రసంగిస్తూ' లబ్బైక్ ఫలస్తీన్' ( ఓ పాలస్తీనా మేము నీ కొరకు ఉన్నాము) అని అన్నారు. వారు గనక దూర దృష్టి తో పనిచేసి ఉంటే లబ్బైక్ అయ్యు హన్నాస్" (ఓ ప్రజానికమా ! మేము నీ కొరకు ఉన్నాము) నినాదంతో ఈ ప్రాంతంలో అడుగు పెట్టేవారు, ఇక్కడ ఇస్లాం, మరియు ముస్లిం లకు ఒక మెరుగైన  భవిష్యత్తు ను నిర్మించే వారు. కానీ ఈ గొప్ప అవకాశం కూడా ఆచరణకు నోచుకోలేక పోయింది.

# వేటికన్ నమూనా

ఓ హదీస్ ప్రకారం, దేవుడు ఇస్లాం అనుయాయులకు ఇతర జాతుల ద్వారా సహకారం అందిస్తాడు. అల్ మోజముల్ కబీర్ లి తబ్రానీ హదీసు సంఖ్య:14640. ప్రవక్త గారి ఈ సూక్తి కి సంబంధించి ఒక కోణం ఏమంటే దేవుడు ఇతర జాతులు, లౌకిక వాదుల (సెక్యులర్ ఎన్ జీ ఓస్) చేత ఇస్లాం అనుయాయులకు తమ ధార్మిక మిషన్ లో మార్గ దర్శి కాగల నమూనా ను సెట్ చేస్తాడు. చరిత్రను పరిశీలిస్తే ఇటువంటి సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. ఆ సంఘటనలలో ఒక సంఘటన ఈ వేటికన్ నమూనా అని చెప్పవచ్చు.

ప్రాచీన యూరోపు లో క్రైస్తవ పోపుకు యావత్తు యూరోపు కు మకుటం లేని మారాజు స్థానం కలిగి ఉండేది. 17 వ శతాబ్దంలో పరిస్థితులు మారాయి, నెమ్మదిగా పోపు తన ఆధిపత్యాన్ని కోల్పోయాడు. ఇక ఇప్పుడు పోపు కొరకు రెండు ఆప్షన్లలో ఒక దాన్ని ఎన్నుకునే స్థితిలో ఉన్నాడు. రాజకీయ రోల్ పరంగా తనకున్న పోపు హోదా ను శాశ్వతంగా సమాప్తం చేసుకోవడం, లేదంటే రాజకీయేతర స్థాయిలో పోపు పదవిని యదావిధిగా కలిగివుండటం. తర్జన భర్జన చేసిన మీదట క్రైస్తవ బాధ్యులు రెండో హోదాను ఇష్టపడ్డారు. ఈ సంఘటన ముస్సోలినీ కాలంలో చోటుచేసుకుంది. 1929 లో క్రైస్తవ పోపు, ఇటలీ ప్రభుత్వం మధ్య ఒక ఒప్పందం జరిగింది. దీనిని లేటరన్ ట్రీటీ అని అంటారు. ఈ ఒప్పందం ప్రకారం ఇటలీ కేంద్రం అయిన రోము లో పోపు కు ఒక పరిమితమైన భాగాన్ని కేటాయించడం జరిగింది. ఇది సుమారు నూట పది ఎకరాల విస్తీర్ణం కలది. ఈ ప్రాంతం మొదటి నుంచీ క్రైస్తవుల దగ్గరే ఉండేది. ఇప్పుడు దానికి ఒక అధికార హోదా కలిగిన రాజ్య స్థానాన్ని కల్పించడం జరిగింది. పోపు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాడు. ఇప్పుడది క్రైస్తవానికి ఒక ఆధ్యాత్మిక రాజ్య హోదా కేంద్రంగా (స్పిర్చ్యువల్ కింగ్డమ్) కలిగి విజయ వంతంగా తన పని చేసుకుంటూ పోతోంది.

లేటరన్ ఒప్పందం ప్రకారం క్రైస్తవులకు పోపు వాదం ముగిసి పోయిన మీదట కూడా పోపు బిరుదును అధికారికంగా కొనసాగించే అవకాశం దొరికింది. అలాగే పోపు పేరిట అధికారికంగా యావత్తు ప్రపంచంలో తమ మత సంస్థలను స్థాపించే అవకాశంతో పాటూ, ఒక కేంద్ర అధికారం కనుసన్నల్లో ఉంటూ విశ్వ వ్యాప్తంగా సమిష్టిగా తమ మత కార్య కలాపాలు నిర్వహించే అవకాశం కూడా కలిగింది. ఖురాన్ లో ఇటువంటి ప్రభుత్వాన్ని 'ఇహ్ దల్ హుస్ నైన్' 9:52 అని పేర్కొనడం జరిగింది. దీనర్థం ఉత్తమ

మైన రెండింటిలో ఒక దానిని ఎన్నుకోవడం". (one of the two best) ఈ రోజులలో ముస్లిములు తమ వెనుకబాటు తనం గురించి ఫిర్యాదు చేస్తుంటారు. నిజానికి వాస్తవం ఏమంటే ఇది వెనుకబాటు తనం కాదు కాలానికి సంబంధించి వాస్తవాలను (గ్రౌండ్ రియాలిటీస్) తెలుసుకోకపోవడం. ఈ మధ్య కాలంలో ముస్లిములకు ఎన్నో సార్లు 'వేటికన్ నమూనా' ప్రకారం తమకు రెండో ఉత్తమమైన (second best) దానిని ఎన్నుకునే అవకాశం వచ్చింది. కానీ ముస్లిం నాయకులు తమ దూర దృష్టి లేమితో ఆ అవకాశాన్ని అంది పుచ్చుకోలేకపోయారు. ఉదాహరణకు ఇరవై శతాబ్దపు మొదటి అంకంలో ఉస్మానీ ఖిలాఫత్ యొక్క రాజకీయ సంస్థ ఇక మనలేదు అన్న విషయం విస్పష్టం అయిన తర్వాత ముస్లిం నాయకులకు ఒక అవకాశం ఉండేది అదేమంటే చర్చా సంప్రదింపులు జరిపి రెండో ఉత్తమ విషయాన్ని ఇష్ట పడాల్సింది. దీనర్థం ఖిలాఫత్ పేరిట టర్కీ లోని ఏదేని ప్రాంతాన్ని ఉదాహరణకు ఖిస్ తంతిన్య లోని ఒక పరిమిత భూ భాగాన్ని చేజిక్కించుకొని అక్కడ వేటికన్ లాంటి ఒక సంస్థను స్థాపించి ఖలీఫా పదవిని అధికారికంగా కొనసాగించ వలసింది. ఇది ముస్లిం నాయకులకు తమ సమస్య కు సంబంధించి రీ ప్లానింగ్ కు ఒక అవకాశం. కానీ ఆ కాలం నాటి ముస్లిం నాయకులు ఈ విషయంలో వాస్తవ పంథా ను అనుసరించ లేకపోయారు. ఫలితంగా ఖలీఫా పదవి శాశ్వతంగా అంతరించి పోయింది.

అదే విధంగా 1952 లో ఈజిప్టు రాజు ఫారూఖ్ ప్రభుత్వం పడిపోయినప్పుడు ఈజిప్టులో సైనిక పరిపాలన స్థాపించబడింది. ఆ సమయంలో ఈజిప్టు అధినేత అబ్దున్నాసిర్ ప్రభుత్వంలో విద్యా మంత్రిత్వ శాఖ ను (ఎడ్యుకేషన్ మినిస్ట్రీ) ఇఖ్వానుల్ ముస్లిమూన్ సంస్థ (NGO) కు కేటాయించే ప్రతిపాదన చేశారు. కానీ ఈ ప్రతిపాదనను ఇక్వానుల్ ముస్లిమీన్ నాయకులు స్వీకరించడానికి తిరస్కరించారు. అదే మాదిరిగా పాకిస్తాన్ అధినేత ముహమ్మద్ అయ్యూబ్ ఖాన్ 1962 లో జమా తే ఇస్లామీ పాకిస్తాన్ కు పాకిస్తాన్ లో ఒక అంతర్జాతీయ విశ్వ విద్యాలయం స్థాపించాలని దాని పూర్తి బాధ్యతలు జమాతే ఇస్లామీ పాకిస్తాన్ కు అప్పగించ బడతాయని ప్రతిపాదన చేశారు. కానీ జమాతే ఇస్లామీ పాకిస్తాన్ బాధ్యులు ఈ ప్రతిపాదనను స్వీకరించడానికి నిరాకరించారు. ఇవన్నీ కూడా రీ ప్లానింగ్ వైఫల్యానికి సంబంధించి కొన్ని మచ్చు తునకలు. ఈ వైఫల్యాలే నేడు ముస్లింలు ఎదుర్కుంటున్న సమస్యలన్నింటికీ మూల కారణం, అసలు బాధ్యులు గా అభివర్ణించవచ్చు.

# స్పెయిన్ అనుభవం

అరబ్బు ముస్లింలు క్రీ॥శ॥ 9 వ శతాబ్దంలో స్పెయిన్ లో ప్రవేశించారు. స్పెయిన్ లో ఒక ప్రాంతంలో తమ ప్రభుత్వాన్ని స్థాపించారు. స్పెయిన్ లోని ఈ భూభాగాన్ని అల్ అందలిస్ అని అంటారు. ఈ ప్రభుత్వం రమారమి 800 సంవత్సరాల వరకూ మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. చరమాంకంలో అరబ్బు ముస్లింలకు విరుద్ధంగా రాజకీయ వ్యతిరేకత పెల్లుబికింది. రక్త పాత యుద్ధం అనంతరం అరబ్బు ముస్లింలు స్పెయిన్ నుండి పూర్తిగా బహిష్కరించబడ్డారు.

అయితే ఇప్పుడు స్వరూపం పూర్తిగా మారిపోయింది.ప్రాచీన స్పెయిన్ చరిత్రలో తొలుత అరబ్బు ముస్లిం లను దురాక్రమణ దారులు (Invader) గా రాయడం జరిగింది. కానీ ఇప్పుడు స్పెయిన్ లో నవ చరిత్ర లిఖించబడింది. దీని ప్రకారం అరబ్బు పరిపాలనా కాలం నాటి స్పెయిన్ ను స్వయానా స్పెయిన్ చరిత్రలోని ఒక అంతర్భాగంగా అభివర్ణిస్తుంది. ఈ సరికొత్త కాలం యొక్క సూచన ప్రాయమైన ఉదాహరణ ఏమంటే స్పెయిన్ సముద్రపు ఒడ్డున అరబ్బు పాలకుడు అబ్దుర్రహ్మాన్ అద్దాఖిల్ విగ్రహం పునః ప్రతిష్టించడం జరిగింది. ఈ ప్రతిమలో ఆయన కరవాలం చేత బట్టి ఒక విజేతలా నిలబడి ఉన్నాడు. ఈ విగ్రహం 1984 లో రూపొందించ బడింది.

అబ్దుర్రహ్మాన్ 1 మలగా కు తూర్పు వైపు న ఉన్న స్పెయిన్ లోని అల్ మునిసర్ లో క్రీ॥శ॥ 755 లో సెప్టెంబర్ నెలలో అడుగు పెట్టాడు. ఆయన విగ్రహ ప్రతిష్ట 1984 లో చేయడం జరిగింది.

స్పెయిన్ లో ఈ మార్పు ఎలా సంభవమైంది? నిజానికి 8 వ శతాబ్దంలో రాజకీయ పరిపాలన కాలం నడుస్తోంది. ఆ కాలంలో రాజకీయ పరిపాలన తో పాటుగా ఏదైనా ఒక సకారాత్మక ఆలోచన కు చోటు లేదు. కానీ 20 వ శతాబ్దం వచ్చేటప్పటికి మొత్తం స్వరూపం మారిపోయింది. ఇప్పుడు మారిన పరిస్థితులకు తగ్గట్టుగా ప్రపంచంలో ఒక సరికొత్త వాణిజ్యం అందుబాటులోకి వచ్చింది.దానిని పర్యాటక పరిశ్రమ అంటారు. పర్యాటక పరిశ్రమ అనేది ప్రపంచ దేశాలకు ఆర్థిక రంగానికి గొప్ప వనరు గా చెప్పవచ్చు. స్పెయిన్ లో ముస్లిం పాలనా యుగం నాటి చారిత్రక స్మృతి చిహ్నాలు అధిక సంఖ్యలో కలవు. వాటిని సందర్శించడానికి ప్రపంచ నలుమూలల నుండి సందర్శకులు, పర్యాటకులు రావడం మొదలు పెట్టారు. ఆ తర్వాత తెలిసింది స్పెయిన్ ప్రభుత్వానికి వారి దేశంలో ఆర్థిక రంగ వృద్ధికి గొప్ప వనరు కలదు, అది ముస్లిం పరిపాలన సాగిన కాలం నాటి

చారిత్రక కట్టడాలు. ఈ విషయం గుర్తించిన వెను వెంటనే స్పెయిన్ ప్రభుత్వం ఆ చారిత్రక కట్టడాలకు సంబంధించి ఆధునికీకరణకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. దీని ఫలితంగా స్పెయిన్ ప్రపంచ పర్యాటక పరిశ్రమ జాబితా లో రెండో ఉత్తమ స్థానంలో చోటు దక్కించుకుంది. దాని ఆర్థిక రంగం బాగా ప్రగతి సాధించింది. మొత్తానికి ఒక అణగారిన దేశం ఒక సంతోష కరమైన దేశంగా మారిపోయింది.

ఈ మాయాజాలం రీ ప్లానింగ్ మాయాజాలం. స్పెయిన్ పాలకులు మారుతున్న కాలాన్ని అర్థం చేసుకున్నారు. దానికి తగ్గట్టుగా ఆమూలాగ్రం తమ వ్యూహాన్ని రచించుకున్నారు.

ఈ వ్యవహారంలో ఆర్థిక ప్రయోజనాలు కలుగుతున్న కారణంగా స్పెయిన్ లో వాణిజ్య విధానం పూర్తిగా అంతం అయిపోయింది. ఇప్పుడు పరిస్థితి ఎంత వరకూ వచ్చిందంటే స్పెయిన్ లో మరలా ముస్లింలు విస్తరిస్తున్నారు, అక్కడ మసీదులు నిర్మిస్తున్నారు. ఈ మార్పు వల్ల స్పెయిన్ ప్రజలలో ఇస్లాం ప్రచారం జరుగుతోంది. ఈ రోజు స్పెయిన్ లో ముస్లిం లకు స్వాగతం పలుకుతున్నారు. కాగా అంతకు ముందు ముస్లిం లు అక్కడ అవాంఛనీయ (unwanted) వ్యక్తులు గా భావించబడే వారు. స్పెయిన్ అనుసరించిన ఈ రీ ప్లానింగ్ విధానంలో ముస్లిం ప్రపంచానికి ఒక గొప్ప గుణపాఠం ఉంది. ఈ రకమైన రీ ప్లానింగ్ అవకాశాలు ఈజిప్ట్ లో,పాకిస్తాన్ లో,పాలస్తీనా లో, కశ్మీర్ లో ఇతర ముస్లిం దేశాలలో పెద్ద ఎత్తున కలవు.ముస్లిం లు గనక ఆధునిక యుగానికి సంబంధించి ఈ కిటుకును కనిపెట్టగలిగితే నకారాత్మక ప్రపంచం గా భావిస్తూ వచ్చిన ఈనాటి ప్రపంచం వారికి ఒక సకారాత్మక ప్రపంచం గా మారిపోతుంది. ఈ కాలం నాటి ముస్లింలు స్పెయిన్ పేరు చెప్పగానే కేవలం అల్ హమ్రా, ఖుర్ తబా వంటి చిరస్మరణీ యులను మాత్రమే జ్ఞప్తికి తెచ్చుకుంటారు. అయితే ముస్లింలకు స్పెయిన్ లో అంతకు మించి తెలుసుకోవలసిన గొప్ప  విషయం ఉంది, అదేమంటే స్పెయిన్ అంటే ఒక విప్లవాత్మకమైన సందేశం. కాలాన్ని వాస్తవ కోణంలో అర్థం చేసుకోవాలి. కాలానికి తగ్గట్లు మన కార్యాచరణను రీ ప్లానింగ్ చేసుకోవాలి. ఇలా చేస్తే మీరు అకస్మాత్తుగా పూర్తి ప్రపంచంలో ఒక సరికొత్త యుగం ఆవిష్కృతం అయినట్లు చూస్తారు, అదే ఆశలు, అవకాశాల యుగం.

స్పెయిన్ కు కొత్త అవకాశాల ద్వారా లబ్ది పొందే ద్వారాలు ఎప్పుడు వారు తమలో ఉన్న నకారాత్మక ఆలోచన విధానాన్ని మార్చు కున్నారో అప్పుడే తెరుచుకున్నాయి.

ఏ ముస్లిం లను వారు తొలుత తమ శత్రువులుగా భావించే వారో వారిని తదుపరి తమ మిత్రులుగా చేసుకున్నారు. అదే విధంగా ఇప్పుడు ముస్లింలు చేయాల్సిన పని ఏమంటే వారు కూడా తమ ఆలోచనా ధోరణిని మార్చుకోవాలి. ఎప్పుడైతే వారు ఈ విధంగా చేస్తారో నేటి ప్రపంచం వారి సొంత ప్రపంచం, వేరెవరి ప్రపంచం కాదు అని తెలుసుకుంటారు, వర్తమాన ప్రపంచంలో వారు ఇస్లామీయ చరిత్రలో ఒక కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్ట గలుగుతారు.

# కొలోనియలిజం సిస్టం

పాశ్చాత్య వలస వ్యవస్థ (colonialism) కాలంగా 16 వ శతాబ్దం నుంచి 20 వ శతాబ్దం మొదటి అర్ధ భాగం వరకూ (1950) చెప్పవచ్చు. ఈ వలస వ్యవస్థ తొలి నాళ్లలో రాజరిక వ్యవస్థ కు భిన్నమైనది. వాస్తవం ఏమిటంటే ఆధునిక వ్యాపార మార్గాలు తెరుచుకున్న తరువాత ఐరోపా లో మాస్ ప్రొడక్షన్ కాలం వచ్చింది. విపరీతంగా పెరిగిన ఉత్పత్తిని విక్రయించడానికి విదేశీ మార్కెట్టు అవసరం ఏర్పడింది. ఈ విధంగా హెచ్చిన ఉత్పత్తి,దిగుబడిని వెచ్చించడం కోసం వలస వాద వ్యవస్థ( కాలనిజం సిస్టమ్) యుగం ఆరంభమైంది. వలస వాద వ్యవస్థలో 'సైనిక పద్ధతి 'ప్రాచీన సంప్రదాయాల'కు ప్రభావితమై చోటు చేసుకుంది తప్పితే వలస వాదానికి సైన్య విధానానికి ప్రత్యక్షమైన ఎటువంటి సంబంధం లేదు. వలస వాద వ్యవస్థకు సైన్య పద్ధతిని జోడించడం వల్ల ఆసియా ఆఫ్రికా లలో బ్రిటీషు పాలిత ప్రాంతాలలో వారికి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. 20 వ శతాబ్దం ఆరంభం లో వలస వాద విధానం,రాజకీయ అధికారం రెండూ ఒకే ఒరలో ఇమడని కత్తులనే సత్యం బహిర్గతం అయినది. ఇక అప్పుడే పాశ్చాత్య దేశాలలో కొత్త ఆలోచన పురుడు పోసుకుంది. విషయం ఎంత వరకూ వెళ్లిందంటే పాశ్చాత్య దేశాల వారు వలస విధానాన్ని రాజకీయ అధికారం నుండి వేరు చేయాలనే (De link) నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఫ్రాన్స్, డెగాల్ హయాంలో ఆఫ్రికాలో తన వలస వాద వ్యవస్థ కు క్రమంగా ముగింపు పలికింది. అదే విధంగా బ్రిటీషు ఆసియాలో తన వలస వాద ప్రభుత్వాలకు శాశ్వతంగా చరమ గీతం పాడింది.

ఆ తదనంతరం పాశ్చాత్య దేశాలు తమ ఆశయ సాధనకు రీ ప్లానింగ్ చేశారు. ఈ సరికొత్త ప్లానింగ్ విధానమే ఔట్ సోర్సింగ్ (out sourcing) ఆధారిత ప్లానింగ్. ఔట్ సోర్సింగ్ అంటే ఔట్ సైడింగ్ రీ సోర్సింగ్ విధానం. ప్రాచీన వలస వాద వ్యవస్థలో ఆశయ సాధనకు సైన్య సహకారాన్ని ఆసరాగా చేసుకోగా పాశ్చాత్య దేశాలలో ఇప్పుడు సాంకేతికత, సంస్థాగత పద్ధతుల ద్వారా సహకారం పొందడం ఆరంభించారు. ఈ సరికొత్త విధానం విజయవంతం అయింది. ప్రాచీన కాలంలో సైన్యం ద్వారా ఏదైతే వ్యాపార వాణిజ్య లక్ష్యాలను సాధించేవారో ఇప్పుడు వాటి స్థానంలో ఔట్ సోర్సింగ్ ద్వారా మునపటి కంటే మెండుగా వ్యాపార వాణిజ్య లాభాలను ఆర్జించడం జరుగుతుంది. ఇప్పుడు వాణిజ్య దేశాలన్నీ ఇదే ఔట్ సోర్సింగ్ నియమాన్ని అనుకరిస్తూ తమ వాణిజ్యాన్ని ప్రపంచ మంతటా

విస్తరింప చేసుకొని ఉన్నారు. వారు ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా మొత్తం ప్రపంచమంతటా తమ (Business empire) వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకున్నారు.

ఈ విషయంలో (రీ ప్లానింగ్ చేసుకునే) ముస్లిం దేశాలు అన్ని విధాలుగా విఫలమయ్యారు. ప్రాచీన కాలంలో ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాల్లో విభిన్న ప్రాంతాలలో ముస్లింలు సుస్థిర పరిపాలన కొనసాగించారు. కాలం మారాక వారి ప్రభుత్వాలు వాటంతట అవే కూలిపోయాయి. ఆ తర్వాత ముస్లింలలో ప్రతి స్పందన మొదలైంది. ఆ తరువాత జిహాద్ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా కొట్లాటలు మొదలు పెట్టారు. ఎంత వరకూ ముస్లింలు వెళ్ళారంటే మానవ బాంబు పరాకాష్ట స్థాయి కి చేరుకున్నారు. అయినా గానీ రమా రమి రెండు శతాబ్దాల త్యాగాలు చేసినా వారికి ఏమీ దక్కలేదు. వారు ప్రాచీన కాలం నాటి రాజకీయ వ్యవస్థ ను తిరిగి తీసుకొని రావడంలో విఫలమయ్యారు. ఇప్పుడు ఇక ముస్లింలు ఈ విషయంలో తమ ఆచరణకు రీ ప్లానింగ్ చేసుకోవాల్సిన అంతిమ సమయం ఆసన్నమైంది.

ఈ రీ ప్లానింగ్ పూర్తిగా రాజకీయేతర నాన్ పొలిటికల్ (non-political) రీ ప్లానింగ్ అయి ఉంటుంది. ప్రాచీన కాలంలో ముస్లింలు గనక తమ ప్రభుత్వాలు నెలకొల్పి ఉండి ఉంటే ఇప్పుడు వారికి శాంతియుత పరిధి లో తమ దైన ఒక రాజకీయేతర సామ్రాజ్యాన్ని స్థాపించడానికి భారీ స్థాయిలో వారికి అవకాశం ఉంది. ఈ రోజులలో ఏవైతే కొంగ్రొత్త అవకాశాల కల్పన జరిగిందో పాత రోజులలో ఉన్న అవకాశాలతో పోల్చితే వెయ్యి రెట్లు మెండుగా ఉన్నాయని చెప్పవచ్చు. ఈ అధునాతన అవకాశాలను అంది పుచ్చుకోవడం చాలా వరకూ సాధ్యమే. అయితే షరతు ఏమంటే ముస్లింలు హింసకు తావిచ్చే ప్రతి విధానాన్ని పూర్తిగా విడిచి పెట్టాలి.

ప్రాచీన కాలంలో సైనిక బలానికి ఉన్న ప్రాముఖ్యత నేటి రోజులలో సంస్థాగత (organization and institution) బలానికి దక్కింది. ఇప్పుడు ముస్లింలకు దక్కిన అవకాశం ఏమిటంటే అంతర్జాతీయ సంస్థ ద్వారా తమ కార్యాచరణ కు రీ ప్లానింగ్ చేసుకోవాలి. వారు ఒక శాంతి కాముక దేశం లాగా కొంగ్రొత్త అవకాశాలను పొందడం కోసం ప్రణాళికా రచన చేయాలి. ఈ సరికొత్త ప్రణాళిక రచనలో వారి ప్రధాన ఐటం "ఖురాన్ కు బహుళ ప్రాచుర్యం" కల్పించడం. ఇందులో భాగంగా ప్రపంచ భాషలలోకి ఖురాన్ ను అనువాదం చేయించి, వాటిని శాంతి యుత పద్ధతిలో ప్రపంచ వ్యాప్తంగా ప్రచురింపజేస్తే తతిమ్మా గొప్ప గొప్ప పనులతో పోల్చితే ఇదే మహత్కార్యం అవుతుంది.

వాస్తవం ఏమంటే ఈ రోజు ఘన విజయం ( 48:1) సంఘటనను కొత్త బలంతో సృష్టించవచ్చు. షరతు ఏమిటంటే ముస్లింలు రీ ప్లానింగ్ కలను (ఆర్ట్ ఆఫ్ రీ ప్లానింగ్) గుర్తెరగాలి, దానిని ప్రజ్ఞా పాటవాలతో శాంతి యుతంగా ఆచరణ క్షేత్రంలో తీసుకురావాలి.

# బ్రిటన్ ఉపమానం

బ్రిటిష్ సామ్రాజ్యం ఘన చరిత్ర కలిగి ఉంది. బ్రిటీష్ ఉత్థాన దశలో ఉన్నప్పుడు అది ఎంత సువిశాల సామ్రాజ్యం అంటే దానిని సూర్యుడు అస్తమించని సామ్రాజ్యం గా కీర్తించే వారు.

చివరి రోజులలో "ప్రకృతి చట్టాన్ని" అనుసరించి బ్రిటీష్ సామ్రాజ్యం బలహీన పడసాగింది. అయితే బ్రిటీష్ సామ్రాజ్య రాజకీయ బాధ్యులు బ్రిటీష్ సామ్రాజ్యానికి ముగింపు పలకడానికి సంసిద్ధంగా లేరు. బ్రిటీషు ప్రధాని విన్ స్టెంట్ చర్చిల్ (1874–1965) ఇలా వాపోయాడు." నేను బ్రిటీషు పతనానికి సారధ్యం వహించడానికి గద్దె ఎక్కలేదు."

అయితే రెండో ప్రపంచ యుద్ధం( 1939–1945) అనంతరం బ్రిటీషు సైన్య బలం బలహీన పడింది. బ్రిటీషు వారు తమ సామ్రాజ్యాన్ని కొనసాగించడం సాధ్య పడలేదు. ఆ సమయంలో బ్రిటన్ లో ఒక ఉద్యమం చెలరేగింది. ఆ ఉద్యమమే ఫెబియన్ సొసైటీ. ఈ ఉద్యమం లక్ష్యాలలో ఒకటి వలస వాదాన్ని అంతమొందించడం. (Decolonize).

ఫెబియన్ సొసైటీ లోని ఒక సభ్యుడైన లార్డ్ రిచర్డ్ అట్లీ (1883–1967), విన్ స్టెంట్ చర్చిల్ అనంతరం బ్రిటీషు ప్రధాని మంత్రి అయ్యారు. లార్డ్ అట్లీ యుద్ధ ప్రాతిపదికన క్షుణ్ణంగా పరిస్థితిని సమీక్షించారు.ఆపై ఆయన ఇండియా మరియు ఇతర బ్రిటీషు పాలిత దేశాలకు సత్వరమే స్వాతంత్ర్యం ప్రకటించే నిర్ణయం తీసుకున్నారు. దానిని అనుసరించి 1947 లో ఇండియా బ్రిటీషు రాజకీయ చెర నుండి స్వేచ్ఛ పొందింది.

బ్రిటీషు సామ్రాజ్యం ఆంగ్లేయులకు జాతి ప్రతిష్ట కు సంబంధించిన విషయం. ఆంగ్లేయులు ఈ జాతి ప్రతిష్ట ను గర్వ కారణం గా తలపోసేవారు.అయితే ఎప్పుడైతే పరిస్థితులు మారిపోయాయో ఆంగ్లేయులు యూ టర్న్ (U-turn) తీసుకున్నారు. వారు ఏమని తీర్మానించుకున్నారంటే ముందు గత వైభవం నుండి మనం బయటకు రావాలి. ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్టుగా తమ జాతి నిర్మాణానికి సంబంధించిన పునః ప్రణాళిక (రీ ప్లానింగ్) చేయాలి. ఈ మేరకు లార్డ్ అట్లీ నాయకత్వంలో వారు ఆ విధంగానే రీ ప్లానింగ్ చేశారు. ఫలితంగా ఆంగ్లేయులు తమ జాతీయ అభివృద్ధిని కొత్త పునాదులపై స్థాపించడం లో కృతకృత్యులు అయ్యారు.

పై కోవకు చెందిన రాజకీయ స్వరూపం నేటి ముస్లింలు ఎదుర్కొంటున్నారు.

చరిత్ర చూస్తే ముస్లింలు గతంలో ప్రపంచలోనే విశాల రాజకీయ సామ్రాజ్యాన్ని స్థాపించడం జరిగింది. ఆ తదనంతరం ముస్లిం అనుచర సమాజంలో పతన కాలం ఆరంభమైంది. క్రమేణా వారి రాజకీయ వైభవం (Political glory) క్షీణించింది.

ముస్లిం పతనానికి కారణం ఖచ్చితంగా ముస్లింలే. కానీ ముస్లింలు ఈ విషయాన్ని ఆచరణాత్మకంగా అంగీకరించడానికి ఇష్టపడలేదు. తమ పతనానికి ఇతరులను బాధ్యులను చేస్తూ వచ్చారు. తత్ఫలితంగా ఈ ధోరణి ముస్లింలలో సహజంగానే నకారాత్మక ఆలోచన (negative thinking) కు దారి తీసింది. వారు తమ పూర్వ రాజకీయ వైభవాన్ని పునః ప్రతిష్ట చేసే ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే ఈ ప్రయత్నం ఒక పస లేని ప్రణాళిక. అది చివరి వరకు విఫలం అవుతూ వచ్చింది.

ముస్లింలు ఇప్పుడున్న పరిస్థితులలో అనుసరించాల్సిన వాస్తవ విధానం ఏమిటంటే గతంలో జీవించడం వారు పూర్తిగా విడిచి పెట్టాలి. వర్తమాన కాలానికి తగ్గట్టుగా తిరిగి తమ జాతి కార్యాచరణకు రీ ప్లానింగ్ చేసుకోవాలి. ప్రాచీన కాలంలో ముస్లిం సామ్రాజ్యాలు ఏ పరిస్థితులలో స్థాపించబడ్డాయో ఆ పరిస్థితులు నేడు లేవు. ఇప్పుడు ముస్లిములకు గానీ వేరే జాతుల వారికి గానీ ప్రాచీన నమూనాలో ఉన్న రాజకీయ సామ్రాజ్యాన్ని ప్రపంచంలో స్థాపించే వీలు లేదు. ఒకవేళ ముస్లింలు గనక ఈ విషయంలో వాస్తవ కోణంలో ఆలోచిస్తే వారు అధునాతన పరిస్థితులు కల్పించే అవకాశాలను పుణికి పుచ్చు కోగలుగుతారు. ఆ తర్వాత ముస్లింలు కోల్పోయిన స్థానాన్ని మరలా నూతన రూపంలో దక్కించుకోవడం సుసాధ్యం అయిపోతుంది.

ఏదేని మానవ జాతికి ఉత్థాన పతనాలు అనేవి గుణ పాఠాలుగా ఉంటాయి. బ్రిటీషు తన పతనం నుండి గుణపాఠం నేర్చుకుంది. అందుచేత బ్రిటీషు వారికి ప్రస్తుత సమయం రీ ప్లానింగ్ చేయాల్సిన తరుణమనే సంగతిని వారు శీఘ్రంగానే తెలుసుకున్నారు. ముస్లింలు చూడబోతే ఈ రీ ప్లానింగ్ రహస్యాన్ని గుర్తించడంలో ఏమరు పాటు వహించారు. అందుచేత వారు పతనం అయిన తరువాత తమ జాతి అభివృద్ధికి రీ ప్లానింగ్ చేయడంలో వాస్తవ ప్రణాళిక రచించడంలో విఫల మయ్యారు. నేటి ముస్లింలు అధోగతి పాలవ్వడానికి ప్రధాన కారణం ఇదే.

# జర్మనీ నమూనా

జర్మనీ అడాల్ఫ్ హిట్లర్ అధినాయకత్వం లో రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న అతిపెద్ద భాగస్వామ్య దేశం. ఈ రెండో ప్రపంచ యుద్ధం 1939 నుండి 1945 వరకూ కొనసాగింది. ఈ యుద్ధంలో 50 మిలియన్ల (5 కోట్లు) కు పైగా ప్రజలు అసువులుబాసారు. ప్రాణ నష్టం కాక ఈ యుద్ధం వల్ల ఇతర అనేక నష్టాలు వాటిల్లాయి. అయితే ఇంతటి భీకర యుద్ధం ఎలా ముగిసిందంటే జర్మనీ తన దేశానికి చెందిన పావువంతు భూభాగాన్ని (తూర్పు జర్మనీ) వదులుకోవడానికి సిద్ధపడింది. ఇదే కాక ఇతర అనేక భారీ నష్టాలు ఈ యుద్ధం వల్ల తలెత్తాయి.

యుద్ధం ముగిశాక జర్మనీ రీ ప్లానింగ్ విధానాన్ని అనుకరించడం మొదలు పెట్టింది. తొలి రీ ప్లానింగ్ చేసే సమయంలో జర్మనీ మార్గదర్శకుడిగా హిట్లర్ ఉండగా రెండో రీ ప్లానింగ్ సమయంలో జర్మనీ తన దేశానికి చెందిన ప్రఖ్యాత రాజ నీతిజ్ఞుడు (statesman) బిస్మార్క్ ( 1815–1898) భావజాలాన్ని తమ మార్గంగా ఎన్నుకున్నారు. బిస్మార్క్ రాజనీతి లేదా రాజకీయం గురించి నిర్వచిస్తూ ఇలా అంటారు." రాజకీయం అవకాశాలతో నిండిన ఒక కళ". (సెంట్ పీటర్స్ బర్గ్ ఇస్ చీ జిటాంగ్ ఆగస్ట్ 11,1867"), [www.shmoop.com]).

జర్మనీ దేశానికి చెందిన మేధావి వర్గం రెండో ప్రపంచ యుద్ధం అనంతరం మొదటి ప్లానింగ్ అసాధ్యం (impossible) అయ్యే అవకాశం ఉన్న ప్లానింగ్ అని కనుగొన్న తరువాత వారు సాధ్యం (possible) అయ్యే ప్రణాళికను రచించాల్సిన అవసరం ఏర్పడింది. యుద్ధానంతర కాలంలో జర్మనీ ఇదే సూత్రాన్ని ఆచరణలో పెట్టింది. జర్మనీ తన దృష్టిని యుద్ధం పై నుంచి తప్పించి శాంతియుత అభివృద్ధి పై కేంద్రీకృతం చేసింది. సైన్సు మరియు వాణిజ్య రంగం పై ప్రధానంగా దృష్టి సారించింది. ఫలితంగా జర్మనీ మునపటి కంటే మిక్కిలి విజయాన్ని సొంతం చేసుకుంది. మరి ముఖ్యంగా ప్రింటింగ్ మిషన్ విషయంలో ఆ దేశం ప్రపంచంలోనే ఒక సరికొత్త రికార్డు నెలకొల్పింది.

జర్మనీ రచించిన రీ ప్లానింగ్ విజయవంతం అయింది. జర్మనీ పావు శతాబ్దం లోనే 25 యేళ్ళ లోనే ఐరోపా లోనే అగ్రగామి వాణిజ్య దేశంగా రూపాంతరం చెందింది. ప్రస్తుతం ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ఐరోపా ఖండం లోనే అత్యుత్తమ స్థిర ఆర్థిక వ్యవస్థ గా స్థానం సంపాదించుకుంది. జర్మనీ సాధించిన ఈ అభివృద్ధి అంతా, ఒక్కమాటలో చెప్పాలంటే రీ ప్లానింగ్ సూత్రాన్ని అవలంబించడం వల్లే సాధించగలిగింది. రెండో

ప్రపంచ యుద్ధం లో జర్మనీ తన దేశానికి చెందిన ఒక విశాల భూభాగాన్ని కోల్పోయింది. అయితే యుద్ధం ముగిసిన తరువాత జర్మనీ రచించిన శాంతి పూర్వకమైన రీ ప్లానింగ్ కారణంగా జర్మనీ మరలా తాను కోల్పోయిన భూభాగాన్ని దక్కించుకుంది. ఈ అద్భుతమైన సంఘటన 1990 దశకంలో ఆవిష్కృతం అయింది.

రెండో ప్రపంచ యుద్ధానికి పూర్వం హిట్లర్ నాయకత్వం లోని జర్మనీ గురి దేనిపైన అయినా ఉందంటే అది జర్మనీ ఐరోపా కంతటికీ పొలిటికల్ మాస్టర్ (రాజకీయ గురువు) గా మారిపోవాలని. ఈ గురి సంధించడం లో జర్మనీకి ఘోర పరాభవం ఎదురైంది. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం ఆచరణ సాధ్యమైన గురిని లక్ష్యంగా చేసుకున్న జర్మనీ కి మిగిలిన తతిమ్మా భూభాగాన్ని (remnant part of Germany) శాంతి యుత పద్ధతిలో అభివృద్ధి పరచాలి. జర్మనీ తొలి గురి పూర్తిగా తప్పింది. అయితే జర్మనీ ఎక్కుపెట్టిన రెండో గురి మాత్రం రీ ప్లానింగ్ విధానాన్ని అనుసరించాక పరిపూర్ణ విజయం సాధించింది. (లక్ష్యాన్ని చేరుకుంది).

జర్మనీ అనుభవం మనకు నేర్పే విషయం ఏమంటే ఈ కాలంలో భౌగోళిక విస్తీర్ణం (territory) ప్రాధాన్యత విషయంలో అదనపు విషయంగా మారిపోయింది. ఒక మనిషి వద్ద చిన్న భూమి ఉన్నా ఉన్నత ప్రణాళికను రచించడం ద్వారా గొప్ప గొప్ప విజయాలు సాధించగలరు. ఉన్నత ప్రణాళికను రూపొందించడంలో రెండు విషయాలు ప్రాధాన్యతను కలిగి ఉంటాయి. మొదటిది ఉత్తమ కమ్యునికేషన్ (communication) , రెండోది అత్యుత్తమ సంస్థాగత వ్యవస్థ (organization).

ఆధునిక జర్మనీ (ఇప్పుడు చూస్తున్న జర్మనీ) తనను తాను అగ్రశ్రేణి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుకోవడం మాత్రమే చేయలేదు. దాంతో పాటు ప్రపంచం ముందు ఒక ఆదర్శం, నమూనా, మోడల్ ను ఉంచింది.జర్మనీ దేశం పరాభవం తరువాత తిరిగి ఘన విజయం సాధించడం ఎలాగో ఒక ఆచరణాత్మక ఆదర్శం నమూనాను ప్రపంచానికి తెలియజేసింది. దీనికి భిన్నంగా కొన్ని ముస్లిం దేశాల వ్యవహారం ఉంది. ముస్లిం దేశాల ప్రజలు తమ భావజాలానికి తగ్గట్టుగా వారు కోల్పోయిన భూభాగాన్ని తిరిగి హస్తగతం చేసుకోవడానికి సుదీర్ఘ కాలంగా పోరాటం చేస్తున్నారు. అయినా గాని వారికి ఏ విధమైన సానుకూల విజయం దక్కలేదు. వారు జర్మనీ చూపిన ఆదర్శంనుండి గుణపాఠం నేర్చుకోవాలి. తమకు మిగిలిన భూభాగాన్ని పునాదిగా చేసుకొని వాస్తవకోణంలో ప్రణాళిక రచించాలి. కొత్త అవకాశాలను అంది పుచ్చుకోవాలి తిరిగి గొప్ప విజయాన్ని సాధించాలి.

# జపాన్ ఉపమానం

రెండో ప్రపంచ యుద్ధం (1939-1945) లో క్రియాశీలకంగా పాల్గొన్న దేశాలలో జపాన్ కూడా ఒకటి. జపాన్ ఎన్నో ఆశలతో యుద్ధంలో పాల్గొంది. కానీ 1945 లో అమెరికా జపాన్ పై ఎప్పుడైతే రెండు అణు బాంబులు ప్రయోగించిందో దాని ఫలితంగా జపాన్ లోని పెద్ద నగరాలైన హిరోషిమా, నాగసాకి లలో భారీ ఎత్తున వినాశనం జరిగింది. ఇది జపాన్ కు సంపూర్ణ పరాజయం లాంటిది. అయితే 25 సంవత్సరాల తర్వాత జపాన్ మరలా ఒక అభివృద్ధి చెందిన దేశంగా అవతరించింది. ఈ రోజు జపాన్ అత్యంత అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో పరిగణించబడుతుంది. ఈ విజయం జపాన్ కు ఎలా సాధ్యం అయింది? దీనికి సమాధానం రీ ప్లానింగ్.

రెండో ప్రపంచ యుద్ధం అనంతరం జపాన్లో మేధావులు,ఆలోచనాపరులు పరిస్థితిని ఆమూలాగ్రం అధ్యయనం చేశారు. చివరికి వారు ఏమని తీర్మానించారంటే యుద్ధంలో జపాన్ తన పూర్తి శక్తీ యుక్తులను వెచ్చించిన ధన ప్రాణాలను సైతం త్యాగం చేసినా వారికి ఏమీ దక్కలేదు. అందువల్ల వారిలో ఒక కొత్త ఆలోచన జనించింది. వారు ప్రపంచంలో ఏదైనా గొప్ప విజయం సాధించాలంటే అది 'శాంతి' అనే శక్తి ద్వారానే సాధ్యపడుతుందని వారు తమ అధ్యయనంలో గ్రహించారు. హింసాయుత మార్గం వినాశనానికి హేతువు అవుతుంది కానీ ఏ విధమైన అభివృద్ధిని సాధించలేదనే వాస్తవాన్ని వారు తెలుసుకున్నారు.

ఆ తదనంతరం అప్పటి జపాన్ అధినేత హీరో హి టు రేడియోలో తన జాతిని ఉద్దేశించి ప్రసంగం చేశారు. తన ప్రసంగంలో ఆయన ఇలా తెలిపారు. "జపాన్ పూర్వ అభివృద్ధిని, ప్రగతిని సాధించడానికి మనం, సహించలేని దానిని సహించాలి. దీని ద్వారా నే మనం జపాన్ ను మరలా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చి దిద్దగలం.

రెండు అణు బాంబుల విధ్వంసం కారణంగా ఆ సమయంలో జపాన్ జాతీయులు ప్రతీకారవాంఛతో రగిలిపోయేవారు. కానీ జపాన్ లోని కొంతమంది వివేచనా పరులు, దూరదృష్టి గలవారు రంగంలో దిగారు. వారు జపనీయులను శాంతింప జేయడానికి చరిత్రను వారికి గుర్తు చేస్తూ" అమెరికా1945 లో మన రెండు నగరాలు హిరోషిమా నాగసాకి లను ధ్వంసం చేస్తే దానికి పూర్వం 1941 లో మనం మానవ బాంబుల ద్వారా అమెరికా సాగర కేంద్రం పెరల్ హార్బర్ ను మట్టుబెట్టాం కదా" అని చెప్పి జరిగిన సంఘటనను మరిచిపోయి, జపాన్ పునర్నిర్మాణానికి నడుము బిగించండి" అని

పిలుపు నిచ్చారు.

ఆ తర్వాత జపాన్ తన దేశ పునః నిర్మాణానికి సంబంధించి రీ ప్లానింగ్ చేసింది. అది ఎటువంటి రీ ప్లానింగ్ అంటే జపాన్ దేశీయులు సైనిక రంగాన్ని పూర్తిగా విడిచిపెట్టి పాతిక సంవత్సరాల వరకూ కేవలం సైన్సు విద్య, వాణిజ్య రంగాలపై దృష్టి సారించడం మొదలు పెట్టారు. ఈ సరికొత్త ప్లానింగ్ వివరాలు చరిత్ర పుస్తకాలలో మనం చూడవచ్చు. ఈ సరికొత్త ప్లానింగ్ ఫలితంగా జపాన్ ఓటమి వలయం నుండి బయటకు వచ్చి మరలా ఒక దిగ్విజయ దేశంగా మారిపోయింది. జపాన్ నాయకులు ఏ విధంగా తమ దేశానికి రీ ప్లానింగ్ చేశారో అందులో ముస్లిం నేతలకు కూడా గొప్ప గుణపాఠం దాగి ఉంది. ముస్లిం ప్రాంతాలలో కూడా ఏదో ఒక విధంగా జపాన్ మాదిరి ప్రతికూల పరిస్థితులు ఉన్నాయి. అందువల్ల ముస్లిం దేశాల కు కూడా ఇప్పుడు రీ ప్లానింగ్ నియమాలను అనుసరించి తిరిగి అత్యుత్తమ అభివృద్ధి సాధించే అవకాశాలు లేకపోలేదు. పాలస్తీనా విషయం ఉపమానంగా తీసుకుంటే బాల్ ఫోర్ తీర్మానం ప్రతిపాదన ముందుకు వచ్చినప్పుడు ముస్లిం నాయకులు కాస్త ఆలోచించి బాల్ ఫోర్ డిక్లరేషన్ ప్రకారం పాలస్తీనాలోని సగ భాగాన్ని యూదుల కు ఇచ్చే విషయంపై తమ అంగీకారాన్ని తెలియ జేయాల్సింది. ఎందుకంటే అంతకు పూర్వం మనం(ముస్లిం లు) కొన్ని శతాబ్దాల పాటు పూర్తి పాలస్తీనా పై ఆధిపత్యం కలిగి ఉన్నాము. ఇప్పుడు ఒకవేళ యూదుల కు ఆ అవకాశం లభించింది అనంటే ఇది ప్రకృతి చట్టం ప్రకారం (3:140) జరుగుతోంది. ఇది అన్యాయమేమీ కాదు. ముస్లిం నాయకులు ఒకవేళ ఈ విధమైన నిర్ణయం తీసుకుని ఉంటే ఖచ్చితంగా ఈ రోజు పాలస్తీనా చరిత్ర మరోలా ఉండేది.

ఈ తరం ముస్లిం లకు ప్రాచీన ఇస్లామీయ చరిత్ర లోనూ అలాగే సెక్యులర్ దేశాల చరిత్రలో కూడా ఆదర్శాలు ఉన్నాయి. మానవ చరిత్ర అన్ని రకాల ఆదర్శాలతో నిండి ఉంది. అయితే నేటి ఆవశ్యకత, చరిత్రను కల్పిత రహిత మేధస్సు తో అధ్యయనం చేయడం, అచంచలమైన మేధస్సుతో పూర్తి వ్యవహారానికి సంబంధించి ఆమూలాగ్రం పరిశీలించడం. ఇలా గనక చేస్తే కొన్ని ద్వారాలు మూసుకొని ఉన్నా మరికొన్ని ద్వారాలు పూర్తిగా తెరవబడి ఉన్నాయి 'అన్న విషయం వారికే అర్థమౌతుంది. ఈ పరిస్థితులను అవలోకనం చేసుకొని రీ ప్లానింగ్ చేస్తే గనక ఖచ్చితంగా కొంగ్రొత్త భవిష్యత్తును నిర్మించుకోగలము. షరతేమిటంటే గతంలోని పరాజయాలను మరిచిపోవాలి, భవిష్యత్తు లో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవాలి, తమ కార్యాచరణకు ప్రణాళిక రచించుకోవాలి.

యూరోపు క్రైస్తవుల ఈ కార్యాచరణ రీ ప్లానింగ్ కు మంచి ఉదాహరణ. యూరోపు క్రైస్తవులు తొలుత యుద్ధ పటిమతో పవిత్ర భూమి( బైతుల్ మక్దిస్) ని హస్త గతం చేసుకోవాలని ప్రణాళిక రచించారు, కానీ రెండు వందల యేళ్ళ సుదీర్ఘ యుద్ధం అనంతరం వారి ప్రణాళిక బెడిసి కొట్టడంతో యుద్ధ భూమి కి బదులు శాంతి పూర్వకమైన రంగంలో తమ కృషి సాగించాలి అనే బుద్ధి వారికి పుట్టింది. ఈ రీ ప్లానింగ్ విజయవంతం అయింది. దీని ఫలితంగా కొన్ని శతాబ్దాల లోనే ఒక కొత్త రాజకీయ యుగం ఉనికిలోకి రావడమే కాదు, యూరోపు క్రైస్తవులు కొంగ్రొత్త వనరులను ఉపయోగించి రాజకీయ రంగంలో విఫలం అవ్వడం మూలంగా కోల్పోయిన ఆధిపత్యాన్ని తిరిగి భారీ స్థాయిలో పొందడం జరిగింది.

ఈ ప్రాంతం లో ఉన్న ముస్లిం నాయకులు ఆ సమయంలో తమ వ్యవహారంలో రీ ప్లానింగ్ చేసుకోలేక పోయారు. 1947 లో పాలస్తీనా విభజన జరిగినప్పుడు పాలస్తీనా లోని సగ భాగాన్ని అరబ్బుల కు ఇవ్వడం జరిగింది. అరబ్బు నాయకులకు కూడా ఇది రీ ప్లానింగ్ చేసుకోవలసిన సమయం, లోగడ వారు కలిగి ఉన్న రాజకీయ దృక్కోణాన్ని (పొలిటికల్ మైండ్ సెట్) విడిచి పెట్టి కొంగ్రొత్త పరిస్థితుల కు తగ్గట్టుగా తమ కార్యాచరణ కు రీ ప్లానింగ్ చేసుకోవలసి ఉండాల్సింది. ఒకవేళ వారు గనక ఇలా చేసి ఉంటే ఖచ్చితంగా ఈ రోజు పాలస్తీనా లో ఒక శక్తవంతమైన సామ్రాజ్యం స్థాపించ బడేది.అరబ్బుల కు హస్తగతం చేయబడిన పాలస్తీనా భూభాగం పాలస్తీనా కు సంబంధించిన కీలక భూ భాగం. దీంతో పాటూ సిరియా, ఇరాక్, ఉర్దుగాన్, ఈజిప్ట్ ముందు నుంచీ వారి ఆధీనంలోనే ఉండేవి.

పైన పేర్కొన్న మొత్తం భూ భాగం ఒక చారిత్రాత్మక భూభాగం. ఈ ప్రాంతం అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలలో అత్యధిక ఆకర్షణీయ పర్యాటక స్థలంగా (టూరిస్టిట్ ఎట్రాక్షన్) పేరెన్నిక గన్నది. ఈ భూ భాగంలో గనక శాంతి స్థాపించ బడితే పర్యాటక రంగం (టూరిజం ఇండస్ట్రీ) బాగా విస్తరించేది. దీని ద్వారా అరబ్బుల కు ఆర్థిక రంగం లో అసాధారణ ప్రయోజనాలు కలగడమే కాదు, పర్యాటకుల ద్వారా ఆదాయంతో పాటూ ఈ ప్రాంతంలో ధర్మ ప్రచార కార్యం కూడా భారీ స్థాయిలో జరిగి ఉండేది. కానీ రీ ప్లానింగ్ ఆవశ్యకతను గుర్తెరగని కారణం చేత ఈ గొప్ప అవకాశం సద్వినియోగం చేసుకోలేక పోయారు. హసనుల్ బన్నా అలాగే అరబ్బుకు చెందిన ఇతర ముస్లిం నాయకులు డిసెంబర్ 15,1947 లో ఖాహిరా లో భారీ సభ నిర్వహించారు. ఆ సభలో హసనుల్

బన్నా ప్రసంగిస్తూ' లబ్బైక్ ఫలస్తీన్' (ఓ పాలస్తీనా మేము నీ కొరకు ఉన్నాము) అని అన్నారు. వారు గనక దూర దృష్టి తో పనిచేసి ఉంటే లబ్బైక్ అయ్యు హన్నాస్" (ఓ ప్రజానికమా! మేము నీ కొరకు ఉన్నాము) నినాదంతో ఈ ప్రాంతంలో అడుగు పెట్టేవారు, ఇక్కడ ఇస్లాం, మరియు ముస్లిం లకు ఒక మెరుగైన భవిష్యత్తు ను నిర్మించే వారు. కానీ ఈ గొప్ప అవకాశం కూడా ఆచరణకు నోచుకోలేక పోయింది.

# ఖాల్సా ఉద్యమ అనుభవం

మహా రాజా రంజిత్ సింగ్ (1780–1839) సుప్రసిద్ధ సిక్కు రాజు. ఆయన రాజ్యం ఒక విశాల భూ భాగంలో విస్తరించి ఉండేది.

రంజిత్ సింగ్ హయాంలో సిక్కు సామ్రాజ్యం భౌగోళికంగా సట్లేజ్ నది ఉత్తర దిక్కున ఉన్న మొత్తం భూ భాగం, వాయవ్య హిమాలయ పరివాహక ప్రాంతంలోని ఎత్తైన లోయల వరకూ విస్తరించి ఉండేది. సామ్రాజ్యంలోని పెద్ద నగరాలుగా శ్రీనగర్, అటోక్, పెషావర్, ఇన్న, రావిల్పిండి, జమ్ము, గుజరాత్, సయాల్ కోట్, కాంగ్రా, అమృత్ సర్, లాహెూర్ మరియు ముల్తాన్ ఉండేవి.

సిక్కు సామాజిక వర్గం ఖాల్సా ఉద్యమం బ్రిటీష్ పిరియడ్ లో ఆరంభం అయింది. ఖాల్సా ఉద్యమ లక్ష్యం మహా రాజా రంజిత్ సింగ్ రాజకీయ వైభవాన్ని పునః ప్రతిష్ట చేయడం. దేశ విభజన అనంతరం రంజిత్ సింగ్ సామ్రాజ్య పరిధి కొంత వరకే పరిమితం అయింది. అయితే 1979 లో ఖలిస్తాన్ నేషనల్ మువెంట్ ద్వారా అది మరలా తన పూర్వ వైభవాన్ని చవి చూసింది. ఆ తర్వాత సిక్కు మేధావులు వారి ఖాలిసా ఉద్యమం కౌంటర్ ప్రొడక్టివ్ గా ఋజువు అవుతోందని గ్రహించారు. ఖాల్సా ఉద్యమం వల్ల ఎటువంటి సానుకూల ఫలితం వచ్చేటట్టు వారికి గోచరించలేదు. దీని ద్వారా సిక్కులకు చెందిన మేధావి వర్గంలో కొత్త ఆలోచన జనించింది. వారంతా కలిసి సిక్కుల్లో మనం దేన్నైతే రీ ప్లానింగ్ అని అంటున్నామో ఎటువంటి భావ జాలాన్ని రూపొందించారు. వారి కార్యాచరణ ఏమంటే మహా రాజా రంజిత్ సింగ్ పరిపాలనా కాలాన్ని గతించిన చరిత్ర లోని భాగంగా పరిగణించడం, మారిన కొత్త పరిస్థితుల ను దృష్టి లో ఉంచుకొని తమ రీ ప్లానింగ్ జరపడం.

పలువురు సిక్కు మేధావులు తమ సామాజిక వర్గానికి ఇండియాలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత (1947) సిక్కులు మంచి ప్రగతి సాధించారని తెలియ పరచడం జరిగింది. భారత దేశ మొత్తం జనాభాలో సిక్కు జనాభా వాటా 2% శాతం మాత్రమే అయినా గానీ క్రియాశీలకంగా వారు భారత మొత్తం ఆర్థిక వ్యవస్థ లో 20% వాటా ను నియంత్రిస్తున్నారు. ఆ తర్వాత ఖాల్సా ఉద్యమానికి నాయకత్వం వహించిన సర్దార్ జగ్జీత్ సింగ్ చౌహాన్ 2007లో మరణించాక సిక్కుల్లో ఆయన ప్రాచుర్యం బాగా తగ్గింది. ఇక ఇప్పుడు సిక్కులు రీ ప్లానింగ్ భావజాలంతో పని చేయడం మొదలు పెట్టారు. వారి రీ ప్లానింగ్ ఎంతగా సత్ఫలితం ఇచ్చిందంటే పంజాబ్ ఇప్పుడు ఇండియాలోని సంతోష దాయక మైన రాష్ట్రాల

జాబితాలో ఉంది.

సిక్కుల ఈ ఉపమానం పాలస్తీనా మరియు కశ్మీర్ విషయంలో పూర్తిగా అన్వయించవీలౌతుంది. పాలస్తీనా మరియు కశ్మీర్ లోని ముస్లింలు గనక సిక్కుల అనుభవం నుండి గుణపాఠం నేర్చు కుంటే తమ జాతి యొక్క కృషీ పోరాటం విషయంలో రీ ప్లానింగ్ చేస్తే నిస్సందేహంగా ఖచ్చితంగా వారు ఒక కొత్త చరిత్ర సృష్టిస్తారు. పాలస్తీనా కశ్మీర్ ఈ రెండు ప్రాంతాలలో అభివృద్ధికి సంబంధించి అసాధారణ అవకాశాలు కలవు. అయితే వాస్తవ కోణాన్ని ఇష్టపడని నైజం చోటు చేసుకున్న కారణంగా నిరుపయోగంగా పడి ఉన్నాయి. ఒక వేళ గనక పాలస్తీనా మరియు కశ్మీర్ లోని ముస్లింలు ఈ రీ ప్లానింగ్ రహస్యాన్ని గుర్తెరిగితే నిస్సంకోచంగా వారి కొరకు ఉజ్వల భవిష్యత్తు ను సృష్టించు కోగలరు.

ప్రస్తుత కాలంలో పాలస్తీనా, కశ్మీర్ లోని ముస్లింలే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం నకారాత్మక ఆలోచనలో జీవిస్తున్నారు. ఈ రకమైన భావ జాలం ఉన్న వారిలో సానుకూల దృక్పథం (positive thinking) అభివృద్ధి (develop) చెందలేదు. గతంలో వారు చవి చూసిన వైభవాన్ని (Glory) గురించి వారికి తెలుసు గానీ వర్తమానంలో అందుబాటులో ఉన్న అవకాశాలను గుర్తించలేని దీన స్థితిలో వారు ఉన్నారు. ఫిర్యాదు చేసే సంస్కృతి గురించి వారికి అవగాహన ఉంది కానీ వాస్తవ పునాదులపై రచించే పునః ప్రణాళిక గురించి వారికి ఉన్న అవగాహన శూన్యం. వారి భావ జాలం వారిపై దౌర్జన్యం జరిపే కటిక దౌర్జన్య పరుల పై చేసే ఫిర్యాదు ఆధారంగా రూపుదిద్దుకుంది. ఈ కారణం చేత తమను తాము వారు పీడితులు గా తల పోస్తున్నారు. ప్రస్తుత ముస్లిం సమాజం ఈ నకారాత్మక దృక్పథం నుండి బయటకు వచ్చి చూస్తే గనక తీర్పు ఇచ్చే విషయంలో ఈ లోకం పోకడ నూటికి నూరు పాళ్ళు వారి పక్షాన ఉందనే యదార్థాన్ని వారు తెలుసుకుంటారు.

లక్నో కి చెందిన డాక్టర్ అబ్దుల్ జలీల్ ఫరీదీ (1913–1974) ముస్లిం మజ్లిస్ ముషావిరాత్ అనే సంస్థకు వ్యవస్థాపక అధ్యక్షులు గా ఉన్నారు. ఆయన 'ఖాయిద్' అనే ఉర్దూ దినపత్రికను నడిపారు. ఆ పత్రికలో ఆయన రాసిన ఓ వ్యాసంలో ఇలా అంటారు." ముస్లిం లు అనుసరిస్తున్న జర్నలిజం( పత్రికా రచన) నిరసన జర్నలిజం. నేటి యావత్తు ముస్లిం సమాజం అనుకరిస్తూ ఉన్న జర్నలిజం అంతా ఈ కోవకు చెందిందే. భారతీయ ముస్లిం లు ఈ నిరసన జర్నలిజానికి బదులు సృజనాత్మక జర్నలిజం (Creative jour-

nalism) ఉనికిలోకి తీసుకు రావలసిన ఆవశ్యకత ఉంది. అలా చేసినప్పుడే నేటి ప్రపంచ వేదిక పై తమకు తాముగా ఏదేని నూతన శకాన్ని ఆవిష్కరించగలరు. ఫిర్యాదు నైజం, నిరసన పోకడల వల్ల వారికి దక్కేది ఏమీ లేదు.

# అసత్య పోలిక

ఒక పాఠకుడు నన్ను ఇలా ప్రశ్నించాడు."కొంతమంది ముస్లింలతో ఈ రోజులలో ముస్లింలు ఎంతో మందిని చంపుతున్నారు" దీనికి మీ సమాధానమేమిటి? అని అడిగితే వారు ఇలా సమాధాన మిస్తారు. రెండు ప్రపంచ యుద్ధాలలో లెక్కలేనంత మంది చంపడ్డారు, హిట్లర్ వేలాదిమందిని పొట్టన పెట్టుకున్నాడు. ఇలా చెబుతూ ముస్లింలు ముస్లింల చేతుల మీదుగా జరుగుతున్న హత్యలను సమర్ధిస్తారు అని. అయితే మౌలానా గారు ఈ విషయంలో అపార్ధము అసలు ఎక్కడ ఉన్నది? వివరించగలరు. పాఠకుడు, అగ్రిసాలా, న్యు ఢిల్లీ.

పై ప్రశ్నకు సమాధానం ఏమిటంటే పైన పోల్చినటువంటి విషయం పూర్తిగా తప్పుడు పోలిక రాంగ్ కంపేరిజన్. ఈ వ్యవహారంలో చూడవలసిన అసలు విషయం ఏమిటంటే మొదటి, రెండో ప్రపంచ యుద్ధాలలో ఏ దేశాలైతే పాలుపంచుకున్నాయో వారు యుద్ధ పరిస్థితిని అనుభవించాక ఏం చేశారు? ఈ వ్యవహారంలో చూడవలసిన అసలు విషయం ఏమిటంటే మొదటి, రెండో ప్రపంచ యుద్ధాలలో ఏ దేశాలైతే పాలు పంచుకున్నాయో వారు యుద్ధ పరిస్థితిని అనుభవించాక ఏం చేశారు? ఈ వ్యవహారంలో యుద్ధం ముగిసిన తరువాత వారు ఏ దారిని ఎన్నుకున్నారు? ఈ వ్యవహారంలో వాళ్ళ ఆఖరి నమూనా ఎలా ఉంది అనే దానిని పరిగణలోనికి తీసుకోవాలి తప్ప యుద్ధం కొనసాగుతున్న సమయంలో వారి వైఖరి ఎలా ఉంది అన్న దానిని చూడరాదు. చారిత్రక సంఘటనలు తెలిపే దేమంటే ఏ దేశాలైతే మొదటి, రెండో ప్రపంచ యుద్ధాలలో పాల్గొన్నాయో వారు యుద్ధాల ఫలితాన్ని చవి చూసాక వారు గ్రహించిన వాస్తవం ఏమంటే ఈ యుద్ధాలలో వారు కేవలం సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. యుద్ధ విధానం వారికి కౌంటర్ ప్రెడెక్టివ్ (ఎదురు ప్రశ్న)గా రుజువైంది. ఈ అనుభవాల తర్వాత ఆయా దేశాల అధినేతలు పునరాలోచనలో పడ్డారు. వారు మొత్తం వ్యవహారాన్ని ఆమూలాగ్రం పరిశీలించడం జరిగింది. ఆ తరువాత సత్య కాముక పద్ధతిని అనుసరిస్తూ రీ ప్లానింగ్ గా చెప్పబడే విధానాన్ని అవలంబించడం జరిగింది. వారు యుద్ధ విధానానికి స్వస్తి పలికారు. సంపూర్ణంగా శాంతి యుత మార్గాన్ని ఎంచుకున్నారు. బ్రిటీషు వారు తమ మహా సామ్రాజ్యాన్ని తమకు తాముగా ఎందుకు అంతం చేసుకున్నారు? తమ సామ్రాజ్యాన్ని ఇంగ్లాండ్ కు మాత్రమే ఎందుకు పరిమితం చేసుకున్నారు? ఎందుకు ఫ్రాన్స్ తన ఆధీనంలో ఉన్న ఆఫ్రికా భూభాగాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నారు? జర్మనీ వాళ్ళు తూర్పు జర్మనీని

విడిచిపెట్టి పశ్చిమ జర్మనీ నిర్మాణం అభివృద్ధిలో లగ్నం అయిపోయారు ఎందుకని?జపాన్ పూర్తిగా యుద్ధం, అహింస విధానాలకు స్వస్తి చెప్పి, ఆ దేశ శాంతియుత అభివృద్ధిలో లీనమై పోయారు? ఇవన్నీ ఆయా దేశాలు అవలంబించిన రీ ప్లానింగ్ విధానానికి సాక్ష్యాలు.

నేటి ముస్లింల విషయంలో జరిగిందేమంటే భారీ స్థాయిలో వారు అన్ని రకాలుగా త్యాగం చేసినా వారు కోల్పోవడం తప్ప సంపాదించుకుంది ఏమీ లేదు. ఇప్పుడు నిజంగా ముస్లింలు ఒకవేళ యదార్థాన్ని స్వీకరించేవారే అయితే వారి తక్షణ కర్తవ్యం ఏమిటి అంటే ముస్లింలు సామూహికంగా యూ టర్న్ తీసుకోవాలి. వారు యుద్ధం, అహింసా మార్గాన్ని పూర్తిగా విడిచి పెట్టాలి. పూర్తి శాంతి యుత విధానాన్ని అనుకరిస్తూ తమ ప్రగతీ వికాసంలో కార్యోన్ముఖులవ్వాలి. చరిత్ర అభిలషించేదీ ఇస్లాం కోరుకునేది ఇదే. ఉపదేశం నియమం ఏమిటంటే ఇతరుల అనుభవం నుండి  పాఠం నేర్చుకోవాలి. ఇతరుల అనుభవం ద్వారా ఏదైనా విషయం వినాశన హేతువుగా ఋజువు అయితే దానిని ఉపేక్షించాలి. వారి అనుభవాల ద్వారా ఏదైనా లాభదాయకమైన విషయం బోధపడితే దానిని స్వీకరించాలి. మొదటి రెండో ప్రపంచ యుద్ధాల గురించి ఉల్లేఖిస్తే అందులోని నకారాత్మక కోణాన్ని గురించి ఉల్లేఖించకూడదు, లాభదాయకమైన కోణం గురించి మాత్రమే ప్రస్తావించాలి. యుద్ధం ద్వారా అనుభవంలోకి వచ్చిన ప్రతికూల అంశాల నుండి పాఠాలు నేర్చుకోవాలి. ఆ తర్వాత యుద్ధ మార్గాలను త్యజించి శాంతి యుత నిర్మాణ పద్ధతులను స్వీకరించాలి.

ఇతరుల పొరపాట్లను ఎత్తి చూపి మనల్ని మనం సమర్ధించుకోవడం (జస్టిఫికేషన్) తీవ్రమైన అవివేకం అనిపించుకుంటుంది.మీరు గనక మీ బద్ధ శత్రువు శిరస్సు ఖండించి ఫలానా వారు కూడా వేరే ఎవరిదో తల తీశారు అని సర్ది చెప్పుకుంటే ఇది మీ తల బిరుసుతనానికి తార్కాణం. ఇతరుల అనుభవం మనకు గుణపాఠం నేర్పడానికి ఉంది తప్ప మన తప్పులను సమర్ధించుకోవడానికి కాదు. ఈ మేరకు దైవ ప్రవక్త సహచరులు అబ్దుల్లా బిన్ మసూద్ గారి ఒక వివేచన నిండిన ఉపదేశం ప్రస్తావించదగ్గది. ఎవరైతే ఇతరుల నుండి గుణపాఠం నేర్చుకుంటారో అతడే సచ్ఛీలుడు. (సహీ ముస్లిం,హదీసు సంఖ్య 2645)." ఇతరులను అనుసరించడం  బుద్ధి శూన్యత అనిపించుకుంటుంది. పరుల నుండి మేలైన దానిని గ్రహించడం తెలివైన పని.

# ముగింపు

ఆధునిక యుగంలో ముస్లిం అనుచర సంఘం ఎదుర్కొంటున్న సమస్య దాని పునర్జీవానికి సంబంధించిన సమస్య. ఈ ఆశయ సాధనకు ముస్లిం ల కృషీ పోరాటాల చరిత్ర రమారమి 1799 లో అప్పటి మైసూరు చక్రవర్తి (సుల్తాన్) బ్రిటీషు సైన్యం తో పోరాడుతూ వీరమరణం చెందిన నాటి నుండి మొదలౌతుంది. ఈ కృషీ పోరాటం 21 వ శతాబ్దంలో భారీ స్థాయిలో కొనసాగుతూ ఉంది. అపార ధన ప్రాణ త్యాగాలు చేసినా గానీ ఫలితం కౌంటర్ ప్రెడిక్టివ్ (ప్రతికూల ఫలితం) గా ఋజువైంది. అంటే లాభం అయితే వాటి వల్ల ఏమీ జరగలేదు, పైగా అపార నష్టం భరించాల్సి వచ్చింది. ఈ చేదు అనుభవం మన నుండి అభిలషించేది ఏమిటంటే ఇప్పుడు ముస్లింలు సామూహిక పశ్చాత్తాపం 'తౌబయే జమఈ' (24:31). విధానాన్ని ఆశ్రయించాల్సి ఉంటుంది. అంటే యూ టర్న్ విధానం అన్నమాట. ముస్లింలు తాము చేస్తున్న కృషిని మరోసారి పునః పరిశీలించు కోవాలి. (re assessment) ఆపై తమ కార్యాచరణకు రీ ప్లానింగ్ చేయాలి. ముస్లిం ల ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందంటే గతంలో వారు చవిచూసిన చేదు అనుభవం విఫల యత్నంగా రుజువైనా మరలా మరలా కొత్త కొత్త పేర్లు పెట్టి వాటినే పునరావృతం చేస్తున్నారు. ఉదాహరణకు పాశ్చాత్య దేశాలలో ఉండే ముస్లిం లలో ఇస్లామో ఫోబియా పట్ల వారి దృక్పథం, అలాగే ఈజిప్టు లో NGO అల్ ఇక్వా నుల్ ముస్లిమూన్, స్ట్రీట్ యాక్టివిజం, పాలస్తీనా వాసుల ఆత్మా హుతి దాడులు (సూసైడ్ బాంబింగ్ ), పాకిస్తాన్ లోని ప్రాక్స్ వార్, కశ్మీరియుల రాళ్ళు రువ్వడం (స్టోన్‌పెల్ దింగ్) భారతీయ ముస్లింల నిరసన జర్నలిజం (protest జర్నలిజం), ఇరాన్ లోని ఇస్లాం శత్రువుల దర్యాప్తు ప్రక్రియ, ఆఫ్ఘనిస్తాన్ లోని తాలిబానైజేషన్ మున్నగునవి. పైన పేర్కొన్న విఫల ప్రయత్నాలను చేదు అనుభవాలను అప్రయోజనకరంగా పునరావృతం చేయడం తప్ప మరేమీ కాదు. పరాజయం చవి చూసిన వ్యూహాన్నే మరలా రచించడం తప్ప మరేమీ కాదు.

ముస్లిం అనుచర సమాజం తన నవ భవితను కేవలం నవీన, సానుకూల పునాదులపై రచించిన ప్రణాళిక ద్వారా మాత్రమే నిర్మించగలదు. ఇప్పటి వరకూ మన ద్వారా జరిగింది పొరపాటు (we are wrong) అన్న విషయాన్ని అంగీకరించిన తరువాతే ఈ కొత్త ప్రణాళిక ఆచరణ రూపం సంతరించుకుంటుంది. చేసిన తప్పిదాలను ఒప్పుకోకుండా మెరుగైన భవిష్యత్తు గురించి మాట్లాడడం అనేది మొక్కలను నాటకుండానే పచ్చని తోట గురించి ఎదురుచూడటం లాంటిది.

‘సందేశ కార్యం పునః ప్రణాళిక ఆధునిక యుగంలో’ అన్న ఈ పుస్తకంలో రచయిత మౌలానా వహీదుద్దీన్ ఖాన్ ఈ విధంగా వివరిస్తున్నారు ‘జీవితం ప్రతికూల పరిస్థితులతో నిండి ఉంది. ప్రతికూల అనుభవాల నుండి అనుకూల అవకాశాలను కనుగొని తన తప్పులను ఒప్పుకొని, వాటి నుండి గుణపాఠం నేర్చుకొని తన కార్యాచరణకు రీ ప్లానింగ్ (పునః ప్రణాళిక) రచించుకొనే వ్యక్తి మాత్రమే విజేత అవుతాడు. ప్లానింగ్ ప్లస్ (ప్రణాళిక కొనసాగింపు)నే రీ ప్లానింగ్ అని అనవచ్చు. రీ ప్లానింగ్ పునః ప్రణాళిక అంటే అర్థం, గత ప్రణాళికకు అనుభవాన్ని జోడించడం, కొత్తగా తెలుసుకున్న సమాచారం వెలుగులో కార్యాచరణను పునః రచించడం. ఈ పద్ధతి ద్వారా ఒక వ్యక్తి తన తొలి ప్రయత్నంలో సాధించలేని లక్ష్యాన్ని మెరుగైన మార్గంలో చేరుకోవడం సాధ్యపడుతుంది. ముస్లిం ఉమ్మత్ (అనుచర సమాజం) ఆధునిక యుగంలో ఇస్లాం మిషన్ పునః ఆవిర్భావం కొరకు పునః ప్రణాళిక రచించాల్సిన ఆవశ్యకత ఉంది. వారు ఉన్నత స్థాయి సానుకూల దృక్పథం గల వారిగా మారాలి. అలా చేస్తే వారు ప్రస్తుత యుగం ఇస్లాంకు అనువైన యుగంగా కనుగొంటారు. అంతే గాక ప్రస్తుత యుగం దావా (సందేశ కార్యం) కొరకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటారు.



మౌలానా వహీదుద్దీన్ ఖాన్ (1925–2021) ప్రఖ్యాత ఇస్లామీయ పండితులు, ఆధ్యాత్మిక నాయకులు మరియు శాంతి ప్రచార కర్త.’ సెంటర్ ఫర్ పీస్ అండ్ స్పిరిచ్యు ఆలిటీ ఇంటర్ నేషనల్’ (అంతర్జాతీయ శాంతి మరియు ఆధ్యాత్మిక కేంద్రం) స్థాపకులు. ప్రపంచ శాంతి కొరకు ఆయన చేసిన కృషి కి గానూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఆయన ఇస్లాం ఆధ్యాత్మిక వివేకం, ప్రవక్త అహింసా విధానం, ఆధునికత తో మతానికి ఉన్న సంబంధం, ఇతర అనేక సమకాలీన అంశాలపై 200 పై చిలుకు పుస్తకాలను రచించారు. ఖురాన్ కు ఆయన చేసిన ఆంగ్ల అనువాదం సరళమైన, వ్యవహారిక, సులభమైన భాషలో ఉండటం వలన బాగా ప్రాచుర్యం పొందింది.

CPS International
centre for peace & spirituality

www.cpsglobal.org
info@cpsglobal.org

Goodword

www.goodwordbooks.com
info@goodwordbooks.com

ISBN 819508010-3
9788195080106